



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com






visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 82

సోమవారం | 15 జనవరి 2024 | విజయవాడ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




# తెనాలిలో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు



తెనాలి, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగువారి సంప్రదాయ పండుగ సంక్రాంతి సంబరాల్లో జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆదివారం ఉత్సాహంగా పాల్గొన్నారు. మకర సంక్రాంతి సంబరాల్లో భాగంగా భోగి రోజున నియోజకవర్గం అంతటా వివిధ గ్రామాల్లో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళల ఆధ్వర్యంలో మన ఊరు మన ఆట కార్యక్రమాలు ఉల్లాసంగా మొదలయ్యాయి. మూడు రోజులపాటు సంప్రదాయాల కలబోతగా సాగే వివిధ రకాల ఆటలు ఆడుతూ ముచ్చటైన రంగవల్లులను వేసి మహిళలు సందడి చేశారు. హరిదాసుల కీర్తనలు, డూడూ బసవన్నల ఆటలు, సొంతూళ్లకు వచ్చిన యువకుల కేరింతలు..కొత్త అల్లుళ్ల సందడితో నిండుగా సంక్రాంతి సందడి గ్రామాల్లో కనిపించింది. తెనాలి నియోజకవర్గం పరిధిలోని నందివెలుగు, అత్తోట, కొలకలూరు, తూములూరు గ్రామాల్లో శ్రీ మనోహర్ గారు ఆదివారం పర్యటించి అక్కడి సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన రంగవల్లులు, వంటల పోటీలు, ఇతర సంక్రాంతి సంప్రదాయ ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలుగువారి సంప్రదాయాలకు ప్రతీక. ప్రతి ఒక్కరూ సంతోషంగా గడిపే సమయంలో చేసుకునే గొప్ప వేడుక. అందరినీ ఒక దగ్గరకు చేరుస్తుంది. సొంతూళ్లకు వచ్చిన యువతరం రాష్ట్ర భవిష్యత్తు గురించి కూడా ఆలోచన చేయాలి. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే జనసేన తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అవసరం. సంక్రాంతికి మంచి కార్యక్రమాలు నిర్వహించిన జనసేన నాయకులకు, వీర మహిళలకు ప్రత్యేక అభినందనలన్నారు.

# సంబరంగా సంక్రాంతి వేడుకలు

● అందరికీ మంచి జరగాలంటూ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు ● సంప్రదాయ పంచెకట్టుతో సతీసమేతంగా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న సీఎం వైఎస్ జగన్ ● తాడేపల్లిలో సీఎం క్యాంప్ కార్యాలయం గోశాల వద్ద వైభవంగా జరిగిన సంబరాలు, గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వేడుకలు ● పూర్తిగా పల్లె వాతావరణం, అభివృద్ధి కార్యక్రమాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి: తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి శోభ వెల్లివిరిసింది. భోగి పండుగ నేపథ్యంలో ఆదివారం వేకువజాము నుంచే సందడి మొదలైంది. బంధుమిత్రులు, భోగి మంటలు, అందమైన రంగవల్లులు, గొబ్బిళ్లు, పిండివంటలు, గాలి పటాలు, ఇలా తెలుగు ప్రజలు సంక్రాంతిని ఘనంగా ఆస్వాదించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం లోనూ సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయం వద్ద ఓ ఆలయం తరహాలో ప్రత్యేకంగా రూపొందించిన వేదికపై సంబరాలు జరిపారు. ఈ వేడుకలకు సీఎం జగన్ సతీసమేతంగా హాజరయ్యారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన కార్యక్రమాలను సీఎం జగన్, వైఎస్ భారతి దంపతులు ఆసక్తిగా తిలకించారు. సీఎం జగన్ దంపతులు గోమాతకు పూజ చేశారు. అనంతరం భోగి మంటను వెలిగించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ తెల్ల చొక్కా, తెల్ల పంచె, భుజంపై కండువాతో సంప్రదాయ బద్ధంగా కనిపించారు. తన అర్ధాంగి వైఎస్ భారతితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. తెలుగు ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని పేర్కొంటూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం సీఎం జగన్ ను వైసీపీ నేతలు, యువనేతలు కలిసి ఆశీస్సులు అందుకున్నారు. వారిలో కొందరు సీఎంకు పాదాభివందనం చేశారు. సీఎంను కలిసిన వారిలో మాజీ మంత్రి పేర్ని నాని కుమారుడు పేర్ని కిట్టు కూడా ఉన్నారు. వందేళ్ళ క్రితం తిరుమల ఏ విధంగా ఉండేదో అదే తరహాలో ప్రత్యేకంగా సెట్టింగ్ సీఎం దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు, గంగిరెద్దులకు సారెను సమర్పించడం, భోగిమంటలు, గోశాలలోని గోవులకు ప్రత్యేక పూజలు, హరిదాసుల కీర్తనలు, పిండివంటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల సంక్రాంతి నృత్యాలతో వైభవంగా వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. డిప్యూటీ సీఎంలు కొట్టు సత్య నారాయణ, నారాయణ స్వామి, మంత్రి



ఆదిమూలపు సురేష్, వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ.సుబ్బారెడ్డి, ఎంపీ నందిగం సురేష్, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి అధిక ప్రాధాన్యం : చంద్రబాబు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : విద్యారంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను రామకృష్ణ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ మెరుగుకు అధిక ప్రాధాన్యం ఇస్తామని అందుకే ఇంట్లో చదువుకునే పిల్లలందరికి నెలకు రూ. 1500 మ్యానిఫెస్టోలో ప్రకటించామని అన్నారు. విద్యా క్షేత్రం మెరుగుకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని రాబోయే కాలంలో రాష్ట్రానికి అంతా మంచే జరగడానికి ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. వారంలో సి పి యస్ రద్దు చేస్తామన్న వారు రద్దు చేయక పోగా జిపియస్ మహమ్మారిని మాపై రుద్దారని, వేల కోట్లు బకాయిలు చెల్లించ కుండా పెండింగ్ లో ఉన్నాయని, డి యస్ సి ఊసే లేదని, 117 జి ఓ రద్దు చేస్తేనే ఉపాద్యాయ పోస్టులు ఖాళీలు వస్తాయని అదే విధంగా మునిసిపల్ విలీనం జి ఓ 84 వలన మునిసిపల్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్రంగా నష్ట పోతున్నారని రద్దు చేయాలని ఎయిడెడ్ విద్యా సంస్థల విలీనం శ్యాస్త్రీయ బద్దంగా జరుగలేదని ఇలాంటి అనేక సమస్యలను వారి దృష్టికి తేవడం జరిగింది. వారు సమస్యలు సావధానంగా విని మెరుగైన నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వం బాధ్యత అని విద్యారంగం మెరుగుకు అధిక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.తొలుత నారా చంద్ర బాబు నాయుడు గారికి సంక్రాంతి శుభా కాంక్షలు తెలిపి తదుపరి 2024 నోబుల్ టీచర్స్ అసోసియేషన్ డైరీ, జంత్రీ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. డైరీ ఆవిష్కరణ లో మాజీ ఎం ఎల్ సీ డాక్టర్ ఏ యస్ రామకృష్ణ మూకల అప్పారావు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, చుండి పద్మావతి రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ షేక్ ముజాయుద్దీన్, రాష్ట్ర సహాధ్యక్షులు జె శ్రీనివాస రావు, ఎన్ టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేంకటేశ్వర రావు, ఆఫీస్ కార్యదర్శి యస్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

# పండుగ భోగి..పాలకుడేమో మానసిక రోగి

● రాష్ట్రానికి పట్టిన కీడు, పీడను భోగిమంటల్లో వేశాం ● విధ్వంసంతో జగన్ పాలన మొదలు ● అమరావతి నుంచే త్వరలో సంక్షేమ పాలన ● రాజధాని రైతుల త్యాగం, పోరాటం వృధా కాదు ● అమరావతే రాజధాని : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ● టీడీపీ-జనసేన ప్రభుత్వంలో వచ్చే ఏడాది సంక్రాంతి చేసుకుందాం : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ● తెలుగుజాతికి స్వర్ణయుగం-సంక్రాంతి సంకల్పం భోగి మంటల కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ● వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను భోగి మంటల్లో వేసిన ఇరువురు నేతలు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : పండుగ భోగి..పాలకుడు మానసిక రోగి. ప్రజావేదిక కూల్చివేతతో రాష్ట్రంలో విధ్వంసానికి జగన్ నాంది పలికారు. దేవతల రాజధాని అమరావతిని రాక్షసులు చెరబట్టారు. ప్రజా సంక్షేమ పాలన మళ్లీ అమరావతి నుండే ప్రారంభం అవుతుంది. రాష్ట్రంలో సంపద సృష్టించడమే టీడీపీ-జనసేన లక్ష్యం అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాజధాని గ్రామమైన మందడంలో ఆదివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. తెలుగుజాతికి స్వర్ణయుగం-సంక్రాంతి సంకల్పం పేరిట గోల్డెన్ రోల్ స్కూల్ ఆవరణలో భోగి మంటల కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు రాజధాని ప్రాంత రైతులు గంగిరెద్దులు, పొంగళ్లతో ఘనస్వాగతం పలికారు. మహిళలు వేసిన ముగ్గులను ఇరు నేతలు కాసేపు తిలకించారు. భోగి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ అడుగడుగునా రాజధాని రైతులకు అవమానం. సంక్రాంతి పండుగ రాజధానిలో జరుపుకోవడం సంతోషంగా ఉంది. ఒకవైపు సంతోషం..మరోవైపు బాధ కూడా ఉంది. మళ్లీ భవిష్యత్తు మనదే..అమరావతి కేంద్రంగా రాష్ట్రంలో త్వరలో పరిపాలన జరుగుతుంది. సంక్రాంతి అనగానే మనకు గుర్తొచ్చేది పాడి పంటలు. ఇంటికి వచ్చిన బంధువులతో కుటుంబ సమేతంగా సంక్రాంతి జరువుకుంటాం. మీరు ఎక్కడ ఉన్నా సంక్రాంతికి నారావారిపల్లె రావాలని నా సతీమణి 30 ఏళ్ల క్రితం చెప్పింది. పాతవస్తువులు, పనికిరానివి భోగిలో వేసి పాపాలు తొలగిపోవాలని కోరుకుంటాం. ప్రభుత్వ అసమర్థత, విధ్వంస విధానాల వల్ల ప్రజలు వెనక్కి వెళ్లిపోయారు. 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా..కానీ ఇలాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు..అన్నింటినీ నాశనం చేశాడు..దానికి ఉదాహరణ అమరావతి రాజధానే. పగవాళ్లు కూడా పడనన్ని ఇబ్బందులు భూములిచ్చిన రైతులు పడ్డారు.. అడుగడుగునా అవమాన పడ్డారు. రాష్ట్ర రాజధాని కోసం 35 వేల ఎకరాలు భూమి ఇచ్చారు. ఉదారంగా ముందుకు వచ్చి భూములిచ్చిన మిమ్మల్ని రాజధానిలో భాగస్వామ్యం చేసి పేదరికం నుండి బయటకు తీసుకురావాలని చూశాను..కానీ ప్రభుత్వం మారడంతో అనుకున్నది జరగలేదు.

**వైసీపీకి కౌంట్ డౌన్ ప్రారంభం :** భోగిలో చీకటి జీవోలన్నీ తగలబెట్టాం. రాష్ట్ర రాజధానిగా రాజధాని అమరావతే ఉంటుంది. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడానికి, సంపద సృష్టించే కేంద్రంగా అమరావతి మారుతుంది. రాష్ట్ర ప్రజలకు అందించే సంక్షేమ పాలన ఇక్కడి నుండే ప్రారంభమవుతుంది. అమరావతి దేవతల రాజధాని..దాన్ని రాక్షసుడు చెరబట్టాడు. 87 రోజులే ఉంది..ఇక్కడి నుండే కౌంట్ డౌన్ ప్రారంభమైంది. రాష్ట్రానికి శుభగడియలు తలుపు తడుతున్నాయి. రాజకీయ హింస, అక్రమాలు, మోసపు హామీలు, అధికార మదం, జగన్ అహంకారాన్ని కూడా భోగిలో తగలబెట్టాం. ధరల పెరుగుదల పేదలను పట్టి పీడిస్తోంది. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా వారిని రోడ్డుపై నిలబెట్టారు..ఇది ప్రభుత్వ అహంభావం. యువతకు ఉపాధి కల్పించే బాధ్యత టీడీపీ-జనసేన ప్రభుత్వం తీసుకుంటుంది. ఒక పక్క భోగి..రేపు సంక్రాంతి. సంక్రాంతికి మళ్లీ వెలుగులు రావాలని పెద్దలకు పూజలు చేస్తాం. కనుమ రోజు పశువులకు పూజలు చేసి పశుసంపద పెరగాలని ఆకాక్షిస్తాం. సుసంపన్నమైన సాంప్రదాయం తెలుగు వారి సొంతం.

**పేదవాడు పండుగ చేసుకోలేని పరిస్థితి :** పండుగ కూడా సరిగా జరువుకోలేని పరిస్థితిలో పేదలు ఉన్నారు. 6 రకాల వస్తువులతో మన ప్రభుత్వంలో సంక్రాంతి కానుకు ఇచ్చాం. ముస్లింలకు రంజాన్ తోఫా, క్రైస్తవులకు క్రిస్మస్ కానుక అందించాం. వాటిని ఈ ప్రభుత్వం రద్దు చేసింది..పండుగ జరువుకోలేనంతగా నిత్యవసర సరుకుల ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజల్, విద్యుత్, పన్నుల మోత మోగిపోతోంది. రాష్ట్రంలో ప్రభుత్వ బాదుడు దెబ్బకు పేదవాడు బతికే పరిస్థితి లేదు. రూ.10 ఇచ్చి వంద దోచుకుంటున్నాడు .టీడీపీ-జనసేన వచ్చాక రూ.15 ఇచ్చి దాన్ని రూ.100 చేసే విధానం తీసుకొస్తాం. వందను వెయ్యి...వెయ్యిని పది వేలకు పెంచేలా..సంపద సృష్టికి చర్యలు చేపడతాం. రాజధానికి ఇచ్చిన 35 వేల ఎకరాల భూమిలో రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రైవేట్ సంస్థలకు ఇచ్చే భూమి పోగా..ఇంకా 8 వేల ఎకరాలు మిగులుతుంది. ఈ 8 వేల ఎకరాలను కొద్దికొద్దిగా అమ్ముకుంటే లక్షకోట్ల సంపద వస్తుంది. ఎకరా రూ.30 కోట్లకు అమ్మితే రూ.3 లక్షల కోట్ల సంపద వస్తుంది. హైటెక్ సిటీ ఎదురుగా 25 ఏళ్ల క్రితం ఎకరా లక్ష ఉండేది..ఇప్పుడు వంద కోట్లు అమ్ముతోంది. ఇది సంపద సృష్టించే మార్గం.

**ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసానికి నాంది :** కూల్చడం తప్ప..నిర్మించడం తెలియని వ్యక్తి జగన్. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేదు..పంట కొనుగోలు చేయడం లేదు..వరదలు వస్తే వారివైపు చూడటం లేదు. రాష్ట్రంలో 466 మండలాల్లో కరువు వస్తే...106 మండలాల్లోనే ఉంది అని చెప్పి కేంద్ర సాయం కూడా తీసుకోలేదు. మనం కట్టిన అసెంబ్లీలో సమావేశాలు, సచివాలయంలో మంత్రిమండలి నిర్వహిస్తున్నారు. హైకోర్టు భవనం కూడా నిర్మించాం. రాజధానిలో ఐదేళ్ల క్రితం కట్టిన బిల్డింగులు చూస్తే బాధ, ఆవేదన కలుగుతోంది. రోడ్లను కూడా తవ్వుకుపోతున్నారు. హైకోర్టు జడ్జిల కోసం నిర్మించిన ఇళ్లను కూడా పూర్తి చేయలేదు. 3 రాజధానుల పేరుతో విశాఖ పోతున్నామంటున్నారు. రాజధాని రైతుల గెలుపు 5 కోట్ల ఆంధ్రులు, తెలుగుజాతి గెలుపు. తెలుగుజాతి కోసం మీరు త్యాగం చేశారు...మీ త్యాగం వృథా కాదని ఆకాంక్షిస్తున్నా. 3 రాజధానులు ప్రపంచంలో ఎక్కడా లేవు. ఎన్నికల ముందు అమరావతి రాజధానిగా ఉంటుంది..ఇక్కడే ఇళ్లు కట్టుకుంటున్నా అన్నాడు. కానీ అధికారంలోకి రాగానే 3 ముక్కలాట ఆడుతున్నారు.

**ఆర్థిక రాజధానిగా విశాఖ..కర్నూలులో హైకోర్టు బెంచ్ :** విశాఖను ఆర్థిక రాజధానిగా చేసే బాధ్యత తీసుకుంటాం. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసి పూర్వవైభవం తీసుకొస్తాం. జగన్ కు ఓటేశాక అందరి నెత్తిన చేయిపెట్టి భస్మం చేస్తున్నాడు. ఇంకా బతికే ఉన్నాం..సంతోషించాలి. మళ్లీ ఒక్కటే అవకాశం ఉంది..87 రోజులు ప్రతి ఒక్కరూ ఆలోచించి కులం, మతం, ప్రాంతానికి అతీతంగా ఒకే దారికి రావాలి. వైసీపీ విముక్త రాష్ట్రంగా అంతా పని చేయాలి. పోలీసులు కూడా అరాచకాలు చేశారు..రైతులకు జిందాబాద్ కూడా పోలీసులు త్వరలో కొడతారు. ఇదే ప్రజాస్వామ్య విశిష్టత. పోలీస్ వ్యవస్థ మారాలి. దుర్మార్గుడి చేతిలో బలైపోయారు. అప్రతిష్టపాలు అయ్యారు. సంక్రాంతి సంకల్పం చేయాల్సింది మొదట పోలీసులే. మీరు మారకుంటే ప్రజలు, ప్రజాస్వామ్యమే మిమ్మల్ని మారుస్తారు. రాజధాని కోసం ఆడబిడ్డలు ఆందోళన చేస్తుంటే డ్రోన్ లు బాత్రూంల పైకి పంపారు. ఈ సమావేశానికి స్థలం ఇచ్చిన యజమాన్యాన్ని కూడా బెదిరించారు. రఘురామకృష్ణంరాజును అరెస్టు చేసి సీఐడీ చేసి కొట్టి జైలుక పంపారు. ఒక ఎంపీని సొంతూరు రాకుండా ఐదేళ్లుగా ఢిల్లీలోనే ఉన్నారు. హైకోర్టు ఆదేశాలతో సొంతూరు వెళ్లాల్సి వచ్చింది. ప్రభుత్వ తప్పిదాలపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన యశస్వి అనే యువకున్ని విమానాశ్రయంలో అరెస్టు చేశారు. అమెరికా పోకుండా అడ్డుకుని పాస్ పోర్టు లాక్కున్నారు.

**రాజకీయాలకు అర్హత లేని వ్యక్తి జగన్ :** అమరావతి ఒక వర్గం, కులం, మతానిది కాదు..అన్ని వర్గాలకోసం అమరావతి ఉంది. ఎక్కువ తలసరి ఆదాయం వచ్చే విధంగా తెలంగాణ ఉందంటే దానికి 25 ఏళ్ల క్రితం వేసిన పునాది. మా ఆలోచన ఒకటే..తెలుగుజాతి నెంబర్ 1 గా ఉండాలి. 2047 నాటికి తెలుగుజాతి నెంబర్ 1 గా ఉండాలన్నదే మా ఆశయం. ఈ పండుగ 3 రోజులు సంకల్పం చేయండి. ఈ మానసిక రోగిని వదిలించుకోవడం మన బాధ్యత. సాధారణ మానవులు అయితే ఎవరూ ఇలాంటి పాలన చేయరు..మానసిక రోగులు మాత్రమే చేస్తారు. పోలీసులు యాక్షన్ తీసుకోవాల్సింది..మానసిక రోగిపైనే..పేదలపై కాదు. రాబోయే రోజుల్లో ఇక్కడే సంక్రాంతి జరువుకుంటాం. రాజకీయాలకు అర్హతలేని వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నాడని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ నాలుగేళ్లుగా రాష్ట్రానికి పీడపట్టింది...ఆ పీడ వదిలే సమయం వచ్చింది. రాష్ట్రానికి పట్టిన కీడు, పీడను భోగిమంటల్లో కాల్చివేశాం. మీ కష్టాలు నాకు తెలుసు..మీపై జరిగిన దాడి, అనుచిత వ్యాఖ్యలు చేసిన, లాఠీలతో కొట్టిన ఘటనలు నన్ను కలిచివేశాయి. మీ ఆవేదన చూడలేకనే టీడీపీ-జనసేనను కలిశాయి. ప్రతి ఆడబిడ్డకు హామీ ఇస్తున్నాం..ఏ ఉద్దేశ్యంతో మీరు రాజధానికి భూములిచ్చారో దాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తాం. బంగారం లాటి రాజధాని నిర్మించుకుందాం. ప్రతి సారి జై అమరావతి అన్నప్పుడల్లా జై ఆంధ్ర నినాదాన్ని కూడా లేవనెత్తాలి. జై అమరావతి అన్న ప్రతిసారి అది అమరావతి సమస్యగా అనుకుంటున్నారు. కానీ ఇది 5 కోట్ల మంది సమస్య. మీకొచ్చిన కష్టం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వాసులకు రావొచ్చు..కడపలోని పులివెందుల వాసులకూ రావొచ్చు. యువజన శ్రామిక రైతు అని పార్టీలో పేరు పెట్టుకున్నారు తప్ప..రైతులకు ఏమీ చేయలేదు.

### టీడీపీ-జనసేన ప్రభుత్వంతో బంగారు భవిష్యత్తు

రాజధాని రైతులకు మొదట ద్రోహం చేశారు, భవన నిర్మాణ కార్మికులకు ద్రోహం చేశారు. ఐదేళ్లుగా డీఎస్సీ లేదు..కానిస్టేబుల్ నోటిఫికేషన్ లేదు. ఉపాధి అవకాశాలు లేవు. మీకు కౌలు రాకుంటే మేము పోరాడాం. మరోసారి వైసీపీ వస్తే రాష్ట్రానికి చీకటి భవిష్యత్తు వస్తుందనే టీడీపీ-జనసేన కలిసి పోటీ చేస్తున్నాయి. రెండు పార్టీలు కలవకూడదు అని ప్రయత్నం చేశారు. సుస్థిర ప్రభుత్వాన్ని టీడీపీ-జనసేన ఏర్పాటు చేసి బంగారు భవిష్యత్తు ఇస్తాం. జనసేన రైతులకు అండగా ఉంటుంది..కౌలు రైతులకు స్వయంగా లక్ష దాకా అందించాం. యువత, మహిళలు, రైతులు, అందరికీ శుభాకాంక్షలు తెలువుతున్నా. తెలంగాణ ప్రజలకు కూడా సంక్రాంతి శుభాకాంక్షలు తెలువుతున్నా. వచ్చే యేడాది టీడీపీ-జనసేన ప్రభుత్వంలో ఇక్కడే సంక్రాంతి సంబరాలు చేసుకుందాం. అని పవన్ కళ్యాణ్ అన్నారు.

# రామాలయ నిర్మాణం మహా అద్భుతం

● రామమందిర నిర్మాణం కోసం ప్రారంభించిన రామజన్మభూమి ఉద్యమం ● కుహనా లౌకికవాదుల దాడి నడుమ లౌకికవాదానికి అసలైన నిర్వచనం ● తిరిగి పొందేందుకు ఓ చిహ్నంగా నిలించిన రామాలయం ● అయోధ్య రథసారథి భాజపా దిగ్గజ నేత ఎల్కే అద్వానీ

అయోధ్య: రామమందిర నిర్మాణం కోసం ప్రారంభించిన రామజన్మభూమి ఉద్యమం కుహనా లౌకికవాదుల దాడి నడుమ లౌకికవాదానికి అసలైన నిర్వచనం తిరిగి పొందేందుకు ఓ చిహ్నంగా నిలించిందని భాజపా దిగ్గజ నేత ఎల్కే ఆద్వాణీ (96) అభిప్రాయపడ్డారు. శ్రీరామ మందిరం : నెరవేరిన దివ్య కల పేరుతో ఆయన రాసిన వ్యాసంలోని మరికొంత సమాచారాన్ని ఆద్వాణీ కార్యాలయం శనివారం విడుదల చేసింది. ఈ ఉద్యమం సందర్భంగానే నికార్సైన లౌకికవాదం, కుహనా లౌకికవాదాల నడుమ తేడాలపై దేశమంతా ఓ ప్రత్యేకమైన చర్చ ప్రారంభమైందని ఆయన తెలిపారు. 1990లో రామమందిర నిర్మాణం కోసం మేం రథయాత్ర ప్రారంభించినవుడు ప్రజల మద్దతు పుష్కలంగా లభించగా, చాలా రాజకీయ పార్టీలు మా వెంట నడిచేందుకు జంకాయి. ముస్లిం ఓట్లు పోతాయని వారి భయం. ఓటుబ్యాంకు రాజకీయాలకు లొంగిపోయి సెక్యులరిజం పేరుతో వారు తమ వైఖరిని సమర్థించుకున్నారు అన్నారు. ఈ చారిత్రక సందర్భాన్ని కళ్లారా చూడటంతో తన జన్మ ధన్యమైందని.. భారత పౌరుడిగా గర్వపడుతున్నానని చెప్పారు. అయోధ్య భూవివాదంపై కోర్టులో సుదీర్ఘ న్యాయపోరాటం జరుగుతున్నవుడు నాతోపాటు భాజపా, సంఘ్ పరివార్లోని ప్రతి సభ్యుడు రామ్లల్లాను న్యాయమైన స్థానంలో ప్రతిష్ఠించాలనే కల సాకారమయ్యే దిశగా భారతీయుల ఆత్మను మేల్కొలిపేందుకు కృషి చేస్తూ వచ్చాం. 2019లో సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయాత్మక తీర్పుతో ప్రశాంత



వాతావరణంలో రామమందిర పునర్నిర్మాణం జరుగుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఆ ఇద్దరినీ మిస్సవుతున్నా..ఈ శుభ తరుణంలో ఇద్దరు వ్యక్తుల లోటు తనకు బాగా కనిపిస్తోందని ఆద్వాణీ చెప్పారు. ఒకరు తన భార్య కమల కాగా, మరొకరు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయిగా పేర్కొన్నారు. వాజ్పేయిా నా రాజకీయ, వ్యక్తిగత జీవితంలో అంతర్భాగం. ఇక రెండో వ్యక్తి నా భార్య దివంగత కమల. ప్రజాజీవితంలో సుదీర్ఘమైన నా ప్రస్థానానికి ఆమె స్థిరత్వం, అసమాన బలాన్ని చేకూర్చింది అని ఆద్వాణీ గుర్తుచేసుకున్నారు.

**మారిషస్ ఉద్యోగులకు అయోధ్య సెలవు**

పోర్ట్ లూయిస్: అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ సందర్భంగా మారిషస్ ప్రభుత్వం తమ ఉద్యోగులకు ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తూ కీలక నిర్ణయం తీసుకొంది. ఉద్యోగుల్లో హిందూమత విశ్వాసం ఉన్నవారు జనవరి 22న ప్రార్థనలకు హాజరయ్యేందుకుగాను రెండు గంటలపాటు ప్రత్యేక సెలవు మంజూరు చేసింది.

**10.2 కి.మీ. సౌరదీపాలతో గిన్నిస్ రికార్డ్**

అయోధ్యలో ఏర్పాటుచేసిన సౌర వీధి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో చోటు సాధించింది. స్థానిక గుప్తార్ ఘాట్ నుంచి నిర్మల్కుండ్ మధ్య ఉన్న 10.2 కిలోమీటర్ల దూరానికి 470 సౌరదీపాలను అమర్చారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సౌరశక్తి వీధిదీపాల లైనుగా గిన్నిస్ గుర్తించింది. సంప్రదాయ విద్యుత్తు సరఫరాపై ఆధారపడకుండా వీధులతోపాటు పలు కీలక మార్గాలు, పార్కులు, ఘాట్లలోనూ సోలార్ ట్రీల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# అంతా నృసింహ మయం

● స్వరూపానందేంద్ర స్వామి ● సింహాచలంలో సంక్రాంతి సంబరాలు ● శ్రీకారం చుట్టిన విశాఖ శారదా పీఠాధిపతులు



సింహాచలం, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏ చరిత్ర చూసినా నృసింహస్వామి ప్రస్తావన తప్పకుండా ఉంటుందని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి పేర్కొన్నారు. శంకరాచార్యుల వారి అద్వైత గ్రంథాలలోను నృసింహుని గురించి వివరించారని తెలిపారు. ఆరాధనలు అన్నింటా నృసింహస్వామి ఆరాధన గొప్పదని అన్నారు. తాము కూడా అనుష్టానం సమయంలో నృసింహస్వామి మంత్రాలను తలచుకుంటామని వివరించారు. సింహాచలం కొండపై దేవస్థానం చేపట్టిన సంక్రాంతి సంబరాలను స్వరూపానందేంద్ర స్వామి ఆదివారం ప్రారంభించారు. దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి, ఈఓ శ్రీనివాసమూర్తితో కలిసి భోగి మంటల్లో పిడకలు వేసారు. మంత్రోచ్ఛారణల మధ్య సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. అనంతరం సింహాచలం వరాహ లక్ష్మీ నర్శింహస్వామిని దర్శించుకున్నారు. నారసింహ క్షేత్రాలు ఎన్ని ఉన్నా వరాహ లక్ష్మీ నర్శింహ స్వామి కొలువుదీరిన సింహాచలం క్షేత్ర ప్రాధాన్యత ప్రత్యేకమని స్పష్టం చేసారు. ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలలో అప్పన్నను దర్శించుకోవడం సంతోషాన్నిచ్చిందని తెలిపారు.




visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం | 15 జనవరి 2024 | విజయవాడ




సంపుటి 17 | సంచిక 82
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుద్ధచవితి ఉ.9.59, శతభిష మ.12.13 వ్యర్థం రా.7.10 నుండి 8.39 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం మ.12.32 నుంచి 1.16 వరకు తిరిగి మ.2.45 నుంచి 3.29 వరకు

## రామాలయ నిర్మాణం
# మహా అద్భుతం


2 లో

● రామమందిర నిర్మాణం కోసం ప్రారంభించిన రామజన్మభూమి ఉద్యమం ● కుహనా లౌకికవాదుల దాడి నడుమ లౌకికవాదానికి అసలైన నిర్వచనం ● తిరిగి పొందేందుకు ఓ చిహ్నంగా నిలించిన రామాలయం ● అయోధ్య రథసారథి భాజపా దిగ్గజ నేత ఎల్‌కే అద్వానీ

రామమందిర నిర్మాణం కోసం ప్రారంభించిన రామజన్మభూమి ఉద్యమం కుహనా లౌకికవాదుల దాడి నడుమ లౌకికవాదానికి అసలైన నిర్వచనం తిరిగి పొందేందుకు ఓ చిహ్నంగా నిలించిందని భాజపా దిగ్గజ నేత ఎల్కే ఆద్వాణీ (96) అభిప్రాయపడ్డారు. శ్రీరామ మందిరం : నెరవేరిన దివ్య కల పేరుతో ఆయన రాసిన వ్యాసంలోని మరికొంత సమాచారాన్ని ఆద్వాణీ కార్యాలయం శనివారం విడుదల చేసింది. ఈ ఉద్యమం సందర్భంగానే నికార్సైన లౌకికవాదం, కుహనా లౌకికవాదాల నడుమ తేడాలపై దేశమంతా ఓ ప్రత్యేకమైన చర్చ ప్రారంభమైందని ఆయన తెలిపారు. 1990లో రామమందిర నిర్మాణం కోసం మేం రథయాత్ర ప్రారంభించినపుడు ప్రజల మద్దతు పుష్కలంగా లభించగా, చాలా రాజకీయ పార్టీలు మా వెంట నడిచేందుకు జంకాయి.

## సంక్రాంతి వేడుకలలో మోడీ


5 లో

● సంప్రదాయ పంచె కట్టులో వచ్చిన ప్రధాని ● ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్‌కు పొంగల్ నిదర్శనం అంటూ ప్రకటన ● కట్టెల పొయ్యిపై పాయసం తయారు ● అందరి జీవితాల్లో ఆనందం, శ్రేయస్సు, సంతృప్తి ప్రవహించాలని కోరుతూ ట్వీట్లు

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇక, పలు రాష్ట్రాల్లో కూడా సంక్రాంతిని ప్రజలు వేడుకగా జరుపుకుంటున్నాయి. కాగా, ప్రధాని నరేంద్ర మోదీ పండుగ వేళ మరోసారి తన మార్క్ చూపిస్తూ సాంప్రదాయ పద్దతిలో పంచెకట్టారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. కాగా, ప్రధాని మోదీ సంక్రాంతి సంబురాల్లో పాల్గొన్నారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి ఎల్ మురుగన్ నివాసంలో జరిగిన వేడుకలకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాంప్రదాయ పద్ధతిలో మోదీ పంచె కట్టారు.

## సంక్రాంతి రోజున మార్కెట్లకు సెలవు లేదు


5 లో

● యథావిధిగా ట్రేడింగ్ ● క్యాష్ మార్కెట్, ఫ్యూచర్స్ ఆప్షన్స్, కమొడిటీస్ మార్కెట్ ప్రారంభమవుతాయి ● గణతంత్ర దినోత్సవం నాడు స్టాక్ మార్కెట్ సెలవు

## తీరుమారకుంటే దాడులే


5 లో

● దాడి తప్ప మాకు మరో మార్గం లేదు ● ఎర్ర సముద్రంలో నౌకలపై దాడులు ఆపాలని సూచన ● బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ కామెరూన్

## జనంలోకి కేసీఆర్

● వచ్చే నెల 17న కేసీఆర్ బర్త్ డే ● ఆ రోజు నుంచి తెలంగాణ భవన్‌లో నేతలకు అందుబాటులో

7 లో


## భారీ పెట్టుబడులే టార్గెట్


7 లో

● బహుళ జాతి సంస్థల లక్ష్యంగా దావోస్ పర్యటన ● వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో తెలంగాణ బలాబలాలు, ప్రాధాన్యతలను చాటి చెప్పే అవకాశం ● మూడు రోజుల పర్యటన ● 70 మందికి పైగా పారిశ్రామికవేత్తలను కలవనున్న ముఖ్యమంత్రి బృందం ● అంతర్జాతీయ స్థాయి కంపెనీల సీఈఓ లతో భేటీ ● కీలక రంగాల్లో పెట్టుబడులపై సంతకాలు చేసే అవకాశం ● తొలిసారి నేతృత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి

## 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'కు
# రాహుల్ శ్రీకారం


5 లో

● యాత్రను ప్రారంభించిన అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ● అల్లర్లు చెలరేగిన మణిపూర్ నుంచి యాత్ర ఆరంభం ● మణిపూర్ నుంచి ముంబయి వరకు 6,713 కిలోమీటర్లు యాత్ర

## సంబరంగా సంక్రాంతి


2 లో

● అందరికీ మంచి జరగాలంటూ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు ● సంప్రదాయ పంచెకట్టుతో సతీసమేతంగా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న సీఎం వైఎస్ జగన్ ● తాడేపల్లిలో సీఎం క్యాంప్ కార్యాలయం గోశాల వద్ద వైభవంగా జరిగిన సంబరాలు, గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వేడుకలు ● పూర్తిగా పల్లె వాతావరణం, అభివృద్ధి కార్యక్రమాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# జగన్ ఓ మానసిక రోగి


2 లో

● రాష్ట్రానికి పట్టిన కీడు, పీడను భోగిమంటల్లో వేశాం ● విధ్వంసంతో జగన్ పాలన మొదలు ● అమరావతి నుంచే త్వరలో సంక్షేమ పాలన ● రాజధాని రైతుల త్యాగం, పోరాటం వృధా కాదు ● అమరావతే రాజధాని : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు
● టీడీపీ-జనసేన ప్రభుత్వంలో వచ్చే ఏడాది సంక్రాంతి చేసుకుందాం : జనసేన అధినేత పవన్ కళ్యాణ్

పండుగ భోగి..పాలకుడు మానసిక రోగి. ప్రజావేదిక కూల్చివేతతో రాష్ట్రంలో విధ్వంసానికి జగన్ నాంది పలికారు. దేవతల రాజధాని అమరావతిని రాక్షసులు చెరబట్టారు.
ప్రజా సంక్షేమ పాలన మళ్లీ అమరావతి నుండే ప్రారంభం అవుతుంది. రాష్ట్రంలో సంపద సృష్టించడమే టీడీపీ-జనసేన లక్ష్యం అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

సూర్య పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు




సంక్రాంతి పర్వదినం సందర్భంగా మా కార్యాలయానికి నేడు సెలవు. కావున పత్రిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం (17-01-2024)

-సూర్య యాజమాన్యం

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 15 జనవరి 2024

suryaeditpage@gmail.com

## కలు'వల' తీరం..



ఆమె కన్నుల పోలిన గుర్తులు
యియ్యాల
మత్తడి మడుగులో
కలువ పూలై వికసించాయి
గట్టెంట నిల్సొని
ఆశగా..
ఎదురు చూసిన
కన్నులు సెమ్మగిల్లాయి
కలువ రేకు కాడలా
ఆ సోయగాల విందు
అలుగులు పోసింది
అక్కడే
కునుకు పాటు నేర్చుకొన్న
సేద్యగాడు
యిప్పుడూ
సెదిరిన క(ళ)ల
ఆమె లేని
కలు'వల' జాడ లేదు
మనస్సును మెలిపెట్టి
ఏ అలకు
కొట్టుకు పోయిందో
ఏ తీరానికి చేర్చిందో
భ్రమించి
రమించిన మనస్సు
కనిపించని
పాద ముద్రల దృశ్యమైంది
ఆ క్షణం
కలు 'వల'
తీరం
మరింత చేద్దైంది

– మామిండ్ల రమేష్ రాజా
7893230218

## సంక్రాంతి.. ఓ నవకాంతి!!



సంక్రాంతి....!!
ఊర్లలోనే కాదు పచ్చటి అడవిలో
వెచ్చగా ఉయ్యాల లూగింది
రైతులు అరక దున్నుతూంటే
నాగేటి సాలల్లో నవ్వుతూ నడచింది
ఆదివాసీల గుడిసె ముందు ముగ్గయి
మెరిసింది
గంగిరెద్దు మేళాల్లో భోగి మంటల్లో
అతివల కొత్త చీరల్లో హరిదాసు
కీర్తనల్లో పిండి వంటల్లో కోడి పందేల్లో
పలకరింపుల్లో పాల చెక్కిళ్ళలో
ఎటు చూసినా గారాల పట్టిలా
గారాలపోతూ నిల్చింది...
పిల్లలు ఎగరేసే గాలి పటాల్లో
ఎగిరే ఆళ్ళ మనసుల్లో
పులగం తింటున్న పశు బలగంలో
కలగాపులగంగా కలతిరిగింది
థింసా నృత్యాల్లో గంగాలమ్మ పూజల్లో
కొండల్లో కోనల్లో సెలయేర్లలో
ఆదివాసీల నడకల్లో నడతల్లో
సర్వత్రా కాంతియై వెలిగింది సంక్రాంతి!!

– భీమవరపు పురుషోత్తమ్
9949800253

## సంక్రాంతికి స్వాగతం



తెలుగు వెలుగుల పర్వదినం
తెలుగువారి ముంగిట శుభదినం
పాడిపంటల కళకళల పచ్చదనం
రైతు ఇంట ఆశల మూలధనం
వెరసి సంక్రాంతి లక్ష్మికి స్వాగతం
అంబరాన్నంటే సంబరాలు
నింగికి ఎగిసే పతంగాలు
కనువిందు చేసే రంగవల్లులు
అబ్బురపరిచే గొబ్బిళ్ళలు
వెరసి సంక్రాంతి లక్ష్మికి స్వాగతం
మరదళ్ళ గిల్లికజ్జాలు
బావల అల్లరి వేషాలు
బసవన్న గారడీలు
హరిదాసు భక్తి కీర్తనలు
వెరసి సంక్రాంతి లక్ష్మికి స్వాగతం
నోరూరించే పిండి వంటలు
చలిని తరిమే భోగిమంటలు
గంగిరెద్దు గణగణ గంటలు
ముచ్చట గొలిపే కొత్తజంటలు
వెరసి సంక్రాంతి లక్ష్మికి స్వాగతం
ఈ మకర సంక్రాంతి
తేవాలి నవ క్రాంతి
నిలపాలి ప్రపంచశాంతి

కయ్యూరు బాలసుబ్రమణ్యం
9441791239

## నీ కథ నా కథ అర్థాంతరం

ఎన్నో అందమైన సాయంత్రాలు
ఎన్నో హృదయాన్ని తొలిచే జ్ఞాపకాలు
మరలిరానిజి
మరపురానిజి
జీవితపు అమృత ఘడియలు
ఆనాడు జీవితం వెలుగుతో
నిండిపోయింది
ప్రపంచం ఒక స్వర్గసీమను తలపించింది
రంగు రంగుల కలల ప్రపంచం
కేవలం నీవు నేను యజమానులం
నీ పరిమళం నా చుట్టూ పరచుకుంది
ఈనాడు జీవితం
చీకటి ఛాయలో
అంథకారపు లోయలో
భూమి నుంచి ఆకాశం వరకు
పరచుకున్న
అంతు చిక్కని ఒంటరితనపు వేదనలో
అసంపూర్తి చివరి మజిలీలో
కాలమనే ఇసుకపై నీవు ఏదో రచించావు
కళ్లు తెరచి చూస్తే
అంతలోమాయమైపోయావు
నా స్వప్న సౌధం కూలిపోయింది
నేను ఏకాకిగా మిగిలిపోయాను
నేను అగాధంలో చిక్కుకున్నాను
నేను మనిషిని
ఎలా చెప్పను దుఃఖానికి భయపడనని
ఇక నావ చేరేది ఏతీరం
ఇక నా కథ నీ కథ అర్థాంతరం

అరుణ డేనియల్
9000606889


## సంబరాల సంక్రాంతి

సౌర గమనంతో సంక్రాంతి సంబరాలు
కొత్త సంవత్సరాన సంతోషాల
సంకురాతిరి
భోగి మంటలతో చలికి దూరం
బొమ్మల కొలువుతో పిల్లల సందడి
భోగిపళ్లతో బాలలకు తీయు దిష్టి !
మకరంలోకి రవి చేరిక
మకర సంక్రాంతికి ఆది మూలం
ముంగిట్లో హరివిల్లు, ముగ్గుల విరిజల్లు
రథం ముగ్గుకై మహిళల అలుపెరగని
పాట్లు
గోమాతల, గొబ్బెమ్మల, రేగుపళ్ళ
అలంకారం
గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల
కీర్తనలు
డోలు, సన్నాయిల సరాగాల సందడి
దానాలకు శ్రేష్ఠం – మన ఈ సంక్రాంతి
ఇంటినిండా స్నేహితులు, బంధువులతో
కళకళ
కొత్త అల్లుళ్లకు కోటి సరదాల సంక్రాతి
ఆంధ్రా అరిసెలు – తెలంగాణ సకినాలు
రంగు, రంగుల పతంగుల రంజింపే
విన్యాసాలు...!
కనుమతో అన్నదాతలు పశువులకు
నీరాజనం – ఊరూరా కోడిపందేల
కోలాహలం
మూడు రోజుల సంక్రాంతి బహు
ముచ్చటైన
సంక్రాంతి – తెలుగు వారి ఇంట అది
అసలు సిసలు సంకురాత్రి !

...న్యాలకంటి నారాయణ
9550833490

# వేదం మానవ జాతికి భగవంతుడు ప్రసాదించిన తొలి ప్రసాదం

## ఋగ్యజుస్సామాథర్వ వేదాల సారం-7



వనం జ్వాలా నరసింహారావు
80081 37012



'వ్యాస భగవానుడు మానవ సమాజ శ్రేయోభిలాషి. అతడు రానున్న కలియుగాన్ని దర్శించాడు. నాటి అవిశ్రాంత మానవుడిని దర్శించాడు. అతని అజ్ఞతను దర్శించాడు. స్వప్రయోజన తత్వాన్ని, స్వార్థాన్నీ, కాలుష్యాన్నీ కూడా దర్శించాడు. వ్యాస భగవానుడు అనంత వేదాలను సహితం దర్శించాడు. వేదాల విశాలతను, కలియుగపు సంకుచిత నరుణ్ణి చూశాడు. అతడికి జాలి కలిగింది. కలియుగ మానవులకు ఉపకారం చేయాలనుకున్నాడు. ఉపకారం చేయడమే అతడి జీవితం. వ్యాసభగవానుడు కృపావాత్సల్యాలు కలవాడు. రానున్నకాలంలో జనానికి తీరిక ఉండదనీ, వాళ్లు అజ్ఞానులనీ గ్రహించా డు. అట్లా గ్రహించి ఒకటిగా ఉన్న వేదాన్ని నాలుగుగా విభజించాడు.'

'దేవతల గుణగణాలను స్తుతించేది (10,589 కవితలు) ఋగ్వేదసంహిత. యజుర్వేదం రెండు భాగాలుగా చేశారు వ్యాసభగవానుడు. యజ్ఞయాగాది క్రతువులను నిర్దేశించేది (1975 పద్యగద్యాలు) శుక్లయజుర్వేద సంహిత. (19,200 పదాలు) కృష్ణయజుర్వేద సంహిత సహితం యజ్ఞయాగాది క్రతువులను నిర్దేశిస్తూ బ్రాహ్మణ సహితమై ఉంటుంది. దేవతలను ప్రసన్నులను చేసే గాన విధిని వివరిస్తుంది (1875 గేయాలు) సామవేద సంహిత. బ్రహ్మ జ్ఞానం సహితంగా అనేకానేక లౌకిక విషయాల వివరణ లభిస్తుంది (5977 గద్యపద్యాలు) అథర్వవేదం సంహిత లో'.

'యజుర్వేదం యజ్ఞయాగాది క్రతువులను నిర్దేశిస్తుంది. అందువల్ల యజుర్వేదమే ఎక్కువ ఉపయోగంలో ఉంది. మిగతా మూడు వేదాలకన్నా ఎక్కువ మందికి తెలిసింది. యజుర్వేదం రెండుగా ఉండడానికి కారణం మహీధర భాష్యం వివరించింది. వేదవ్యాసుడు వేదాలను ఋగ్యజుస్సామాథర్వ వేదాలుగా విభజించాడు. వాటిని క్రమప్రకారం తన శిష్యులు పైలా, వైశంపాయన, జైమిని, సుమంతులకు ఉపదేశించాడు. వారు తమ శిష్యులకు ఉపదేశించారు. వైశంపాయనుడు యజుర్వేదాన్ని యాజ్ఞవల్క్యాదులకు ఉపదేశించాడు. ఒకప్పుడు వైశంపాయనుడికి కోపం వచ్చింది. యాజ్ఞవల్క్యుడిని ఆశ్రమం నుంచి వెళ్లగొట్టాడు. యాజ్ఞవల్క్యుడు యోగబలంతో తాను నేర్చిన యజుర్వేదాన్ని వాంతి చేశాడు. వైశంపాయనుడి ఆదేశం ప్రకారం అతడి ఇతర శిష్యులు తిత్తిరి పక్షులై వాంతిలో ఉన్న విద్యను స్వీకరించారు. ఆ యజస్సులు బుద్ధిమలినాలు. అందువలన కృష్ణ యజుస్సులు అయినాయి'.

'యాజ్ఞవల్క్యుడు గ్రంథాలు విడిచి వెళ్లి ఉంటాడు. అతడు యోగవిద్య తెలిసినవాడు. నేర్చిన విద్య మరచిపోయి వదలి ఉంటాడు. వైశంపాయనుడు యజుర్వేదం ఒక్క యాజ్ఞవల్క్యుడికి మాత్రమే ఉపదేశించలేదు. ఇతర శిష్యులు కూడా ఉన్నారు. యాజ్ఞవల్క్యుడు విశేషంగా నేర్చినదాన్ని గురువు అన్య శిష్యులకు ఉపదేశించి ఉండవచ్చు. వారిలో తిత్తిరి మహర్షి గ్రహించింది కృష్ణ యజుర్వేదం అయింది. బుద్ధిమాలిన్యం వల్ల "కృష్ణములు" అయినవి అన్నది సరికాదు. దీనికి బుద్ధిమాలిన్యం అంటదు. ఇది వ్యాసుడి నుంచి వైశంపాయనుడికి వచ్చింది. ఇదే శుద్ధయజుర్వేదం. దీనినే తిత్తిరి మహర్షి చెప్పాడు. శుక్ల, కృష్ణ యజుర్వేదాలు సమానాలు. వీటిలో ఏది మిన్నకాదు. శుక్ల యజుర్వేదీయులు కృష్ణ యజుర్వేదాన్ని తక్కువగా చూస్తారు. కొందరు కృష్ణ యజుర్వేదాన్ని బ్రాహ్మణంగా పరిగణిస్తారు. దాన్ని వేదంగా అంగీకరించరు. స్థూలంగా శుక్ల యజుర్వేదం ఉత్తరాది వారికీ, కృష్ణ యజుర్వేదం దక్షిణాది వారికి వర్తిస్తుంది. వస్తుతః ఉత్తరాది వారికి అహంకారం ఎక్కువ! దాక్షిణాత్యులను తమతో సమంగా, నేటికీ, గుర్తించరు! ఉత్తర భారతం వారు తెల్లవారు. వారి యజుర్వేదం శుక్ల యజుర్వేదం. దక్షిణ భారతం వారు నల్లనివారు. వారి యజుర్వేదం కృష్ణ యజుర్వేదం అయింది. ఈ శుక్ల, కృష్ణాలు చంద్రుడి శుక్ల, కృష్ణ పక్షాల వలన వచ్చినవి'.

'వేదంలో భూమి గుండ్రంగా ఉందని వాచ్యంగా చెప్పబడలేదు. భూగోళం మీద ఆధారపడిన శాస్త్రం వారికి తెలుసు. భూమి గుండ్రంగా ఉంది. అది తన చుట్టూ తాను తిరగడానికి 60 గడియలు లేక 24 గంటలు పడుతుంది. భూమి తిరుగుతున్నప్పుడు సూర్యుడికి ఎదురుగా ఉన్న భాగానికి పగలవుతుంది. చాటుగా ఉన్న భాగానికి రాత్రి అవుతుంది. వేదానికి రాత్రింబవళ్ళు తెలుసు. పగలు, రాత్రి ఆచరించవలసిన వాటిని వేదం నిర్దేశిస్తుంది. వేదంలో పక్షానికి చంద్రుని కాంతి, వెన్నెల ఆధారం. భూమి నిరాధారంగా వ్రేలాడుతున్నదని వేదం వివరించింది. అలాగే చంద్రుడు స్వయం ప్రకాశకుడు కాడు. అతడికి సూర్యునివలన కాంతి లభిస్తున్నది అని చెప్పింది'.

'భూమ తన చుట్టూ తాను తిరుగుతున్నది. చంద్రుడు భూమి చుట్టూ తిరుగుతున్నాడు. అలా తిరిగేటప్పుడు సూర్యుని కాంతి చంద్రుని మీద పడుతుంది. అదే వెన్నెల అవుతుంది. వెన్నెల పక్షం రోజులు పెరుగుతూ పూర్ణిమ అవుతుంది. పక్షం అంటే సరిగ్గా పదిహేను రోజులు కాదు. చాంద్రమాసపు నెలలో సగం. తదుపరి పక్షం రోజులు తరుగుతూ అమావాస్య అవుతుంది. సాయంకాలం తరువాత పెరిగే వెన్నెలను శుక్ల పక్షం అంటాం. శుక్ల పాడ్యమి నుండి వెన్నెల రోజుకు రెండు గడియలు పెరుగుతుంటుంది. అలా తొలి 15 రోజులు రెండు గడియల చొప్పున 30 గడియలు అవుతుంది. పూర్ణిమ రాత్రి సాంతం వెన్నెల ఉంటుంది. కృష్ణ పాడ్యమి నుంచి వెన్నెల రోజుకు రెండు గంటలు తగ్గుతుంటుంది. అంటే పాడ్యమి నాడు రెండు గడియలు తప్ప రాత్రంతా వెన్నెల ఉంటుంది. ఆ విధంగా తరుగుతూ పక్షానికి వెన్నెల పూర్తిగా లేని అమావాస్య వస్తుంది'.

'లెక్క వేస్తే, వెన్నెల గడియలు రెండు పక్షాలలోనూ ఒకే విధంగా ఉంటాయి. కాబట్టి శుక్ల, కృష్ణాలు రెండూ సమానమే! ఆధిక్యత దేనికీ లేదు. అలాగే శుక్ల, కృష్ణ యజుర్వేదాలు సమానాలే! రంగును బట్టి ఒకటి హెచ్చు, ఒకటి తగ్గు కాదు. వాస్తవానికి బ్రహ్మ నుంచి వేదవ్యాసుడికి, ఆయన నుంచి వైశంపాయనునిడికి, క్రమానుగతంగా తిత్తిరి ఋషి నుంచి వచ్చిందే నిజమైన యజుర్వేదం. యాజ్ఞవల్క్యుడు అలిగి వెళ్లాడు. ఋషికి కోపం త్యాజ్యం! గురువైన వైశంపాయనుడిని సాధించదలచాడు!! సూర్యుడి నుండి యజుర్వేద ఉపదేశం పొందాడు. ఇది బ్రహ్మ నుంచి వచ్చింది కాదు. అంటే కృష్ణ యజుర్వేదం కన్నా తక్కువే కదా? వేదాలలో ఒకదాన్ని తక్కువ, మరొకదాన్ని ఎక్కువ చేయడం సరైంది కాదు. ఉత్తరాదివారు దక్షిణాదివారికి యజుర్వేదం ఇవ్వలేదు. దక్షిణాదివారు తమ యజుర్వేదం ఏర్పరుచుకున్నారు. దానిని ఉత్తరాది వారు కృష్ణ యజుర్వేదం అన్నారు. కృష్ణం అంటే నలుపు. నలుపు తెలుపు కన్న తక్కువేమీ కాదు'.

'చైత్రాది పన్నెండు మాసాల పేర్లు వేదంలో చెప్పబడ్డాయి. పక్షం కనిష్ట కాలమానంగా కనిపిస్తుంది. రెండు పక్షాలు ఒక మాసం అంటుంది. వేదాలలో వారాల జాడ కనిపించలేదు. వేదంలో చెప్పిన నెలకు, చంద్రుని నడక, నక్షత్రాలు ఆధారాలు! మన కాలమానానికి శాస్త్రీయ ఆధారం వుంది వేదంలో. వేదం ఋతువులను గురించి అనేక చోట్ల చెప్పింది. అవే: వసంత, గ్రీష్మ, వర్ష, శరద్, హేమంత, శిశిర ఋతువులు'.

'భూమి తన చుట్టూ తాను తిరుగుతుంటుంది. అందువల్ల రాత్రింబగళ్ళు ఏర్పడుతున్నాయి. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ కూడా తిరుగుతుంది. ఒక సారి సూర్యుని చుట్టూ భూమి తిరగడానికి 365 రోజుల 6 గంటలు పడుతుంది. అది భగవన్నిర్ణయం. ఈ 6 గంటలను ఏకాలమానమూ పూరించలేకపోతున్నది! మనది చాంద్రమానం. నెలలు చంద్రుడిని బట్టి లెక్కిస్తాం. ఏనెలా సరిగ్గా 30 రోజులు ఉండవు. మొత్తం మీద సంవత్సరానికి గల రోజులను పూరించడానికి అధికమాసం వస్తుంది. అధికమాసం కూడా శాస్త్రీయమే! ఆ నెలలో పూర్ణిమ, అమావాస్య వస్తాయి. అధికమాసం వచ్చిన సంవత్సరానికి 365 రోజుల 6 గంటలు సరిపోతుంది. మళ్లీ తరగడం మొదలవుతుంది. ఈ అధికమాసం వల్లే ఋతువులు సరిగ్గా ఆ నెలల్లోనే వస్తాయి. చైత్ర, వైశాఖాలు వసంతంబీ జ్యేష్ట, ఆషాఢమాసాలు గ్రీష్మంబీ శ్రావణ, భాద్రపదాలు వర్షంబీ ఆశ్వీజ, కార్తీకాలు శరత్తుబీ మార్గశిర, పుష్యాలు హేమంతంబీ మాఘ, ఫాల్గుణాలు శిశిరం వస్తాయి. ఇంత శ్రమించి సశాస్త్రీయమైన కాలమానాన్ని వేదం నిర్ణయించింది'.

'బ్రాహ్మణములు, అరణ్యకములు, ఉపనిషత్తులు వేదానికి అనుబంధాలు. అవి వేదానికి చివరివి. అందువలన వేదాంతములు అయినాయి. ఒక వాదం ప్రకారం వేదాంతం జ్ఞాన ప్రధానం. వేదం కర్మ ప్రధానం. కొందరు వేద వ్యాఖ్యాతలు వేదంలోనే జ్ఞానం ఉందంటున్నారు. వారు కర్మ పరమైన, జ్ఞానపరమైన అర్థాలు చూపుతున్నారు. ఈ వాద, ప్రతివాదాలు ఆగవు. సాగుతూనే ఉంటాయి. వేదం కర్మలు కామ్యకర్మలు. ప్రస్తుతం ప్రపంచంలో వున్న అన్ని మతాలవీ కామ్య కర్మలే! ఆదర్శానికి తప్ప అందరి కర్మలూ కామ్యములే! నిష్కామకర్మ ఆదర్శప్రాయం. ఆచరణ ఉండదని కాదు. అరుదు. అన్వేషించాలి. వేదాంతం జ్ఞాన ప్రధానం కావచ్చు. జ్ఞానం సాంతం నిష్కామం కాదు. అయితే వేదాంతానికి వైరాగ్యం అనే అర్థం మాత్రం సమంజసం కాదు. జ్ఞానం జీవితం బాగుపరుచుకోవడానికి కాని వదులుకోవడానికి కాదు!'.

'బ్రాహ్మణం వేదంలో భాగమనీ, కాదనీ రెండు రకాల వాదనలున్నాయి. ఆపస్తంబమహర్షి సంహిత, బ్రాహ్మణము కలిస్తే వేదం అవుతుందని అంటున్నాడు. బోధాయన మహర్షి ఆపస్తంబ మహర్షి వాదనను బలపరుస్తున్నాడు. అలా అయితే వేదాలు నాలుగు అని ఎందుకు పరిమితి వుండాలి? అన్న వాదన తలెత్తింది. ఎందుకంటే వేదం అపరిమితం కదా! వేదం కర్మ, బ్రహ్మ ప్రతిపాదకం. ద్రవ్య దేవతా ప్రాతిపదికం. మంత్ర భాగం, సంహిత. బ్రాహ్మణము విధి అర్థవాదాది రూపకం. యజుర్వేదం యాగస్వరూపాన్ని నిరూపిస్తున్నది. కర్మ స్వరూపం తెలిపేది యజుర్వేదం. కాబట్టే దానికి కర్మకాండ విషయంలో అధిక ప్రాధాన్యత ఉంది. కర్మ కేవలం మంత్రం కాదు. విధి విధానానికి సహితం ప్రాధాన్యత ఉంది. కాబట్టి బ్రాహ్మణం లేని యజుర్వేద కర్మ ఉండదు. దాన్ననుసరించే యజుర్వేదాలు రెండు అయ్యాయి. శుక్ల యజుర్వేదం మంత్ర భాగం మాత్రమే, సంహిత మాత్రమే. ఇందులో బ్రాహ్మణం లేదు. కృష్ణ యజుర్వేదం బ్రాహ్మణాత్మకం. దీంట్లో మంత్రం, విధి విధానం వివరంగా చెప్పబడింది. కృష్ణ యజుర్వేదపు పూర్తి పేరు "కృష్ణ యజుర్వేదీయ తైత్తిరీయ సంహిత". తిత్తిరి మహర్షిచే దర్శించబడి ప్రచారం పొందినందున దీనికి ఆ పేరు వచ్చింది. మంత్ర బ్రాహ్మణ సహితం అయినందున విశాలమూ, విస్తృతమూ, బృహద్గ్రంథం అయింది'.


'వేదం సాంతం సుందరం, సుస్వరం, సుదర్శనమే! ఎంత చెప్పినా తక్కువే! వేదం పంచభూతాలను, పర్యావరణాన్ని కాపాడింది. వేదం కథ, నవల, టీవీ సేరియల్, సినిమా కాదు. వేదం పవిత్రం, పావనం, పరిశుద్ధం. దీనిని విశ్వాసంతో, నిష్కల్మషంగా, ప్రసన్న చిత్తంతో అధ్యయనం చేయాలి. వేదం మానవ జాతికి భగవంతుడు ప్రసాదించిన తొలి ప్రసాదం. దాన్ని ఇంట్లో పెట్టుకుని నమస్కరించినా చాలు. ఫలితం కనిపిస్తుంది. వేదం ఏ కొందరి సొత్తు కాదు. వేదం సమస్త మానవాళిది'.

'మానవ జాతి సాంతం వ్యాసభగవానునికి ఋణపడి ఉంటుంది. ఏమి చేసినా అతని ఋణం తీరదు. అతడు మనకు తరగని సంపద ఇచ్చాడు. అది అక్షయపాత్ర. ఇవ్వదలిచినంత ఇచ్చినా ఇంకా మిగిలి ఉంటుంది. భారతదేశానికి వేదం పవిత్రం. ఆనందపు ఆవేశం నుండి బయటపడితే వేదం ప్రత్యక్షం అవుతుంది. వేదం పవిత్రాతిపవిత్రం. వేదం పావనం. మంత్రానికి మాన్యత ఉంది. మంత్రానికి ప్రభావం ఉంది. వేదం ఒక ఆకాశం. ఒక సముద్రం'.

**(డాక్టర్ దాశరథి రంగాచార్య వేద సంహితల ఆధారంగా)**

# వైవిధ్య భరితమైన 'కారున్' కథలు

సమాజంలో కొన్ని సన్నివేశాలు, సంఘటనలు అంతః సంఘర్షణకు లోను చేస్తాయి. ఆ సంఘర్షణల నుండి పరిష్కారం దిశగా, చైతన్యవంతం చేసే ఆలోచనలు సమాజంలో మార్పుకు శ్రీకారం చుడతాయి. అలాంటి ప్రజా పోరాటాలకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ, మరచి పోలేని తన అనుభవాలను కథలలో ప్రస్ఫుటం చేస్తారు మంచిర్యాల శ్రీమాన్‌గా ప్రసిద్ధుడైన చక్రవర్తుల శ్రీమన్నారాయణ గారు. వీరి మొదటి కథా సంపుటి "కారున్". తన అనుభవ పరంగా మూడు రకాల జీవి తం – ఆదివాసి, రైతాంగ, కార్మిక సమాజాల నేపథ్యం లో రాసిన కథల సమాహారం ఈ సంపుటి. ఇందులోని కథలన్నీ వైవిధ్యభరితమైనవవి. సామాజిక అసమానతలు, ప్రజా పోరాటాలు తనకు కథలను రాయడానికి ప్రేరణ కలిగించాయంటారు రచయిత. మొదటి కథ ఇంద్రవెల్లి పోరాటాన్ని కళ్ళ ముందు నిలుపుతుంది. ముప్పై రెండు ఏళ్ల క్రిందట ఇంద్రవెల్లి లో అరవై మంది అమాయక ప్రాణాలు బలిగొన్న చోట నిలువెత్తు స్థూపం నిలిచింది. ఆది వాసీలు చనిపోయిన చోట యాది చేసుకోవడానికి ఎవరికీ పర్మిషన్ ఉండదు. స్థూపం సమీప ప్రాంతంలో చిన్న చీమ కూడా చొరపడకుండా ప్రతి సంవత్సరం పోలీస్ పహారా లో ఉంటుంది. స్థూపం వద్ద తన వాళ్లను పోగొట్టుకున్న సోంబాయి, చనిపోయిన చోట



ఆదివాసీలు చేసే సాంప్రదాయ పూజ "కానున్" చేయాలనుకుంటుంది. ఆదివాసి ప్రజల పోరాట పటిమను, ధీరత్వాన్ని సోంబాయి అనే స్త్రీ మూర్తి పాత్రలో రచయిత చక్కగా ఆవిష్కరించారు. మరో కథ "మధ్యాహ్నం భోజనం". కుల మతాల పట్టింపులేవీ ఉండని పాఠశాలలో కుటిల బుద్ధితో సామాజిక అసమానతలు చొప్పించాలని ప్రయత్నిస్తారు కొందరు గ్రామస్తులు. దాన్ని చివరి అంకంలో విద్యార్థులకు ఉపయుక్తమయ్యే విధం గా కథ మలచిన తీరు అద్భుతం. ఆనాటి దొరల దాష్టీకాలను తెలియ జేసే కథ "త్యాగం". ఆధునిక యుగం లో పారిశ్రామిక వాదం పేరు తో, సామ్రాజ్యవాదం విస్తరిస్తూ..అనేక పల్లెలు కనుమరుగవుతున్నాయి అలాంటిదే "ఎర్రగుంట పల్లి" కథ. పల్లె ప్రజల పట్ల ఆలోచించకుండా తీసుకున్న ప్రభుత్వ నిర్ణయాలు ఆ ప్రాంత ప్రజల కన్నీటికి కారణమవుతున్న తీరును దృశ్యమానం చేశారు రచయిత. "కొత్త బడి" కథలో హంగు ఆర్భా టాలతో రిటైర్మెంట్ కావడం ఇష్టం లేని ఉపాధ్యాయుడు తీసుకున్న నిర్ణయం అందరినీ ఆలోచింపచేస్తుంది. కథలన్నీ సులభంగా అర్థమయ్యే పాఠకులకు అర్థమ య్యే రీతిలో, ఉత్తర తెలంగాణ ప్రాంత మాండలికాన్ని ప్రతిబింబిస్తాయి. అన్ని కథలూ పాఠకున్ని గుక్కతిప్పు కోకుండా చదివించుకుపోగలుగుతాయి. ఈ పుస్తకానికి చక్కటి ముఖ చిత్రాన్ని అందించిన ఆర్టిస్ట్ రాజ్ కుమార్ బావండ్లపెల్లి గారు అభినందనీయులు. పాలపిట్ట పబ్లికేషన్స్ ద్వారా వెలువడిన "కారున్" కథలు తప్పక చదవదగినవి.

లేదాళ్ళ జయ,
8790182908

# నీతి కథల సమాహారం 'రాచ ఏనుగు'

పిల్లలకు కథలు అంటే చాలా ఇష్టం. వారికి గోరుముద్దలు తినిపించాలంటే ఏదో ఒక కథ చెప్పాల్సిందే. బాలబాలికల్లో నైతిక ప్రవర్తనను, మంచి చెడులను పెంచే బాధ్యత ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల్లో నానమ్మ తాతయ్యలు కథలు చెప్పడం ద్వారా నెరవేరేది. కానీ నేడు ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమైన తర్వాత వేర్పాటు కుటుంబాలలో పిల్లలకు కథలు చెప్పే వారి కరువయ్యారు. పిల్లలకు చక్కటి నీతితో కూడుకున్నటువంటి కథలను చెప్పే బాధ్యతను బాల సాహిత్యకారులు తమ భుజాలపై వేసుకున్నారనటంలో సందేహం లేదు .బాల సాహిత్యమే ఇప్పుడు ముందుండి పిల్లల కోసమే చక్కటి కథలు, గేయాలు ,పాటలను విరివిగా ప్రాచుర్యంలోకి తెస్తుంది.పిల్లలు కథలు అంటే చెవి కోసుకుంటారు .మరి ఆ కథల్ని పిల్లలే రాస్తే, చదవడానికి ఎలాంటి ఆటంకం ఉండదు. చిన్న చిన్న ఊహలకు మెరుగైన ఆలోచనలు తోడైతే అద్భుతమైన కథలు వస్తాయనడంలో అతిశయోక్తి లేదు.

నాయనమ్మ, బామ్మ ,అమ్మ ఏదో ఒక పిట్ట కథలు చెప్పి పిల్లలకు తినిపిస్తారు .ఆ కథలు వారికి అర్థమైతున్నయో తెలియదు. కానీ అమ్మ చెప్పే కమ్మని కథలు వింటూ కడుపు నింపుకుంటారు. ఇవన్నీ ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల్లో పెద్దలు తప్పనిసరిగా పిల్లలకు ఆసక్తి గొలుపే కథలు, గేయాలు చెప్పేవారు .ఇప్పుడు అవి లేవు .సెల్ఫోన్, యూట్యూబ్లో టీవీలో వీడియోలు చూస్తూ పొద్దు పుచ్చుతున్నార నడంలో ఇంత మాత్రమే సందేహం లేదు.

"రాచ ఏనుగు" కథల సంపుటి వెలువరించిన రచయిత్రి డాక్టర్ సిరి గారు వృత్తిరీత్యా దంత వైద్యులు .అయినా పిల్లల కోసం చక్కటి నీతి తో కూడుకున్నటువంటి విజ్ఞాన వినోద , నీతి కథల పుస్తకాలు పిల్లల కోసం





వెలువరించడం అభినందనీయం. వీరు రాసిన కథలు ఇతర భాషల్లోకి అనువదిం చబడ్డాయి. ఈ కథల సంపుటిలో ఉన్న 15 కథల లో ఒక్కొక్కటి ఒక్కొక్క ప్రత్యేకతను కలిగి ఉంది. తప్పనిసరిగా ప్రతి కథలో ఒక నీతి దాగి ఉంది. అంతే కాకుండా పాఠకులను ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి .ఎప్పటికీ గుర్తుపెట్టుకునేటట్లు కథలు రాయడం గొప్ప విషయమే.

శత్రువును తక్కువ అంచనా వేయడం తెలివి తక్కువ పని .ప్రమాదం ఉందని తెలిసినప్పుడు దాన్ని ఎదుర్కొనే శక్తి మనలో ఉందో లేదో అంచనా వేసుకోవాలి అనే చక్కటి నీతి "ఇద్దరు మిత్రుల కథ"లో ఉంది. మన మంచి కోరే చెప్పే విషయాలు తప్పనిసరిగా వినకుంటే ఆపద వస్తుందనే సందేశం ఇందులో ఇమిడి ఉంది.

మరో చక్కటి కథ" సాయం". ఎప్పుడైనా ఎవరికైన సహాయం చేయాలంటే , మనం ఎవరికి సహాయం చేస్తున్నామో ఆలోచించుకోవాలి. చెడ్డవారికి సాయం చేస్తే కష్టాలకు దారితీస్తుందనే సందేశం ఈ కథలో ఇమిడి ఉంది. ధైర్యం ఉన్నవారికి ఆయుధంతో పనిలేదు. శత్రువుని సంహరించే శక్తి ఆయుధంలో ఉండదు. దాన్ని ఉపయోగించే వారిలో ధైర్యం ,తెలివి ఉంటుందన్న చక్కటి నీతి" ఆయుధం" కథలో రచయిత్రి డాక్టర్ సిరి గారు చక్కగా ఆవిష్కరించారు. పిరికితనం చెడ్డదని ,ధైర్యం గొప్పదనే విషయం అర్థమవుతుంది.

సోమరులను ఈ భూమి మీద ఎవరు ,ఎప్పుడు ఇష్టపడరు. అలాంటి వారికి తగిన శాస్తి జరుగుతుంది. సోమరితనాన్ని వదిలించుకోవాలి లేకపోతే కుక్క గతి పడుతుందని ,మంచినీతిని "గాడిద బికుక్క కథ"లో పిల్లలు తెలుసుకుంటారు.

"ముల్లును ముల్లుతోనే తీయాలి". అలాగే మూరు డికి అతనికి అర్థం అయ్యే భాషలోనే చెప్పాలంటే సహనం కన్నా లౌక్యంకావాలి అనే చక్కటి సందేశం"భార్గవుడు "కథలో ఉంది. ఇంకా అవతారం, విశ్వనాథుడు కథ, కోడి కథ, ప్రవర్తన కనకయ్య బిపిల్లి , బాన కథల్లో కూడా చక్కటి సందేశం ,నీతిని రచయిత్రి గారు అందించారు. ఆబాల గోపాలన్ని అలరించే చక్కటి కథలు మరెన్నో వారి కలం నుండి జాలువారాలని కోరుకుందాం. వారికి శుభాకాంక్షలు. పుస్తకం ఒక చత్రం పచ్చని చెట్లతో, జంతువులతో ఆకర్షణీయంగా ఉంది.

మొత్తం పేజీల సంఖ్య 80. పుస్తకం ధర120 రూపాయలు


పుస్తక ప్రతులకు: మాచర్ల శిరీష, ఇంటి నెంబర్ 28 బి813, విద్యానగర్, మిర్యాలగూడ , నల్గొండ జిల్లా 508207

పుస్తక సమీక్షలు:
యాడవరం చంద్రకాంత్ గౌడ్,
9441762105

## అమ్మమ్మ ఇల్లు

అమ్మమ్మ వంటింట్లో రుచులకు పరిమళం
అమ్మ అరుగుపై బీడీల చాట సాయం
గుల్ల నిండుతున్న బీడీల ముద్దబంతిపూలు
రయ్యి రయ్యిమని ఊళ్లని చుట్టేస్తూ ఒక కారు
చిన్న స్టూలు నా బాల్యం షికారు...
'పయనించే ఓ చిలకా' వినిపించే తాతయ్య గొంతు
ఆనందాల పొదరిల్లు ఆనాటి అమ్మమ్మ ఇల్లు ...
సెలవులకి మేమొచ్చామని ఓ వర్తమానం
మా ' సరూపక్క భాగ్య చిట్టి' రాక ఎంతో ఆనందం
మా అమ్మా అమ్మమ్మల సంబురం ఇంకా రెట్టింపు
ఆటలు పాటలు అమ్మా అమ్మమ్మల జ్ఞాపకాలు...
టీవీ మొబైల్ లేని కాలం అక్షరాల వెతుకులాట
గ్రంథాలయంతోనే కొనసాగిన సహవాసం
ఆకలి వేళకకూ ఒడవని పుస్తకాలతో ముచ్చట
'అచోకు' ఎండలో నడిచి వచ్చిన అమ్మమ్మ పిలుపు
ఎవరు నాటారో అమ్మమ్మ చెప్పలేదు
ఏటేటా ఆకాశం వైపుకి ఆ రెండు సీతాఫలాల చెట్లు
అమ్మమ్మ ఇంటి చిరునామా
చుట్టాలకు ఆ రుతువు తెలిపేటి గుర్తులు ...
చిటారు కొమ్మన మిఠాయి పొట్లం
ఆకుల్లో దాగి పగిలిన ఓ సీతాఫలం
'చక్రం' కు నాకు అపుడపుడూ ఓ చిన్న పోటీ
ఎవరు గెలిచినా చెట్టు దిగి
అందరి నోళ్ళ తప్పనిసరి తీపి కమ్మని సీతాఫలం చేద
బావి పక్కన దబ్బ నిమ్మ కాయ చెట్టు
వాడకట్టు పులిహోర రుచికి ఎపుడూ ఒక తోడు
అటుపక్క చెట్టై పలకరించే కరివేపాకు మొక్కలు
ప్రతీ రుతువు కూరగాయల వ్యాపారుల తరాజు హాజరు
ఒక చోటంతా పరిమళం వ్యాప్తి జాజి మల్లెదే కీర్తి
అయినా నందివర్ధనంకు కాసింత గర్వం తన తెలుపు
ప్రీతి
హరితం విరిసిన హరివిల్లు ఆనాటి అమ్మమ్మ ఇల్లు
గుడ్డును పొడుచుక బయటకు వచ్చే ఓ కోడిపిల్ల
ఆకాశం దిగే గద్ద రెక్కలకు అడ్డై మేమంతా కాపలా
గోడ దూకి పరుగులు పెట్టే ఓ ముద్దుల కోడిపెట్ట
భద్రంగా పొదుముకుని గంప కింద కమ్మిపెట్ట
సంక్రాంతికో దసరాకో వీటి లెక్క అమ్మమ్మ సవరింపు
ఆప్యాయతానురాగం పరిఢవిల్లు అమ్మమ్మ ఇల్లు ....
ఓ ఉదయం ఇంటి ముందర ఓ పెద్ద మనిషి
అమ్మకు తాతయ్య గురించి తెలిసిన ఓ చేదు వార్త
చాన్నాళ్లకు మరో ఉదయం అమ్మకు తీరని దుఃఖం
ఆకాశం దాగిన పెద్దమ్మ దగ్గరకు అమ్మమ్మ పయనం
ఓ సాయంత్రం అమ్మకు చరవాణి సందేశం
కోలుకోలేని దుఃఖం మా మామయ్య మరణం
ఒక కాళ రాత్రి మమ్మందరినీ వీడి వెళ్లిన అమ్మ
ఇపుడు అక్కడో జ్ఞాపకాల శిథిల గృహం
కోల్పోయిన ఆనవాలు అలనాటి అమ్మమ్మ ఇల్లు...

అశోక్ గుంటుక
9908144099



## సంక్రాంతి రోజున మార్కెట్లకు సెలవు లేదు

భారతదేశంలోని అతి పెద్ద పండుగల్లో సంక్రాంతి ఒకటి. క్యాలెండర్ ఇయర్లో మొదట వచ్చే పండుగ ఇదే. ఈ ఏడాది (2024), ఇండియన్ స్టాక్ మార్కెట్లకు మొత్తం 14 రోజులు సెలవులు వచ్చాయి. ఈ 14 రోజుల్లో.. శ్రీరామ నవమి, గుడ్ ఫ్రైడే, రంజాన్ వంటి పండుగలతో పాటు... గణతంత్ర దినోత్సవం, మహాత్మాగాంధీ జయంతి వంటి జాతీయ సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ ఏడాది, సోమవారం (14 జనవరి 2024) నాడు సంక్రాంతి వచ్చింది. అయితే, సంక్రాంతి రోజున మార్కెట్లకు సెలవు లేదు, ఆ రోజున మార్కెట్లో యథావిధిగా ట్రేడ్ జరుగుతుంది. క్యాష్ మార్కెట్, ఫ్యూచర్స్ ఆప్షన్స్ , కమొడిటీస్ మార్కెట్ అన్నీ మామూలు సమయం ప్రకారమే ప్రారంభమవుతాయి, క్లోజ్ అవుతాయి. 2024లో, జనవరి 26న, గణతంత్ర దినోత్సవంతో స్టాక్ మార్కెట్ సెలవుల జాబితా స్టార్ట్ అవుతుంది. ఈ ఏడాది మార్చి నెలలో గరిష్టంగా మూడు నాన్-ట్రేడింగ్ రోజులు ఉన్నాయి. ఆ తర్వాత... ఏప్రిల్, నవంబర్ నెలల్లో రెండు రోజుల చొప్పున సెలవులు వచ్చాయి. వీకెండ్స్ తప్ప, ఫిబ్రవరి, సెప్టెంబర్ నెలల్లో ఒక్క హాలిడే కూడా లేదు.

2024 క్యాలెండర్ ఇయర్లో హాలిడేస్ లిస్ట్ను ఎన్ఎస్ఈ విడుదల చేసింది. ఈ లిస్ట్లో 14 నాన్ ట్రేడింగ్ డేస్తో పాటు వారాంతాల్లో (శని, ఆదివారాలు) వచ్చే మరో ఐదు సెలవులు ఉన్నాయి. ఈ జాబితా క్యాపిటల్ మార్కెట్లు, ఫ్యూచర్స్ ఆప్షన్స్ విభాగాలకు కూడా వర్తిస్తుంది.

# రూ.8 లక్షల బడ్జెట్లో టాప్-10 మోడల్స్ ఇవే!

*భారతదేశంలో రోజురోజుకూ కార్ల వాడకం విపరీతంగా పెరుగుతోంది. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు తమ దైనందిన, వ్యాపార అవసరాల కోసం మంచి కార్లను కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. వీరిని దృష్టిలో ఉంచుకునే ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలు అన్నీ తక్కువ బడ్జెట్లో, మంచి లుక్స్, బెస్ట్ ఫీచర్స్, స్పెక్స్, ఎక్కువ మైలేజ్ ఇచ్చే కార్లను రూపొందించి, మార్కెట్లోకి తెస్తున్నాయి. వాటిలో రూ.8 లక్షల బడ్జెట్లోని టాప్-10 కార్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.*



**1. టాటా పంచ్ :** ఈ టాటా పంచ్ అనేది ఒక 5 సీటర్ ఎస్యూవీ కారు. దీనిలో 1.2 లీటర్ సామర్థ్యంగల పెట్రోల్ ఇంజిన్ను అమర్చారు. ఇది 6000 ఆర్పీఎం వద్ద 86.63 బిహెచ్పి పవర్, 3350 ఆర్పీఎం వద్ద 115 ఎన్ఎం టార్క్ జనరేట్ చేస్తుంది. ఈ కారు సీఎన్జీ ఆప్షన్లోనూ లభిస్తుంది. ఈ కారు పెట్రోల్ వేరియంట్ 18.8 కెఎంపీఎల్, సీఎన్జీ వేరియంట్ 26.99 కి.మీమైలేజ్ ఇస్తాయి. ఈ కార్లు ఆటోమేటిక్, మాన్యువల్ ట్రాన్స్మిషన్ ఆప్షన్లు కలిగి ఉంటాయి. ఈ కారు 33 వేరియంట్లలో, 9 కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. మార్కెట్లో ఇది మారుతి బ్రెజ్జా, హ్యుందాయ్ ఎక్స్టర్, మారుతి స్విఫ్ట్ కార్లతో పోటీపడుతోంది. మార్కెట్లో ఈ టాటా పంచ్ కారు ధర రూ.5.99 లక్షల నుంచి రూ.10.09 లక్షల వరకు ఉంటుంది.



**2. మారుతి స్విఫ్ట్ :** ఈ మారుతి స్విఫ్ట్ అనేది ఒక 5 సీటర్ హ్యాచ్బ్యాక్ కారు. దీనిలో 1.2 లీటర్ సామర్థ్యంగల పెట్రోల్ ఇంజిన్ను అమర్చారు. ఇది 6000 ఆర్పీఎం వద్ద 85.50 బిహెచ్పి పవర్, 4400 మారుతి స్విఫ్ట్ వద్ద 113 ఎన్ఎం టార్క్ జనరేట్ చేస్తుంది. ఈ కారు సీఎన్జీ ఆప్షన్లోనూ లభిస్తుంది. ఈ కారు పెట్రోల్ వేరియంట్ 22.38 కెఎం పిఎల్ సీఎన్జీ వేరియంట్ 30.9 కి.మీ మైలేజ్ ఇస్తాయి. ఈ కార్లు ఆటోమేటిక్, మాన్యువల్ ట్రాన్స్మిషన్ ఆప్షన్లు కలిగి ఉంటాయి. ఈ కారు 11 వేరియంట్లలో, 10 అందమైన రంగుల్లో లభిస్తుంది. మార్కెట్లో ఇది నేరుగా హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్, టాటా పంచ్ కార్లతో పోటీపడుతోంది. మార్కెట్లో ఈ మారుతి సుజుకి స్విఫ్ట్ కారు ధర సుమారుగా రూ.5.99 లక్షల నుంచి రూ.9.03 లక్షల ప్రైస్ రేంజ్లో ఉంటుంది.



**3. కియా సోనెట్ :** ఈ కియా సోనెట్ అనేది ఒక 5 సీటర్ ఎస్యూవీ కారు. ఇది 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్, 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్ ఆప్షన్లతో లభిస్తుంది. ఈ కార్ ఆటోమేటిక్, మాన్యువల్ ట్రాన్స్మిషన్ ఆప్షన్లతో లభిస్తుంది. ఈ కారు 4000 ఆర్పీఎం వద్ద 114 బిహెచ్పి పవర్, 4200 ఆర్పీఎం వద్ద 115 ఎన్ఎం టార్క్ జనరేట్ చేస్తుంది. ఈ కారు లీటర్కు 18-19 కి.మీ మైలేజ్ ఇస్తుంది. ఈ కారు 19 వేరియంట్లలో లభిస్తుంది. మార్కెట్లో ఇది హ్యుందాయ్ క్రెటా, మహీంద్రా ఎక్స్యువి300లతో పోటీపడుతోంది. మార్కెట్లో ఈ కియా సోనెట్ కారు ధర రూ.7.99 లక్షల నుంచి రూ.15.69 లక్షల వరకు ఉంటుంది.



**4. మహీంద్రా ఎక్స్యువి 300 :** ఈ మహీంద్రా మహీంద్రా ఎక్స్యువి 300 అనేది ఒక 5 సీటర్ ఎస్యూవీ కారు. ఇది 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్, 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్ ఆప్షన్లతో లభిస్తుంది. ఈ కార్లు ఆటోమేటిక్, మాన్యువల్ ట్రాన్స్మిషన్ ఆప్షన్లు కలిగి ఉంటాయి. ఈ కారు 3750 ఆర్పీఎం వద్ద 115 బిపిహెచ్ పవర్, 2500 ఆర్పీఎం వద్ద 300 ఎన్ఎం టార్క్ జనరేట్ చేస్తుంది. ఈ కారు లీటర్కు 16.5 - 20.1 కి.మీ మైలేజ్ ఇస్తుంది. ఈ కారు 25 వేరియంట్లలో, 11 కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. మార్కెట్లో దీనికి హ్యుందాయ్ క్రెటా, కియా సెల్టోస్ నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. మార్కెట్లో ఈ మహీంద్రా ఎక్స్యువి 300 కారు ధర సుమారుగా 7.99 లక్షల నుంచి రూ.14.75 లక్షల ప్రైస్ రేంజ్లో ఉంటుంది.



**5. హ్యుందాయ్ ఎక్స్టర్ :** ఈ హ్యుందాయ్ ఎక్స్టర్ అనేది ఒక 5 సీటర్ ఎస్యూవీ కారు. దీనిలో 1.2 లీటర్ సామర్థ్యంగల పెట్రోల్ ఇంజిన్ను అమర్చారు. ఇది 6000 ఆర్పీఎం వద్ద 81.80 బిపిహెచ్ పవర్, 4000 ఆర్పీఎం వద్ద 113 ఎన్ఎం టార్క్ జనరేట్ చేస్తుంది. ఈ కారు సీఎన్జీ ఆప్షన్లోనూ లభిస్తుంది. ఈ కారు పెట్రోల్ వేరియంట్ 19.2 కి.మీ సీఎన్జీ వేరియంట్ 27.1 కి.మీ మైలేజ్ ఇస్తాయి. ఈ కార్లు ఆటోమేటిక్, మాన్యువల్ ట్రాన్స్మిషన్ ఆప్షన్లు కలిగి ఉంటాయి. ఈ కారు 17 వేరియంట్లలో, 9 అందమైన రంగుల్లో లభిస్తుంది. మార్కెట్లో దీనికి మారుతి బాలెనో, మారుతి బ్రెజ్జా నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. మార్కెట్లో ఈ హ్యుందాయ్ ఎక్స్టర్ కారు ధర రూ.6.12 లక్షల నుంచి రూ.10.27 లక్షల వరకు ఉంటుంది.



**6. నిస్సాన్ మాగ్నైట్ :** ఈ నిస్సాన్ మాగ్నైట్ అనేది ఒక 5 సీటర్ ఎస్యూవీ కారు. దీనిలో 1.2 లీటర్ సామర్థ్యం గల పెట్రోల్ ఇంజిన్ అమర్చారు. ఇది ఆటోమేటిక్, మాన్యువల్ ట్రాన్స్మిషన్ ఆప్షన్లతో వస్తుంది. ఈ కారు 5000 ఆర్పీఎం వద్ద 98.63 బిపిహెచ్ పవర్, 3500 ఆర్పీఎం వద్ద 96 ఎన్ఎం టార్క్ జనరేట్ చేస్తుంది. ఈ కారు లీటర్కు 17.4 – 20 కి.మీ మైలేజ్ ఇస్తుంది. ఈ కారు 32 వేరియంట్లలో, 9 కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. మార్కెట్లో దీనికి హ్యుందాయ్ ఎక్స్టర్, కియా సోనెట్లు పోటీగా ఉన్నాయి. మార్కెట్లో ఈ నిస్సాన్ మాగ్నైట్ కారు ధర సుమారుగా రూ.5.99 లక్షల నుంచి రూ.11.02 లక్షల వరకు ఉంటుంది.



**7. రెనో క్విడ్ :** ఈ రెనో క్విడ్ అనేది ఒక 5 సీటర్ హ్యాచ్బ్యాక్ కారు. దీనిలో 1 లీటర్ సామర్థ్యం గల పెట్రోల్ ఇంజిన్ అమర్చారు. ఇది ఆటోమేటిక్, మాన్యువల్ ట్రాన్స్మిషన్ ఆప్షన్లతో వస్తుంది. ఈ కారు 5500 ఆర్పీఎం వద్ద 67.06 బిపిహెచ్ పవర్, 4250 ఆర్పీఎం వద్ద 91 ఎన్ఎం టార్క్ జనరేట్ చేస్తుంది. ఈ కారు లీటర్కు 21.46 – 22.3 కి.మీ మైలేజ్ ఇస్తుంది. ఈ కారు 11 వేరియం ట్లలో, 7 కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. మార్కెట్లో ఇది మారుతి ఆల్టో కె10, మారుతి ఇగ్నిస్తో నేరుగా పోటీపడుతోంది. మార్కెట్లో ఈ రెనో క్విడ్ కారు ధర రూ.4.69 లక్షల నుంచి రూ.6.44 లక్షల రేంజ్లో ఉంటుంది.



**8. సిట్రోయెన్ సీ3 :** ఈ సిట్రోయెన్ సీ3 అనేది ఒక 5 సీటర్ ఎస్యూవీ కారు. దీనిలో 1.2 లీటర్ సామర్థ్యం గల పెట్రోల్ ఇంజిన్ అమర్చారు. ఇది మాన్యువల్ ట్రాన్స్మిషన్ ఆప్షన్తో మాత్రమే వస్తుంది. ఈ కారు 5500 ఆర్పీఎం వద్ద 108.62 బిపిహెచ్ పవర్, 3750 ఆర్పీఎం వద్ద 115 ఎన్ఎం టార్క్ జనరేట్ చేస్తుంది. ఈ కారు లీటర్కు 19.3 కి.మీ మైలేజ్ ఇస్తుంది. ఈ కారు 7 వేరియంట్లలో, 10 కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. మార్కెట్లో కియా సోనెట్, హ్యుందాయ్ ఎక్స్టర్ల నుంచి సిట్రోయెన్ సీ3 గట్టిపోటీ ఎదుర్కొంటోంది. మార్కెట్లో ఈ సిట్రోయెన్ సీ3 కారు ధర రూ.6.16 లక్షల నుంచి రూ.8.95 లక్షల వరకు ఉంటుంది.



**9. టయోటా గ్లాంజా :** ఈ టయోటా గ్లాంజా అనేది ఒక 5 సీటర్ హ్యాచ్బ్యాక్ కారు. దీనిలో 1.2 లీటర్ సామర్థ్యంగల పెట్రోల్ ఇంజిన్ను అమర్చారు. ఇది 6000 ఆర్పీఎం వద్ద 88.50 బిపిహెచ్ పవర్, 4400 ఆర్పీఎం వద్ద 113 ఎన్ఎం టార్క్ జనరేట్ చేస్తుంది. ఈ కారు సీఎన్జీ ఆప్షన్లోనూ లభిస్తుంది. ఈ కారు పెట్రోల్ వేరియంట్ 30.61 కి.మీ .. లీ, సీఎన్జీ వేరియంట్ 30.61 కి.మీ మైలేజ్ ఇస్తాయి. ఈ కార్లు ఆటోమేటిక్, మాన్యువల్ ట్రాన్స్మిషన్ ఆప్షన్లు కలిగి ఉంటాయి. ఈ కారు 9 వేరియంట్లలో, 5 కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. మార్కెట్లో దీనికి హోండా అమేజ్, హ్యుందాయ్ వెన్యూ నుంచి గట్టిపోటీ ఎదురవుతోంది. మార్కెట్లో ఈ టయోటా గ్లాంజా కారు ధర సుమారుగా రూ.6.81 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉంటుంది.



**10. హోండా అమేజ్ :** ఈ హోండా అమేజ్ అనేది ఒక 5 సీటర్ సెడాన్ కారు. దీనిలో 1.2 లీటర్ సామర్థ్యం గల పెట్రోల్ ఇంజిన్ అమర్చారు. ఇది మాన్యువల్, ఆటోమేటిక్ ట్రాన్స్మిషన్ ఆప్షన్లతో లభిస్తుంది. ఈ కారు 6000 ఆర్పీఎం వద్ద 88.50 బిపిహెచ్ పవర్, 4800 ఆర్పీఎం వద్ద 110 ఎన్ఎం టార్క్ జనరేట్ చేస్తుంది. ఈ కారు లీటర్కు 18.3- 18.6 కి.మీ మైలేజ్ ఇస్తుంది. ఈ కారు 7 వేరియంట్లలో, 6 కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. మార్కెట్లో దీనికి హ్యుందాయ్ ఎక్స్టర్ నుంచి గట్టిపోటీ ఎదురవుతోంది. మార్కెట్లో ఈ హోండా అమేజ్ కారు ధర సుమారుగా రూ.7.15 లక్షల నుంచి రూ.9.91 లక్షల వరకు ఉంటుంది.

# చెలరేగుతున్న గోల్డ్



అమెరికాలో డిసెంబర్ నెల ద్రవ్యోల్బణం పెరిగిన తర్వాత, ఆ దేశంలో వడ్డీ రేట్ల తగ్గింపుపై అంచనాలు తగ్గాయి. దీంతో, అంతర్జాతీయ మార్కెట్లో పసిడికి డిమాండ్ పెరుగు తోంది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,054 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో బంగారం ధరల్లో ఎలాంటి మార్పు లేదు. వెండి రేటు కూడా స్థిరంగా ఉంది.

**తెలంగాణలో బంగారం, వెండి ధరలు** హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ 58,000 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర రూ 63,270 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర రూ 47,450 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్లో రూ 78,000 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది.

**ఆంధ్రప్రదేశ్లో బంగారం, వెండి ధరలు** విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర ఛ 58,000 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర రూ 63,270 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర రూ 47,450 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర రూ 78,000 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.

# జియో బంపరాఫర్

### అతి తక్కువ ధరలో 44 జీబీ డేటా




ఢిల్లీ: యూజర్లకు రిలయన్స్ జియో గుడ్ న్యూస్ చెప్పింది. తాజాగా కంపెనీ ప్రకటించిన ఓ ఆఫర్ ఎక్కువ డేటా కావానుకుంటున్న వారికి ఉపయోగపడనుంది. ఇప్పటికే ఆకర్షణీయమైన ఆఫర్లు, కొత్త రీఛార్జ్ ప్లాన్ లతో జియో ఆకట్టుకుంటోంది. తాజాగా తీసుకొచ్చిన ఆఫర్ లో తక్కువ ధరకే అధిక జీబీ డేటాను యూజర్లు పొందవచ్చు. డాటా ఇన్వెసివ్ యాక్టివిటీస్ లో భాగంగా యూజర్స్ కోసం జియో కేవలం రూ.219తోనే ప్రీపెయిడ్ ప్లాన్ పరిచయం చేసింది. ఈ ప్లాన్ అధిక డేటా ప్రయోజనాలను అందిస్తుంది. ఇంటర్నెట్ ఎక్కువ కావాలనుకునేవారికి ఇది బెస్ట్ ఆప్షన్. తాజా ప్లాన్ తో 14 రోజులపాటు యూజర్లు ఏ నెట్ వర్క్ కైనా అన్ లిమిటెడ్ ఫ్రీ కాల్స్ తో పాటు, 100 ఎస్ఎంఎస్ లను పొందొచ్చు. దీనితోపాటు 42 జీబీ డేటా వాడుకోవచ్చు. ప్రతి రోజూ 3 జీబీ డేటా అందుబాటులో ఉంటుంది. దానితోపాటు 2 జీబీ డేటా ఉచితంగా వస్తుంది. మొత్తంగా 44 జీబీ డేటాను అన్ లిమిటెడ్ గా 14 రోజుల వరకు ఉపయోగించుకోవచ్చన్నమాట. వీటితోపాటు జియో క్లౌడ్, టీవీ, సినిమా యాప్ లకు కూడా యాక్సెస్ ఉంటుంది.

# అట్టహాసంగా నైట్ కైట్ ఫెస్టివల్



హైదరాబాద్... సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్లోని బేగంబజార్లో అట్టహాసంగా నైట్ కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. ఫ్లడ్ లైట్స్ వెలుగుల్లో పతంగుల పోటీలు ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి వరకు ఈ నైట్ కైట్ ఫెస్టివల్ జరిగింది . గత 50 ఏళ్లుగా సంక్రాంతి సందర్భంగా పాతబస్తీలో ప్రతియేటా నిర్వహిస్తోన్న నైట్ కైట్ ఫెస్టివల్లో పాల్గొనేందుకు.. ఈ ఏడాది కూడా యువత పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. బాణాసంచా మోత, డీజేపీ బాక్స్ల హోరుతో ఓల్డ్ సిటీ దద్దరిల్లింది. దీంతో బేగంబజార్, పాతబస్తీ అంతా కైట్స్, సౌండ్స్తో సందడిగా మారింది. మరో వైపు నైట్ కైట్ ఫెస్టివల్ సందర్భంగా ఎలాంటి అవాంఛీనయ ఘటనలు చోటు చేసుకుండా పోలీసులు భారీగా బలగాలను మోహరించారు.

# సంక్రాంతి వేడుకలలో మోడీ

- సంప్రదాయ పంచె కట్టులో వచ్చిన ప్రధాని
- ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్కు పొంగల్ నిదర్శనం అంటూ ప్రకటన
- కట్టెల పొయ్యిపై పాయసం తయారు
- అందరి జీవితాల్లో ఆనందం, శ్రేయస్సు, సంతృప్తి ప్రవహించాలని కోరుతూ ట్వీట్లు



ఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇక, పలు రాష్ట్రాల్లో కూడా సంక్రాంతిని ప్రజలు వేడుకగా జరుపుకుంటున్నాయి. కాగా, ప్రధాని నరేంద్ర మోదీ పండుగ వేళ మరోసారి తన మార్క్ చూపిస్తూ సాంప్రదాయ పద్ధతిలో పంచెకట్టారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

కాగా, ప్రధాని మోదీ సంక్రాంతి సంబురాల్లో పాల్గొన్నారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి ఎల్ మురుగన్ నివాసంలో జరిగిన వేడుకలకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాంప్రదాయ పద్ధతిలో మోదీ పంచె కట్టారు. అలాగే, పండుగ సందర్భంగా కట్టెల పొయ్యిపై పాయసం వండారు. . తెల్ల లుంగి, నల్ల కోటును ధరించిన మోదీ దేశ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ సందర్భంగా కట్టెల పొయ్యిపై పాయసం వండారు. గోమాతకు సారె సమర్పించి పూజ చేశారు.

ఈ సందర్భంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ యొక్క భావోద్వేగాన్నిపొంగల్ పండుగ వర్ణిస్తుందని ప్రధాని మోదీ చెప్పారు. తన సొంత బంధువులతో కలిసి పొంగల్ను జరుపుకుంటున్నట్లు తాను భావిస్తున్నట్లు అన్నారు.. అందరి జీవితాల్లో ఆనందం, శ్రేయస్సు, సంతృాఎప్తి ప్రవహించాలని కోరుకుంటున్నట్లుగా తెలిపారు.

ప్రధాని మోదీ మకర సంక్రాంతి, బిహు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. దేశం నిన్న లోహ్రీ పండుగను జరుపుకుంది. కొంతమంది ఈ రోజు మకర సంక్రాంతిని జరుపుకుంటున్నారు. ఇంకొందరు రేపు జరుపుకుంటారు, మాఘ బిహు కూడా వస్తోంది, ఈ పండుగల సందర్భంగా దేశప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు మోదీ.

అనంతరం గోమాతకు సారె సమర్పించి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు పాల్గొన్నారు. ఇక, దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది.

# తీరుమారకుంటే దాడులే

- దాడి తప్ప మాకు మరో మార్గం లేదు
- హౌతీలపై దాడులను సమర్థించుకున్న బ్రిటన్
- ఎర్ర సముద్రంలో నౌకలపై దాడులు ఆపాలని సూచన
- లేదంటే రెబల్స్ మరిన్ని కఠిన చర్యలు
- బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ కామెరూన్



బ్రిటన్: ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలపై దాడుల విషయంలో హౌతీలపై సైనిక చర్య తప్ప తమకు మరో మార్గం లేదని బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ కామెరూన్ పేర్కొన్నారు. అమెరికాతో కలిసి దాడులు చేయడానికి ముందు.. హౌతీలను పలు మార్లు హెచ్చరించామని తెలిపారు. కీలకమైన జల రవాణా మార్గాన్ని హౌతీలు అడ్డుకుంటే.. యూకేలో నిత్యావసరాల ధరలు పెరిగిపోతాయన్నారు. స్వేచ్ఛాయుత సముద్రయానాన్ని రక్షించేందుకు తాము అమెరికాతో కలిసి దాడుల్లో పాల్గొన్నట్లు వివరించారు.భవిష్యత్తులో హౌతీలు తీరు మార్చుకోకుండా దాడులు కొనసాగిస్తే.. బ్రిటన్ దళాలు మరోసారి యెమెన్పై దాడి చేయడానికి వెనుకాడవు. మా మిత్ర దేశాలతో చర్చలు జరుపుతున్నాం. మేం చెప్పిన మాటలను చేతల్లో కూడా చూపిస్తాం. హమాస్కు మద్దతుగా దాడులు చేస్తున్నామంటూ హౌతీలు చెప్పటం సరికాదు. ప్రపంచ దేశాలకు చెందిన అన్ని నౌకలపై వారు దాడులు చేస్తున్నారు. భవిష్యత్తులో కూడా మా సంకీర్ణ దళాల కార్యాచరణ ఇలాగే కొనసాగుతుంది. ఇరాన్ సాయంతో పెంచుకున్న హౌతీల సామర్థ్యాలను ధ్వంసం చేస్తాం అని కామెరూన్ హెచ్చరించారు.

బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అంతర్గతంగా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. హౌతీలపై దాడుల విషయంలో ప్రభుత్వం పార్లమెంట్కు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని ప్రతిపక్షాలు విమర్శించాయి. ఈ దాడులపై సునాక్ సోమవారం ఎంపీల ఎదుట ప్రకటన చేయనున్నారు. ప్రపంచం చాలా అస్థిరతలో ఉందన్నారు. దాడులు చేయకుండా చూస్తూ ఊరుకొని.. ఆ తర్వాత పరిణామాలను ఎదుర్కొనే స్థితిలో బ్రిటన్ లేదన్నారు.

మరోవైపు శనివారం అమెరికా దళాలు చేసిన దాడులు తమపై ఏమాత్రం ప్రభావం చూపలేదని హౌతీల ప్రతినిధి వెల్లడించారు.

# భారత్ జోడో న్యాయ్ యాత్రకు రాహుల్ శ్రీకారం

- యాత్రను ప్రారంభించిన అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే
- మణిపుర్ నుంచి ముంబయి వరకు 6,713 కిలోమీటర్లు యాత్ర



మణిపూర్ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ 'భారత్ జోడో న్యాయ్' యాత్రకు శ్రీకారం చుట్టారు. తీవ్ర అలర్లు చెలరేగిన మణిపూర్ నుంచి యాత్రను మొదలుపెట్టారు. గత ఏడాది కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో పేరుతో సుమారు 4వేల కిలోమీటర్లు నడిచిన రాహుల్, ఈసారి మణిపూర్ నుంచి ముంబయి వరకు సుమారు 6 వేల 713 కిలోమీటర్లు యాత్ర చేపట్టారు. తౌబాల్ జిల్లాలోని ఓ ప్రైవేటు మైదానంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనేతలు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర హైబ్రిడ్ పద్ధతిలో చాలా వరకు బస్సులో, కొంతమేర పాదయాత్ర ద్వారా కొనసాగనుంది. ధరల పెరుగుదల, నిరుద్యోగం, సామాజిక న్యాయం వంటి అనేకాంశాలను ఈ యాత్రద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లనుంది కాంగ్రెస్. కన్యాకుమారి నుంచి జమ్మూకశ్మీర్ వరకు చేపట్టిన 'భారత్ జోడో' యాత్ర మాదిరిగానే ఇదికూడా ప్రయోజనం కలిగిస్తుందని కాంగ్రెస్ వర్గాలు ఆశపెట్టుకున్నాయి.

మొత్తం 15 రాష్ట్రాల్లోని 100 లోక్ సభ నియోజకవర్గాల్లో సాగే భారత్ జోడో న్యాయ్ యాత్ర బస్సు, కాలినడకన కొనసాగనుంది. మొత్తం 67 రోజుల్లో 110 జిల్లాలు, 337 శాసనసభ నియోజకవర్గాల్లో 6 వేల 713 కిలోమీటర్లు సాగనుంది. మార్చి 20 లేదా 21 తేదీల్లో ముంబయిలో రాహుల్ గాంధీ యాత్రను ముగిస్తారు. యాత్రలో ఎక్కువ భాగం (1,074 కి.మీ.) ఉత్తర్రప్రదేశ్లోనే 11 రోజులపాటు జరగనుంది. యాత్ర ఎందుకంటే?

పార్లమెంటులో ప్రజా సంబంధిత అంశాలను లేవనెత్తేందుకు ప్రయత్నిస్తే ప్రభుత్వం అవకాశమివ్వకపోవడం వల్ల నేరుగా ప్రజల్లోకి వెళ్లి వివరించడానికి ఈ యాత్ర చేపట్టినట్లు కాంగ్రెస్ పార్టీ తెలిపింది. ఇది సైద్ధాంతిక యాత్రే గానీ ఎన్నికల కోసం ఉద్దేశించినది కాదని చెబుతున్నా, ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో ఉత్తరాదిలో ఎదురైన ఓటమి నేపథ్యంలో పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకే దీనిని చేపట్టినట్లు స్పష్టంగా అర్థమవుతోంది. పదేళ్ల 'అన్యాయ కాలం'పై గళమెత్తడానికంటూ 'న్యాయ గీతం'ను పార్టీ విడుదల చేసింది. 'భరించకండి, భయపడకండి'(సహో మత్, డరో మత్) అనే అర్థంతో అది కొనసాగుతుంది. వీలైనచోట యాత్రలో చేరాలని ఇండియా కూటమి పక్షాలను కాంగ్రెస్ ఆహ్వానించింది. సమావేశాల్లో పాల్గొనడమే కాకుండా ప్రతిరోజూ రెండువిడతలుగా పౌరసమాజ ప్రతినిధులతో, సంఘాలతో రాహుల్ భేటీ కానున్నారు.

## రాజా సింగ్‌కు బెదిరింపు ఫోన్ కాల్: దమ్ముంటే రా అంటూ సవాల్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్కు బెదిరింపు కాల్ వచ్చింది. గుర్తు తెలియని నెంబర్ నుంచి ఫోన్ చేసిన దుండగులు.. శ్రీరామ నవమి సందర్భంగా శోభాయాత్ర చేపడితే చంపేస్తామంటూ ఆయన్ను బెదిరించారు. దీంతో రాజా సింగ్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఫోన్ ఎవరు చేశారనే విషయంపై దర్యాప్తు చేపట్టారు. ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి సందర్భంగా రాజా సింగ్ శోభాయాత్ర నిర్వహిస్తుంటారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు బెదిరింపు కాల్ రావడం గమనార్హం. గతంలో కూడా ఆయనకు ఇలాంటి బెదిరింపు కాల్స్ వచ్చాయి. కాగా, చంపేస్తామంటూ ఎమ్మెల్యేకు బెదిరింపులు వచ్చాయి.

దీనిపై స్పందించిన రాజాసింగ్... 'ఫోన్లో కాదు దమ్ము ఉంటే నేరుగా రావాలని' సవాళ్లు విసిరారు. 7199942827, 4223532270 నెంబర్స్ నుంచి తనకు బెదిరింపు కాల్స్ వచ్చాయని రాజా సింగ్ తెలిపారు. అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట నేపథ్యంలో రాజసింగ్కు తాజాగా బెదిరింపులు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది ఇలావుండగా, కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యే రాజా సింగ్ అప్పటి రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్కి లేఖ రాశారు.

తనను చంపుతామంటూ బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇప్పటి వరకు తనకు ఏ ఏ నెంబర్ల నుంచి కాల్స్ వచ్చాయో.. ఆ జాబితాను డీజీపీకి రాసిన లేఖలో వివరించారు. తనను చంపుతామంటూ పాకిస్థాన్ నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా కూడా వెల్లడించారు రాజా సింగ్.



# దాడులు సహించం

● తెలంగాణలో కాంగ్రెస్ హత్య రాజకీయాలు చెల్లవు ● ప్రతి ఒక్క కార్యకర్తకు, కార్యకర్తల కుటుంబానికి పార్టీ మొత్తం అండగా నిలుస్తుంది ● రాజకీయ హింస సంస్కృతిని ప్రోత్సహిస్తే ప్రజలు తిరగబడతారు ● కొల్లాపూర్‌లో కాంగ్రెస్ నాయకుల చేతిలో హత్యకు గురైన పార్టీ కార్యకర్త రిటైర్డ్ ఆర్మీ జవాన్ మల్లేష్ ● మల్లేష్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ● పార్టీ తరఫున ఐదు లక్షల ఆర్థిక సాయం అందజేత ● బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా రాజకీయ కక్షలు, హత్య రాజకీయాలు ప్రారంభమైనయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ కార్యకర్తల పైన దాడులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించిన కేటీఆర్, ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ మొత్తం అండగా ఉంటుందని తెలిపారు. ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లి గ్రామంలో డిసెంబర్ 29న, కాంగ్రెస్ నాయకుల చేతుల్లో దారుణ హత్యకు గురైన బిఆర్ఎస్ కార్యకర్త రిటైర్డ్ ఆర్మీ జవాన్ చిక్కేపల్లి మల్లేష్ కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ నాయకులు, మాజీమంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు , తదితరులతో కలిసి పరామర్శించారు. వీరంతా మల్లేష్ కుటుంబానికి భరోసా ఇచ్చారు. మల్లేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, మల్లేష్ భార్య పిల్లలు, కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యాన్ని ఇచ్చారు. మల్లేష్ పిల్లల పూర్తి బాధ్యతను పార్టీ తీసుకుంటుందని తెలిపిన కేటీఆర్, వారికి పార్టీ తరవున ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. రిటైర్డ్ ఆర్మీ జవాన్ మల్లేష్ అహర్నిశలు పార్టీ గెలువు కోసం పనిచేశారన్నారు. బిఆర్ఎస్ ఒక నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎప్పుడు రాజకీయ హత్యలు జరగలేవన్న కేటీఆర్, కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎప్పుడు లేని విధంగా రాజకీయ ప్రత్యర్థులు, రాజకీయ కక్షతో మల్లేష్ ను హత్య చేయడం జరిగిందన్నారు. రాజకీయాల్లో గెలువు ఓటములు సహజమని, కానీ ఈ విధంగా హత్యలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ రకమైన హత్యలు, హింసా సంస్కృతి మంచిది కాదని స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావుకి విజ్ఞప్తి చేశారు. మేము గతంలో పదేళ్లు ప్రభుత్వంలో ఉన్నా, 10 ఏళ్లలో ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త మీద గాని, కాంగ్రెస్ నాయకుల మీద దాడులకు తెగబడలేదని, ఇట్లాంటి సంస్కృతిని ప్రోత్సహించలేదన్నారు. తాము కూడా కాంగ్రెస్ పార్టీ మాదిరే, ఈ దురదృష్ట సంస్కృతిని ప్రోత్సహించి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో ఆలోచించాలని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వంలో ఎవరు ఉన్నా ఇలాంటి దుర్మార్గమైన నేరానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మల్లేష్ కుటుంబానికి న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతో మల్లేష్ ను హత్య చేసి దానికి భూ తగాదాల అంశాన్ని జోడించే ప్రయత్నాన్ని చేస్తున్నారని ఆరోపించారు. ఈ అంశంలో ప్రభుత్వం పక్షపాతం లేకుండా విచారణ జరిపించాలని, నేరస్తులకు సంబంధించిన కాల్ రికార్డుల వంటి కీలకమైన వివరాలన్నింటిని ప్రజల ముందు ఉంచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో డీజీపీ స్వయంగా చొరవ తీసుకొని నిష్పాక్షికంగా విచారణ చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై ఈగ వాలిన పార్టీ మొత్తం తరలివస్తుందని, ప్రతి ఒక్క కార్యకర్తకు వారి కుటుంబాలకు అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తల పైన దాడులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రారంభమైన ఈ హత్య రాజకీయాలను, రాజకీయ హింస సంస్కృతిని మీడియా ప్రజల ముందు ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి హత్య రాజకీయాలకు పాల్పడితే ప్రజలు తిరగబడతారని విషయం కాంగ్రెస్ పార్టీ గుర్తుంచుకోవాలన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

● తెలంగాణ సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకం ● టీజేఎస్ చీఫ్ ప్రొఫెసర్ కోదండరాం ● ఉద్యమకారుల ఆత్మగౌరవం నిలపాలి ● మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ ● ఉద్యమకారులకు 10 లక్షల జీవిత బీమా కల్పించాలి ● ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ● తెలంగాణ మహాసభ నుండి జనసభ ఐక్యవేదిక విద్యావంతులు వేదిక, టీజేఏసీ, యునైటెడ్ ఫ్రంట్ ● తెలంగాణ రచయితల వేదికలో పనిచేసిన వారికి న్యాయం చేయాలి ● టీజేఏసీ నేత కోలా జనార్ధన్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని టీజేఎస్ చీఫ్ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఈసీఐఎల్ లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అన్ని వర్గాల ప్రజలు పోరాడితేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఉద్యమకారులుగా చెప్పుకునే గత ప్రభుత్వం ఉద్యమకారులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. భారత రాష్ట్ర సమితిని ఓడించేందుకు తాము కాంగ్రెస్ పార్టీతో కలిసి నడుస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన సంస్థలతో మాట్లాడి ఉద్యమకారులకు న్యాయం జరగడానికి ప్రభుత్వంతో చర్చలు జరువుతానన్నారు. ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు ఎఫ్ ఐ ఆర్ నమోదయి ఉండి లేదా జైలు శిక్ష అనుభవిస్తే వాటి వివరాల ఆధారంగా ప్రస్తుతం ప్రభుత్వం 250 చదరవు గజాల స్థలాన్ని ఇస్తుందన్నారు. కేసులు లేని వారికి ఆయా సంస్థల లలో పనిచేసిన వారి నాయకత్వంలో ఓ కమిటీ వేసి ఆ కమిటీ ద్వారా కేసులు లేని ఉద్యమకారులకు న్యాయం చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ మాట్లాడుతూ మల్లి విడత తెలంగాణ ఉద్యమం ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో జరిగిందని ఆ సమయంలో ప్రధాన రాజకీయ పార్టీలు టీజేఏసీ లో ఉన్నాయని గుర్తు చేశారు. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉద్యమకారునికి న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీతో స్నేహభావంతో ఉన్న ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఆత్మగౌరవం సంక్షేమం కోసం న్యాయం జరగాలన్న సదుద్దేశంతో తాము 2017లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారుల ఆకాంక్షల కోసం పోరాటం చేస్తున్నామని తెలిపారు 33 జిల్లాల్లో కమిటీలు కూడా వేశామన్నారు. ఉద్యమకారులకు కేవలం 250 గజాల స్థలమే కాదని తెలంగాణ తొలి మలి విడత ఉద్యమకారులను గుర్తించడం కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు ఉద్యమకారుల సంక్షేమ బోర్డుని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులను తెలంగాణ స్వరాష్ట్ర సాధకులుగా గుర్తించి 10 లక్షల ఆరోగ్య కార్డు, భీమ, బస్ పాస్, ట్రైన్ వసతిని కల్పించాలని కోరారు. విద్యార్థి ఉద్యమకారులకు ఉద్యోగాల్లో కోటా కేటాయించాలని నిరుద్యోగ ఉద్యమకారులకు 50 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కోరారు ఉద్యమ నాయకుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు జర్నలిస్టు ఉద్యమకారులందరికీ జర్నలిస్టు కాలనీ లు ఏర్పాటు చేసి గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. టీజేఏసీ నాయకులు కోలా జనార్ధన్ మాట్లాడుతూ మలి విడత తెలంగాణ ఉద్యమం తెలంగాణ మహాసభ నుండి మొదలు తెలంగాణ జనసభ, తెలంగాణ ఐక్యవేదిక, తెలంగాణ విద్యావంతులు వేదిక, టీజేఏసీ, యునైటెడ్ ఫ్రంట్, తెలంగాణ రచయితల వేదిక లో పనిచేసిన వారికి న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వ హాయంలో తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రొఫెసర్ కోదండరామ్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఉద్యమకారులకు 250 చదరవు గజాల స్థలాన్ని ఇస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో ఉద్యమకారులు అందరికీ న్యాయం న్యాయం చేసేందుకు ప్రొఫెసర్ కోదండరాం ప్రభుత్వంతో మాట్లాడి సానుకూల వాతావరణ పరిస్థితుల్లో న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి, కోశాధికారి సుదర్శన్, ఆర్టీసీ జేఏసీ నాయకులు లాలయ్య, కార్మిక సంఘం అధ్యక్షులు రాములు, నాయకులు నల్ల రాధాకృష్ణ, ఎం సత్యం గౌడ్, కృష్ణ, కుమారస్వామి, అశోక్ రెడ్డి, విద్య వెంకట్, గడ్డం ఏబేల్ ఆంజనేయులు, శ్రావణ్, గగన్, రాంబాబు, చారి, నరసింహారెడ్డి, అనంతలక్ష్మి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఎమ్మెల్యేల కొనుగోలుకు ప్రయత్నాలు

● బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు ● కాంగ్రెస్ సర్కారు కూలిపోయే అవకాశం ఉందన్న బీజేపీ ఎంపీ ● కేసీఆర్‌కు ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని వెల్లడి ● ఎమ్మెల్యేల కొనుగోలుకు ప్రయత్నిస్తున్నారని వ్యాఖ్య ● మాజీ సీఎం కదలికలపై కన్నేసి ఉంచాలంటూ కాంగ్రెస్ నేతలకు సూచన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయే అవకాశం ఉందంటూ బీజేపీ ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల కొనుగోలుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ఏదైనా జరగొచ్చని హెచ్చరించారు. మాజీ సీఎం కేసీఆర్ కు ప్రజాస్వామ్యంపై నమ్మకంలేదని, కుట్రలకు ఆయనే కేరాఫ్ అడ్రస్ అని ఆరోపించారు. ఎమ్మెల్యేలను కొని ప్రభుత్వాన్ని కూల్చేసే అవకాశం ఉందని తెలిపారు. పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కేసీఆర్ తో టచ్ లో ఉన్నారని బండి సంజయ్ చెప్పారు. జాగ్రత్తగా ఉండాలని, మాజీ సీఎం కదలికలపై ఓ కన్నేసి ఉంచాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేతలకు ఆయన హితవు పలికారు. రాష్ట్రంలో మనం మనం తర్వాత కొట్లాడుదాం ముందు బీఆర్ఎస్ ను బొందపెడదామని కాంగ్రెస్ కు బండి సంజయ్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నా రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా తెలంగాణలో మెజారిటీ ఎంపీ స్థానాలను బీజేపీ గెల్చుకోవాలని ఆయన తెలిపారు. తెలంగాణలో ఐదేళ్ల పాటు సుస్థిర ప్రభుత్వం ఉండాలన్నదే బీజేపీ ఉద్దేశమని వివరించారు. ఎమ్మెల్యేలను లాగేసుకుని ప్రభుత్వాలను కూల్చే సంస్కృతి బీజేపీకి లేదని బండి సంజయ్ చెప్పారు. అయోధ్య రామ మందిర్ విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను బండి సంజయ్ తిప్పికొట్టారు. ధార్మిక కేంద్రాన్ని వివాదాస్పదం చేయొద్దని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు హితవు పలికారు. యాదాద్రిలో తన బొమ్మ చెక్కించుకున్నది, యాదాద్రిని వ్యాపార కేంద్రంగా చేసింది మాజీ సీఎం కేసీఆర్ అని విమర్శించారు. అయోధ్యలో మోదీ తన బొమ్మ చెక్కించుకోలేదని, రామ జన్మభూమి చుటుపక్కల భూములు కొనుగోలు చేయలేదని బండి సంజయ్ వివరించారు.

## హైదరాబాద్ మెట్రో ప్రయాణికులుకు శుభవార్త

### సంక్రాంతి పండుగ ఆఫర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: సంక్రాంతి పండుగ సంద్రభంగా మెట్రో అధికారులు హైద్రరాబాద్ ప్ర్యాణికుల్కు శుభ్వార్త్ చెప్పారు. మెట్రో ప్ర్యాణికుల్కు బంఫ్ర్ ఆఫ్ర్‌ను ప్ర్కించారు. సంక్రాంతి పండుగ కానుక్గా మూడు రోజుల్పాటు మెట్రోలో అప్రిమితంగా ప్ర్యాణించే అవ్కాశాన్ని క్ల్పించింది. సూప్ర్ సేవ్ర్ కార్డ్ ద్వారా 59 రూపాయ్ల రీఛార్జ్‌తో మెట్రోలో ఎక్క్డినుంచి ఎక్క్డికైనా అప్రిమితంగా ప్ర్యాణం చేయొచ్చు. సంక్రాంతి పండుగ సంద్ర్భంగా ఇప్పటికే భాగ్య్న్గ్రం బోసిపోయింది. ఉపాధి కోసం వ్చ్చిన వారంతా వారి గ్రామాల్కు వెళ్లిపోయారు. దీంతో హైదరాబాద్ నగరం నిర్మానుష్యంగా మారిపోయింది.

# బిజెపి వ్యాఖ్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం

● తక్షణమే ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలి ● టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు ● మల్లు రవి డిమాండ్ ● గత ప్రభుత్వ నిర్వాకం వల్లనే సమస్యలు పేరుకు పోయాయని ఆరోపణ ● రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన చేస్తున్నారని స్పష్టీకరణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: బీజేపీ నాయకులు ప్రభాకర్ సీఎం రేవంత్ రెడ్డి ని ఢిల్లీ సబ్ సర్వెంట్ అని మాట్లాడ్డం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, ఈ ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నాం అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు రవి అన్నారు. ప్రభాకర్ ఆ ప్రకటనను వెనక్కు తీసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తన స్వప్రయోజనాల కోసం వెళ్లడం లేదని ,రాష్ట్రంలో ఉన్న పెండింగ్ పనులను క్లియర్ చేసుకోవడానికి, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు తెచ్చుకోవడానికి కేంద్రానికి రాష్ట్రానికి మధ్య ఉన్న సంబంధాలు కొనసాగించడానికే వెళ్లారన్నారు. పదేళ్ల పాటు కేసీఆర్ రాష్ట్రంలో పనులు చేయక, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు తేకపోవడంతో ఈ సమస్యలు పేరుకు పోయాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రధాని మోడీ, హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, డిఫెన్స్ మంత్రి రాజనాథ్ సింగ్ , ఆర్థిక శాఖ మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి, కేంద్ర పరిశ్రమ ల శాఖ, కేంద్ర జల వనరుల శాఖ, యూపీపీఎస్సి చైర్మన్ లను కలిసి వారి నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, హక్కుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారన్నారు . రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నారు, ఇప్పటికే రెండు అమలులోకి వచ్చాయన్నారు. అలాంటి తరుణంలో కేంద్రంలో అడుకరంలో ఉన్న బీజేపీ నాయకులు సాగకరించాల్సింది పోయి అలా మాట్లాడ్డం విడ్డురంగా ఉందన్నారు. రాజకీయ లబ్ది కోసం ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదని డాక్టర్ మల్లు రవి హితవు పలికారు.

# కాంగ్రెస్ సర్కార్ కూలుతుందనడం అవివేకం

● బండి సంజయ్ వ్యాఖ్యలు అర్థరహితం ● మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం నాడు ఇక్కడ కౌంటర్ ఇచ్చారు. బండి సంజయ్ ఇంటర్మీడియట్ ఫెయిల్ అయ్యాడని తెలుసు కానీ, జ్యోతిష్య శాస్త్రం చదివాడని తెలియదంటూ పొన్నం సెటైర్లు వేశారు. కాంగ్రెస్ సర్కారు కూలుతుందని బండి సంజయ్ చెప్పడం అవివేకమన్నారు. గడిచిన ఐదేళ్లలో బండి సంజయ్ కరీంనగర్కు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అయోధ్య రామాలయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించడాన్ని నలుగురు పీఠాధిపతులు కూడా వ్యతిరేకిస్తున్నాంని చెప్పారు. ఆలయ ప్రాణ ప్రతిష్ఠ సాంప్రదాయ ప్రకారం చేయాలన్నారు. అయోధ్య రామమందిరంపై బీజేపీ మార్కెటింగ్ ఆపాలన్నారు. అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుట్రలు చేస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు బండి సంజయ్. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కేసీఆర్కు టచ్లో ఉన్నారని,కాంగ్రెస్ పార్టీలో కేసీఆర్ కోవర్టులున్నారని బండి సంజయ్ చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ అంటే కూల్చే పార్టీ అని,బీజేపీ అంటే నిర్మించే పార్టీ అని వ్యాఖ్యానించారు. తెలంగాణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని బండి సంజయ్ చెప్పారు.కాగా, పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై తాజాగా బండి సంజయ్ స్పందించారు.

### 550 ఏళ్ల సుదీర్ఘ పోరాటం

# జనవరి 22న సాకారం

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో: రాహుల్ గాంధీ పీఎం అయితే అవ్వనివ్వండని, అందులో తమకెలాంటి అభ్యంతరం లేదని, ఆయన్ను ఎందుకు అడ్డుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ న్యాయ యాత్ర కచ్చితంగా చేయాలని, వాళ్ళు గతంలో చేసిన తప్పులకు ముక్కు నేలకు రుద్దాలని ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ప్రధాని మోడీ గిరిజనుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నారని ఆయన చెప్పారు. కేంద్రం ఇప్పటికే 75 బలహీన ఆదివాసీ తెగలను గుర్తించిందని, ఈ తెగలు 18 రాష్ట్రాల్లో ఉన్నాయని, అందులో 22 వేల గ్రామాలు, 39 లక్షల ఆదివాసీ, గిరిజనులున్నారని ఆయన వెల్లడించారు. వారి సంక్షేమం కోసం మోడీ రూ.24 వేల కోట్ల ప్రాజెక్టుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. కాగా అందులో లక్ష మంది లబ్ధిదారులకు ఫస్ట్ ఇన్ స్టాల్ మెంట్‌ను సోమవారం అందించనున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. 9 మంత్రిత్వ శాఖల సమన్వయంతో గిరిజనుల సంక్షేమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో లబ్ధిదారులకు ఇంటి హక్కు పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. గిరిజన మహిళలకు కౌశల్ మహోత్సవ్ అనే కార్యక్రమం పేరిట ఉపాధి కల్పించనున్నట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ సర్కార్ గిరిజన మ్యూజియం కోసం రాష్ట్ర ప్రభుత్వం స్థలం కూడా కేటాయించలేదని విమర్శలు చేశారు. తెలంగాణలో భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, ఆసిఫాబాద్ జిల్లాలను అత్యంత వెనుకబడిన జిల్లాలుగా కేంద్రం గుర్తించినట్లు తెలిపారు. అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ట చేపట్టేది రాజకీయం కోసం కాదని, సోనియాగాంధీకి ఇప్పటికే ఆహ్వానం పంపించామని, ఆమె కావాలంటే వచ్చి ఇక్కడే కూర్చోవచ్చని కిషన్ రెడ్డి చురకలంటించారు. ఈ అంశంపై కూడా రాజకీయం చేయడం తగదన్నారు. ఇదిలాఉండగా సంక్రాంతి సందర్భంగా పీపుల్స్ ప్లాజా కైట్స్ ఫెస్టివల్ కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంవత్సరం భారతదేశానికి ఎంతో ప్రత్యేకమని చెప్పారు. 550 ఏళ్ల పాటు చేసిన పోరాటం జనవరి 22న సాకారమవుతోందని తెలిపారు. రాజకీయాలకతీతంగా అయోధ్య రామ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరగనుందన్నారు.

# చక్రబంధంలో బీఆర్ఎస్

### వరుసగా ఎదురు దెబ్బలు

● కోకాపేట పార్టీకి కేటాయించిన భూమిపై రాద్ధాంతం ● నిబంధనలు అతిక్రమించారని ● కోర్టు మెట్లు ఎక్కిన వైనం ● కారు చౌకగా భూమిని కొట్టేసారని వివాదం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ కు షాక్ల మీద షాక్ లు తగులుతున్నాయి. తాజాగా కోకాపేటలో బీఆర్ఎస్ పార్టీకి 11 ఎకరాలు కేటాయింపు పై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం కోకాపేట్ గ్రామంలోని నం. 239, 240 లో భారత రాష్ట్ర సమితికి 11 ఎకరాల భూమి కేటాయించారు. ఈ ప్రక్రియలో పారదర్శకత, న్యాయబద్ధత లేదని లాయర్ వెంకటరామి రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ప్రామాణిక టెండర్ ప్రక్రియను అనుసరించకుండా, భూకేటాయింపుకు సంబంధించిన ప్రక్రియలను బహిరంగంగా వెల్లడించకుండా కేటాయింపులు జరిగాయని పిటిషన్ లో పేర్కొన్నారు. అక్కడ భూమి ధర ఎకరాకు రూ.50 కోట్లకు పైగా ఉందన్నారు. కానీ రూ.3 కోట్ల 41 లక్షల 25 వేలకు మాత్రమే బీఆర్ఎస్ కు భూమి కేటాయించారని చెప్పారు. ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ కూడా హైకోర్టులో ఇదే విధమైన పిటీషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. కేసు తీర్పు పెండింగ్లో ఉంది. కొద్ది రోజుల క్రితం బీఆర్ఎస్ భవన్ కు రెవెన్యూ శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు. పార్టీ ఆఫీస్ లో వాణిజ్య కార్యకలాపాలు చేస్తున్నారని,వెంటనే వాటినీ నిలిపివేయాలని కోరింది. బీఆర్ఎస్ ఆఫీస్ లో ఓ న్యూస్ ఛానెల్ కొనసాగుతోన్న విషయం తెలిసిందే. మరోవైపు బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పై కూడా విచారణ జరపాలని డిమాండ్ ఉంది. అలాగే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కూడా కేసులు నమోదయ్యాయి. దీంతో ఆ పార్టీకి అధికారం కోల్పోయిన తర్వాత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి.

# కాంగ్రెస్‌లో పదవుల పండుగ

● తొలి విడతలో వారికి అవకాశం ● అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నేతల్లో జోష్ ● నామినేటెడ్ పదవుల భర్తీపై దృష్టి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నేతల్లో జోష్ కనిపిస్తోంది. నాయకులను నామినేటెడ్ పోస్టులు ఊరిస్తున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పదవుల భర్తీపై దృష్టిపెట్టింది. పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి కష్టపడిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది. తొలి విడతగా పది మందికి అవకాశం కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ ఏర్పాట్లు చేస్తోంది. సంక్రాంతి పండుగ తర్వాత ఆయా పదవులు దక్కిన నేతల పేర్లను అధికారికంగా ప్రకటించనున్నట్లు సమాచారం.

తొలివిడతతో 10 నుంచి 15 మందికి అవకాశం

లోక్ సభ ఎన్నికల్లోపు నామినేటెడ్ పదవులు భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. పార్టీ కోసం కష్టపడిన వారికి అవకాశం ఇవ్వాలని హైకమాండ్ నిర్ణయించినట్టు పార్టీ వర్గాలు చెవ్తున్నాయి. తద్వారా లోక్ సభ ఎన్నికల్లో పార్టీ నేతలను ప్రోత్సహించినట్లు ఉంటుందని, ఐదేళ్ల పాటు పార్టీని పటిష్టంగా ఉంచేందుకు ఈ పదవులు ఉపయోగపడతాయని కాంగ్రెస్ భావిస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే 10 నుంచి 15 మందితో ఓ లిస్టును తయారు చేసినట్టు కాంగ్రెస్ కీలక నేత ఒకరు తెలిపారు.

సీఎం రేవంత్ సమీక్ష

నామినేటెడ్ పదవుల ఎంపికపై శుక్రవారం రాత్ర కీలక సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్ మున్షి తదితరులు ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పదవులకు సంబంధించి కసరత్తు చేసినట్టు చెప్పారు. కేసీ వేణుగోపాల్తో భేటీ సందర్భంగా ఆ లిస్టును సీఎం రేవంత్, దీపాదాస్ అందజేశారని తెలుస్తున్నది. ఆ లిస్టుపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీలతో చర్చించి ఫైనల్ చేస్తారని పార్టీ వర్గాలు చెవ్తున్నాయి.

పదవుల జాబితాలో తమ పేరు ఉందో లేదో తెలుసుకునేందుకు కొందరు నేతలు ప్రయత్నం ముమ్మరం చేశారు. ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవుల కోసం రాష్ట్ర సచివాలయం, గాంధీభవన్ చుట్టూ ఆశావహులు తిరుగుతున్నారు. సీఎం, మంత్రులకు విజ్ఞప్తులు చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 54 కార్పొరేషన్ల చైర్మన్లు, ఆరు ఎమ్మెల్సీలు, మరో ఆరు మంత్రి పదవులు భర్తీ చేయాల్సి ఉన్నది.

## ఈసీఐఎల్‌లో 1100 ఉద్యోగాలు నోటిఫికేషన్ విడుదల

● ఈ నెల 16తో ముగియనున్న దరఖాస్తు గడువు ● ఐటీఐ పూర్తిచేసిన అభ్యర్థులకు అవకాశం ● ఆన్ లైన్‌లో దరఖాస్తు ● ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తంగా 1100 జూనియర్ టెక్నీషియన్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపింది. ఐటీఐ పూర్తిచేసిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఎలక్ట్రానిక్స్, మెకానిక్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈసీఐఎల్ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. కాంట్రాక్ట్ ప్రాతిపదికన చేపట్టే ఈ నియామక ప్రక్రియకు ఈ నెల 16వ తేదీతో దరఖాస్తు ప్రక్రియ ముగియనుంది. తొలుత నాలుగు నెలల కాలానికి అభ్యర్థులను ఎంపిక చేసినా.. పనితీరు ఆధారంగా పొడిగింపు ఉంటుందని కంపెనీ వర్గాలు తెలిపాయి.

ఖాళీలు: ఎలక్ట్రానిక్స్ / మెకానిక్ – 275 పోస్టులు, ఎలక్ట్రీషియన్ – 275 పోస్టులు, ఫిట్టర్ – 550 పోస్టులు. అర్హతలు: అభ్యర్థులు ఎలక్ట్రానిక్స్, మెకానిక్, ఎలక్ట్రీషియన్ లేదా ఫిట్టర్ ట్రేడ్లో ఒక సంవత్సరం అప్రెంటిస్షిప్తో ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి. అప్రెంటిస్ షిప్ పూర్తయ్యాక ఎలక్ట్రానిక్ కాంట్రాక్ట్ తయారీలో కనీసం ఒక ఏడాది అనుభవం జనవరి 16, 2024 నాటికి అభ్యర్థుల వయసు 30 ఏళ్లకు మించకూడదు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల సడలింపు ఎంపిక ప్రక్రియ: దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేసి ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. ఇంటర్వ్యూలో అర్హత సాధించిన అభ్యర్థుల డాక్యుమెంట్ వెరిఫికేషన్ పూర్తిచేసి నియామకం చేపడతారు. ఎంపికైన అభ్యర్థులు నెలకు రూ.22,528 జీతం అందుకుంటారు.



# సంక్రాంతి అంటే సనాతన క్రాంతి

- 22 కోసం ప్రపంచం ఎదురుచూస్తోంది
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

సూర్య
విజయవాడ
సోమవారం
15 జనవరి 2024



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: దేశానికి ఈ సంవత్సరం ప్రత్యేకమైనదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. సంక్రాంతి అంటే సనాతన క్రాంతి అని, ఈ సనాతన క్రాంతిలోనే శ్రీ రాముడి ప్రతిష్ట జరగబోతుందని చెప్పారు. ఈ నెల 22 కోసం ప్రపంచం మొత్తం ఎదురుచూస్తోందని, అనేక ఏళ్ల పోరాటానికి ప్రతిఫలమే శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట అని ఆయన తెలిపారు. సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా మైదానంలో నిర్వహించిన కైట్ ఫెస్టివల్‌లో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. కిషన్ రెడ్డితోపాటు బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, చింతల రామ్‌చంద్రరెడ్డి పాల్గొన్నారు. మోదీ బొమ్మతో కూడిన గాలిపటాన్ని కిషన్ రెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానీకానికి కిషన్ రెడ్డి సంక్రాంతి, భోగి శుభాకాంక్షలు తెలిపారు. దేశ వ్యాప్తంగా రకరకాల వారు, వారి వారి సంప్రదాయాలకు అనుగుణంగా అత్యంత వైభవంగా సంక్రాంతి పండగ జరుపుకుంటారు. సంక్రాంతి కుటుంబ సమేతంగా జరుపుకునే పండగ. దేశానికి ఈ సంవత్సరం ప్రత్యేకం.

# భారీ పెట్టుబడులే టార్గెట్



- బహుళ జాతి సంస్థల లక్ష్యంగా దావోస్ పర్యటన
- వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో తెలంగాణ బలాబలాలు, ప్రాధాన్యతలను చాటి చెప్పే అవకాశం
- మూడు రోజుల పర్యటన
- 70 మందికి పైగా పారిశ్రామికవేత్తలను కలవనున్న ముఖ్యమంత్రి బృందం
- అంతర్జాతీయ స్థాయి కంపెనీల సీఈఓలతో భేటీ
- కీలక రంగాల్లో పెట్టుబడులపై సంతకాలు చేసే అవకాశం
- తెలంగాణ ఏర్పడిన తర్వాత వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి వెళ్తున్న బృందం
- తొలిసారి నేతృత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :ఈనెల 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం 54వ వార్షిక సమావేశంలో పాల్గొనడానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృఎత్వంలో తెలంగాణ అధికారిక బృఎందం వెళ్తున్నది.తెలంగాణకు భారీఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా దావొస్ పర్యటన లక్ష్యంగా పెట్టుకున్నారు.తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అనుకూలతలు, బలాబలాలు, ప్రాధాన్యతలను వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదిక ద్వారా చాటి చెప్పాలని సంకల్పించారు. వాస్తవానికి వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో పాల్గొనాల్సిందిగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన కొద్ది రోజుల్లోనే ఆహ్వానం అందింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రపంచ ఆర్థిక ఫోరం సమావేశానికి వెళ్తున్న రాష్ట్ర అధికారిక బృఎందానికి ముఖ్యమంత్రి నేతృఎత్వం వహించడం ఇదే తొలిసారి. ఈ బృఎందంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి తో పాటు ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి కూడా ఉన్నారు. విదేశీ, భారతీయ పారిశ్రామికవేత్తలను కలుసుకొని కొత్త ప్రభుత్వ విజన్ మరియు ప్రాధాన్యతలను వివరించడానికి వరల్డ్ ఎకనామిక్ ఫోరం అవకాశం ఇస్తుంది. ఐటీ రంగంలో అగ్రగామిగా, లైఫ్ సైన్సెస్ రంగానికి హబ్ గా ఉన్న తెలంగాణ బలాలను ప్రపంచానికి చాటి చెప్పి పెట్టుబడులను ఆకర్షించడానికి ఇది చక్కటి వేదిక అని అని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మూడు రోజుల దావోస్ పర్యటనలో మంత్రి మరియు ముఖ్యమంత్రి కలిసి దాదావు 70 మందికి పైగా పారిశ్రామిక దిగ్గజాలను కలవబోతున్నారు. సమావేశం కాబోతున్న వారిలో నొవర్తీస్, మెడ్ ట్రానిక్స్, ఆస్ట్రాజనిక, గూగుల్, యుబర్, మాస్టర్ కార్డ్, బేయర్, ఎల్డీసీ, యూపీఎల్ తదితర అంతర్జాతీయ కంపెనీల సీఈఓ లు, సీఎక్సఓ లు ఉన్నారు. భారత్ కు చెందిన టాటా, విప్రో, హెచ్ సీఎల్ టెక్, జేఎస్ డబ్లు, గోద్రెజ్, ఎయిర్ టెల్, బజాజ్ వంటి సంస్థల ప్రతినిధులతో భేటీ అవ్వడమే కాకుండా సిఐఐ, నాస్కం వంటి వ్యాపార ఛాంబర్స్ ప్రతినిధులతో సమావేశం అవుతారు. దావోస్ పర్యటన విజయవంతం కావడానికి ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదిలిపెట్టడం లేదని, ఫార్మా, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, డిఫెన్స్ మరియు ఏరోస్పేస్, ఆహార శుద్ధి, వునరుత్పాదక ఇంధనం వంటి రంగాల్లో పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు చేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. తొలిసారి దావోస్ పర్యటనలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక గౌరవం దక్కిందని, ఆయనను వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాంగ్రెస్ సెంటర్ లో మాట్లాడవలసిందిగా ఆహ్వానించారని వెల్లడించారు. అక్కడ జరగబోయే చర్చగోష్టిలో వురోగమిస్తున్న వైద్యరంగంపై అభిప్రాయాలను పంచుకుంటారని తెలిపారు. ఫుడ్ సిస్టమ్స్ అండ్ లోకల్ యాక్షన్ అనే అంశంపై జరగనున్న అత్యున్నత స్థాయి సదస్సులో పాల్గొని అగ్రి – ఎకానమీ పై వాతావరణ మార్పుల ప్రభావం మరియు రైతుల జీవనోపాధిని పరిరక్షించడానికి వాతావరణం ప్రకారం సాగే వ్యవసాయాన్ని ప్రోత్సహించే చర్యలపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఏఐ పరిశ్రమ వర్గాలు ఏర్పాటు చేస్తున్న చర్చా వేదికలో డెవలపింగ్ స్కిల్స్ ఫర్ ఏఐ అనే అంశంపై తాను మాట్లాడడమే కాకుండా టెక్ కంపెనీలు, వర్తక సంస్థలు, ప్రవాసీ భారతీయ పారిశ్రామికవేత్తలను కూడా కలుసుకుంటానని చెప్పారు. ఈ పర్యటనలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం అధ్యక్షుడు బ్రెండే బోర్జ్ తో సమావేశం అవుతామని ప్రకటించారు. తెలంగాణతో వరల్డ్ ఎకనామిక్ ఫోరంకు బలమైన వ్యవస్థీకృఎత సంబంధాలు ఉన్నాయని, హెల్త్ కేర్ మరియు లైఫ్ సైన్సెస్ రంగంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి సంబంధించిన సెంటర్ ఫర్ 4త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ (సీ4ఐఆర్) సదస్సు హైదరాబాదులో జరగబోతున్న విషయాన్ని గుర్తు చేశారు. వ్యవసాయం మరియు ఆహార శుద్ధి రంగాల్లో సాంకేతిక ఉపక్రమణలకు ఆ సంస్థ క్రియాశీలకంగా మద్దతిస్తోందని పేర్కొన్నారు.

# జనంలోకి కేసీఆర్

- వచ్చే నెల 17న కేసీర్ బర్త్ డే
- ఆ రోజు నుంచి తెలంగాణ భవన్‌లో నేతలకు అందుబాటులో



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇక జనంలోకి రానున్నారు. తుంటి ఎముక శస్త్ర చికిత్స జరిగిన సంగతి తెలిసిందే. మరో 3 వారాల్లో పూర్తిగా కోలుకుంటారని వైద్యులు చెప్పారు. పార్టీని మరింత పటిష్టం చేసే పనిలో ఉన్నారు. వచ్చేనెల 17వ తేదీన కేసీఆర్ వుట్టిన రోజు. ఆ రోజు నుంచి పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌కు ప్రతీ రోజు వస్తారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ముఖ్య నేతలు, శ్రేణులను కలుస్తారని సమాచారం. వచ్చేనెల 17వ తేదీన కేసీఆర్ () బర్త్ డే. అప్పటివరకు కేసీఆర్ మునుపటిలా ఫిట్‌గా ఉంటారు. ఆ రోజు నిత్యం తెలంగాణ భవన్‌కు వస్తారని తెలిసింది. లోక్ సభ ఎన్నికలు, సమస్యలపై చర్చిస్తారని సమాచారం. స్థానిక సమస్యలను నేతలు కేసీఆర్‌కు వివరించే అవకాశం ఉంది. లోక్ సభ సన్నాహక సమావేశాలను వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 3వ తేదీ నుంచి నిర్వహిస్తున్నారు. సమావేశాలకు సంబంధించి ఫోన్‌లో సలహాలు, సూచనలు ఇస్తున్నారు కేసీఆర్. 22వ తేదీన సమావేశాలు ముగుస్తాయి. అప్పటి లోవు తెలంగాణ భవన్‌కు కేసీఆర్ వస్తారు. లోక్ సభ అభ్యర్థులను ఎంపిక చేస్తారు. లోక్ సభ ఎన్నికల తర్వాత అసెంబ్లీ ఎన్నికల సన్నాహక సమావేశాలను ఇదేవిధంగా నిర్వహిస్తారు. ఫిబ్రవరి 20 తర్వాత నియోజకవర్గ పర్యటనలకు వెళతారని తెలిసింది. గజ్వేల్‌లో తొలి పర్యటన ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరంగల్‌లో సభ నిర్వహిస్తామని ప్రకటించారు. వివిధ కారణాలతో వీలు కాలేదు. లోక్ సభ ఎన్నికలకు షెడ్యూల్ వచ్చే లోవు సభ నిర్వహించాలని కేసీఆర్ భావిస్తున్నారని సమాచారం. కాంగ్రెస్, బీజేపీ లక్ష్యంగా సభ జరగనుంది. లోక్ సభ ఎన్నికల్లో సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ అనుకుంటుంది. మెజార్టీ సీట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పులు జరగొద్దని ఆచి తూచి అడుగులు వేస్తుంది. లోక్ సభ ఎన్నికల్లో అయినా బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందో కలిసి చూడాలి మరి

## 20 ఏళ్ల క్రితం నాటి పిక్ షేర్ చేసిన కేటీఆర్




తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: రెండు, మూడు సంవత్సరాల్లో మనుషుల్లో చాలా మార్పులు వస్తుంటాయి. 10, 20 ఏళ్లలో అయితే గుర్తుపట్టడం కష్టం. కొందరు లావు అవుతారు. మరికొందరు స్లిమ్, స్మార్ట్‌గా తయారవుతారు. 20 ఏళ్ల క్రితం నాటి ఫొటోను ఎక్స్‌లో ట్వీట్ షేర్ చేశారు మాజీ మంత్రి కేటీఆర్ ఇలా ఉన్నాను.. సమయం గడచిపోతుంది అని రాసుకొచ్చారు.ఉద్యమం పీక్ స్టేజీలో ఉన్న సమయంలో తెలంగాణకు వచ్చారు కేటీఆం. అప్పటి వరకు అమెరికాలో టాప్ కంపెనీలో జాబ్ చేస్తున్నారు. హైయర్ ఎడ్యుకేషన్ అక్కడే సాగింది. పాత ఫొటోలో కేటీఆర్‌కు 27 ఏళ్ల వయస్సు ఉంటాయి. ఆ ఫొటోలో వాయలెట్ కలర్ షర్ట్, టై ఉంది. దాని మీద బ్లేజర్ వేసుకొని చక్కగా కనిపించారు. నవ యువకుడిగా కనిపించారు.అప్పటి ఫొటో– ఇప్పటి కేటీఆర్ ఫొటో చూస్తే తేడా స్పష్టంగా కనిపిస్తుంది. అప్పుడు నునుగు మీసాలతో ఉన్నారు. ఇప్పుడు పరిణితి చెందిన రాజకీయ నేతలా కనిపిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరసగా నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. గత ప్రభుత్వ హయాంలో కీలకమైన ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖ బాధ్యతలను నిర్వహించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియాలో కేటీఆర్ యాక్టివ్‌గా ఉంటారు. తనకు సంబంధించి, లేదంటే ఇతర అంశాలను పోస్ట్ చేస్తుంటారు. అధికారంలో ఉన్న సమయంలో ఏదైనా సమస్య ట్వీట్ చేస్తే చాలు క్షణాల్లో తీర్చేవారు.

# సర్పంచ్‌ల సమస్యలపై ముఖ్యమంత్రి పాజిటివ్ దృక్పథం

- త్వరలో ఉన్నత స్థాయి సమీక్ష
- పలు తాజా డిమాండ్లపై లోతుగా చర్చ
- ఎజెండాగా మారనున్న పదవీకాలం పొడిగింపు, పెండింగ్ పనుల కొనసాగింపు, నిధుల విడుదల వంటి పలు అంశాలు
- ఇప్పటికే హామీనిచ్చిన సీఎం
- విదేశీ పర్యటన నుంచి రాగానే నిర్ణయం ప్రకటించే ఛాన్స్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: త్వరలో సర్పంచ్ల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో పెండింగ్ లో ఉన్న వారి సమస్యలు సైతం తెరమీదకు వస్తున్నాయి. గత ఐదు నుంచి పది సంవత్సరాలలో సర్పంచ్ లు సమస్యలపై పెద్దగా పాలకులు దృఎష్టి సారించిన సందర్భాలు చాలా అరుదు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం మారడం, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించడంతో సమస్యలు పరిష్కారం అవుతాయి అనే ఆశలు మళ్లీ చిగురించాయి. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల సంఘం ముఖ్యమంత్రిని రెండుసార్లు కలిసి తమ సమస్యలను సీఎం దృఎష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ముఖ్యమంత్రి కూడా దీనికి సంబంధించి సానుకూలంగా స్పందించడమే కాకుండా తగిన పరిష్కారం దిశగా చర్యలు తీసుకునే అవకాశాలు సుస్పష్టం. సర్పంచ్ల సమస్యలకు సంబంధించి ఇప్పటికే తగిన చర్యల కోసం పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ని రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కూడా ప్రాథమికంగా సీఎం చర్చించడం జరిగింది. ముఖ్యమంత్రి విదేశీ పర్యటన అనంతరం మరోసారి సర్పంచ్ల సమస్యలపై దృఎష్టి సారించనున్నారు. ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ గ్రామాల అభివృఎద్ధి కోసం తాము పాట పడుతున్నామని, వాటిని పరిష్కరిస్తే సర్పంచ్ గా తమకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని వారు పేర్కొంటున్నారు. ముఖ్యంగా గత కొన్ని నెలలుగా పెండింగ్లో ఉన్న క్రీడా ప్రాంగణం, స్మశాన వాటికలు, రైతు వేదికల, నూతన గ్రామపంచాయతీల భవనాలను నిర్మించిన వాటికి నిధులు త్వరగా విడుదల చేయాలని వారు కోరుతున్నారు. అదేవిధంగా గత కొన్ని నెలలుగా గ్రామపంచాయతీలలో పెండింగ్ లో ఉన్న ఎస్ ఎఫ్ సి నిధులను మంజూరు చేయాల్సి ఉంది. గత ప్రభుత్వం మంజూరు చేసిన సిసి రోడ్లు, బిటీ లింక్ రోడ్లు వూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి దృఎష్టికి తెచ్చారు. జనవరి 31వ తేదీ కి సర్పంచ్ల పదవీకాలం పూర్తి అవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే వరకు గౌరవప్రదంగా సర్పంచ్ పదవిలో కొనసాగేందుకు అవకాశం ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఒకవేళ స్పెషల్ ఆఫీసర్ ను పెట్టినప్పటికీ గౌరవంగా సర్పంచ్ గా కొనసాగేందుకు ఎన్నికలు జరిగేంతవరకు అధికారం ఇవ్వాలని కోరుతున్నారు. కరోనా సమయంలో జరిగిన ఆటంకాల వల్ల రెండు సంవత్సరాల పాటు అభివృఎద్ధి మందగించిన విషయాన్ని ముఖ్యమంత్రి దృఎష్టికి తేవడం జరిగింది. అందువల్ల సర్పంచ్ల పదవీ కాలాన్ని కనీసం ఏడాది పాటు పొడిగించాలని కూడా వారు కోరుతున్నారు. వాస్తవానికి సర్పంచుల డిమాండ్లు అన్ని సహేతుకమే అనే అభిప్రాయం ముఖ్యమంత్రిలో కూడా ఉన్నది. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి కూడా సానుకూలంగా స్పందిస్తున్నారు. అందువల్ల సంక్రాంతి తర్వాత ప్రాధాన్యత ప్రాతిపదికన సర్పంచులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అధికారికంగా ముఖ్యమంత్రి సమీక్షించి సానుకూలమైన నిర్ణయాన్ని ప్రకటించాలని వారు కోరుతున్నారు. న్యాయమైన తమ విన్నపాల విషయంలో మంత్రి రేవంత్ రెడ్డి పూర్తి న్యాయం చేస్తారని నమ్మకం తమకు ఉన్నదని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలను శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు.

## మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పేవి పండుగలు



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: పండగలు మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెబుతాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. హైదరాబాద్‌లోని పీవుల్స్ ప్లాజాలో నిర్వహించిన కైట్ ఫెస్టివల్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తన చిన్నతనం నుచి పతంగులు ఎగిరేయడం అలవాటు అని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్‌లో పతంగుల పండగ జరువుకోవడం ఆనవాయితీ అని అన్నారు. మన ఆచారాలు, సాంప్రదాయాలను పెంపొందించే పండుగలను ఘనంగా జరువుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఏడాది ఏపీకి వెళ్లి పండగ జరువుకునే వాడిని అని, కానీ ఈ సారి కుటుంబ సభ్యులతోనే జరువుకుంటున్నట్టు తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. కాగా తెలుగు రాష్ట్రాల్లో ఆదివారం భోగి పండగను అంతా ఘనంగా జరువుకుంటున్నారు. ఉదయాన్నే భోగి మంటలు వేశారు. చిన్నా పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా భోగి వేడుకల్లో పాల్గొన్నారు.


# బిజెపితో కుమ్మక్కు నిందలు విడ్డూరం

- కోర్టులు సైతం సమర్థించాయి
- కారు స్క్రాప్‌గా మారింది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కాంగ్రెస్ బిజెపి కుమ్మక్కు అయినందువలన ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి రెండు వేరు వేరు నోటిఫికేషన్లు వచ్చాయని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించడాన్ని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి నిరంజన్ ఖండించారు. ఎన్నికల్లో ఓడిపోయామని నిరాశ నిస్పృఎహలు భారత రాష్ట్ర సమితి పార్టీని అలుముకున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి అమిత్ షాను కలిసిన అనంతరమే ఉప ఎన్నిక విధానంలో మార్పు వచ్చిందని పేర్కొనడాన్ని ఆయన తోసిపిచ్చారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రులు హరదీప్ సింగ్ ,నిర్మల సీతారామన్ ,గజేంద్ర సింగ్ షేకావత్ లను కూడా కలుసుకున్నారని ఆయన నేడిక్కడ గుర్తు చేశారు.కేటీఆర్ అబద్దాలకోరు అని ,ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ జనవరి 4వ తేదీన ఇచ్చిన ప్రకటనలు 3 ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నది అన్నారు. అందులో రెండు తెలంగాణ రాష్ట్రంలో మరియు మరొకటి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల కమిషన్ పేర్కొన్నదని కూడా గోపీశెట్టి నిరంజన్ స్పష్టం చేశారు. అదే రోజున తెలంగాణ స్టేట్ సంయుక్త కార్యదర్శి మరియు ఎన్నికల అధికారి సిహెచ్ .ఉపేందర్ రెడ్డి తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కు రాసిన లేఖలో కూడా ఈ విషయం స్పష్టంగా పేర్కొనడం జరిగిందని తెలిపారు. గతంలో కూడా దేశంలో ఇదే ఎన్నికల విధానాన్ని అవలంబించడం జరిగిందని, న్యాయస్థానాలు కూడా సమర్థించాయని తెలిపారు. 2018 సెప్టెంబర్ ఆరో తేదీన మీడియా సమావేశంలో కేసీఆర్ మాట్లాడుతూ అసెంబ్లీ రద్దు ప్రకటన చేసి ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో కూడా వెల్లడించారని నిరంజన్ గుర్తు చేశారు. ఎన్నికల తేదీలు ప్రకటించడం అనేది కమిషనర్లపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. తేదీలకు సంబంధించి మీడియా ప్రతినిధులు ఎదురు ప్రశ్నించారని, అయితే తాను అప్పటికే ఎన్నికల అధికారులతో మాట్లాడానని చెప్పిన కేసీఆర్‌కు అందులోని అంతర్గత తతంగాలు మరియు లోగుట్టు కూడా తెలుసునని దెప్పి పొడిచారు.


## మున్సిపల్ కార్మికులను సన్మానించిన హరీష్‌రావు



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః స్వచ్ సర్వేక్షన్‌లో దక్షణ భారత దేశంలోనే సిద్దిపేటకు క్లిన్ సిటీ అవార్డ్ రావడానికి కృషి చేయడంతో పాటు సంక్రాంతి పండగ కూడా కావడంతో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు మున్సిపల్ కార్మికులను సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంవు కార్యాలయంలో కొత్త బట్టలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దక్షిణ భారత దేశంలోనే క్లినేస్ట్ మున్సిపాలిటీ అవార్డ్ సిద్దిపేటకు రావడం గర్వకారణమన్నారు. దేశంలో 4,477 మున్సిపాలిటీల్లో స్వచ్ఛతలో సిద్దిపేటది 9వ స్థానమని, దక్షిణ భారతదేశంలో మొదటి స్థానమని పేర్కొన్నారు. సిద్దిపేట ఇంతటి గౌరవం రావడంలో మున్సిపల్ కార్మికులు, ప్రజల సహకారమే కారణమని, సిద్దిపేటకు అవార్డు రావడం అంటే అది రాష్ట్రానికి దక్కిన గౌరవమేనని హరీష్‌రావు వ్యాఖ్యానించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి కనీస అభినందనలు లేక పోవడం, రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడం బాధాకరమని హరీష్‌రావు అన్నారు. సిద్దిపేటపై ఈ ప్రభుత్వానికి ఉన్న కుల్లుకు ఇది నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోయినా.. జాతీయ స్థాయిలో సిద్దిపేటను గుర్తించారన్నారు. సిద్దిపేట పేరు లేకుండా అసలు జాతీయ అవార్డులే లేని పరిస్థితని.. ఈ అవార్డుతో ఇప్పటి వరకు సిద్దిపేటకు వచ్చిన అవార్డుల సంఖ్య 23 అని తెలిపారు. రోగం వస్తే మందులు ఇచ్చి నయం చేసే వైద్యులు ఎంత గొప్పవరో.. రోగమే రాకుండా పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచుతున్న సామాజిక వైద్యులు మున్సిపల్ కార్మికులని హరీష్ రావు పేర్కొన్నారు.

# బీసీ విద్యార్థుల గొంతు నొక్కొద్దు

- విద్యార్థుల పూర్తి ఫీజును ప్రభుత్వమే చెల్లించాలి
- 2008లో ఇచ్చిన మాదిరిగానే ఇవ్వాలి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్‌తో ఎంపీ ఆర్.కృష్ణయ్య, బీసీ నాయకులు భేటీ



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ఇంజనీరింగ్/మెడిసిన్/పీజీ/డిగ్రీ కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి చర్చలు జరిపారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో 2008లో ప్రేవేశ పెట్టిన పూర్తి ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని రద్దు చేసి, 2014 టీఆర్ఎస్ ప్రభుత్వం సగం ఫీజులు ఇస్తూ విద్యార్థుల గొంతు కోశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పెద్ద ఎత్తున పూర్తి ఫీజులు ఇవ్వాలని వందలాది ఉద్యమాలు చేసాం. కానీ గత ప్రభుత్వం స్పందించలేదు. కనీసం ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ స్కీమును వునరుద్దించాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్ డిమాండ్లు పరిష్కరించాలని, బీసీల డిమాండ్లపై చర్చలు జరపాలని కోరారు. అలాగే ఐఐ.టీ ఐ.ఐ.ఎం ఎన్.ఐ.టి తదితర కోర్సులకు కూడా పూర్తి ఫీజులు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలు, స్కాలర్ షిప్స్ ను పెంచడానికి ఈ పథకం కింద బడ్జెట్ పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పెరిగిన ధరల ప్రకారం ఎస్సీ/ఎస్టీ/బిసి కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను నెలకు రూ.1500 నుంచి 2,500, పాఠశాల హాస్టళ్లకు – గురుకుల పాఠశాల విద్యార్థుల ఆహారవు చార్జీలు 8 నుంచి 10వ తరగతి వారికి రూ.1100/- నుంచి రూ.2000/- కు 3వ తరగతి నుంచి 7 తరగతి వారికి రూ.950 రూపాయల నుంచి రూ.1600 కు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సంవత్సరంలో అదనంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కు రెండు బి.సి గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలి. విదేశ విద్య స్టైఫండ్ స్కీమ్ క్రింద అర్హులందరికీ స్టై ఫండు ఇవ్వడానికి దీని బడ్జెట్ 60 కోట్ల నుంచి 300 కోట్లకు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాము. గత ప్రభుత్వం బీసీ విద్యార్థుల కోసం కొత్తగా 271 బీసీగురుకుల పాఠశాలలో మంజూరు చేశారు. అవి అన్ని గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. భవనాలు, సరైన వసతి సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆశించిన విద్యా ప్రమాణాలు – లక్ష్యాలు నెరవేరడం లేదు.కేంద్ర ప్రభుత్వం 80 శాతం నిధులు ఈ పద్దు క్రింద భవనాల నిర్మాణ కోసం ఇస్తుంది. కావున దశలవారీగా గురుకుల పాఠశాలల భవనాల నిర్మాణం చేయడానికి రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం క్రింద 400 కోట్లు బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. రాష్ట్రంలో 290 కాలేజీ హాస్టళ్ళు కొనసాగుతున్నాయి. అన్ని కాలేజీ హాస్టళ్ళు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. హాస్టళ్లలో ఇంజనీరింగ్/మెడిసిన్/డిగ్రీ/ఫార్మసీ/ ఎంబీఏ/ఎంసీఏ/పీజీ కోర్సులు/డిగ్రీ కోర్సులు చదివే విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. వీరికి మంచి సౌకర్యాలు కల్పిస్తే బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలలో సెలెక్ట్ అవుతారు. పైగా అద్దె భవనాలకు ఏటా కోట్ల రూపాయల అద్దెలు చెల్లిస్తున్నారు. బి.సి స్టడీ సర్కిల్ కు 200 కోట్లు కేటాయించాలి. కోచింగ్ పద్దతులు మార్చాలి. అర్హులందరికీ ్రా, పోలీస్, , గ్రూప్-1,2,3,4 సివిల్స్, బ్యాంకింగ్, రైల్వే ఇతర పోటి పరిక్షలకు కోచింగ్ ఇవ్వాలి. బడ్జెట్లో బిసి కార్పొరేషన్ కు సబ్సిడీ రుణాల కోసం రూ. 4 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి. కార్పొరేషన్ కు 2 వేల కోట్లు కేటాయించాలి.

12 బి.సి కులాల ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో 2 వేల కోట్లు కేటాయించాలి. కులాంతర వివాహాలు చేసుకొనే బి.సి కులాల వారికి ప్రోత్సాహక పారితోషికం 2 లక్షల 50 వేలకు పెంచాలి. //లకు పెంచారు. కాని బి.సి లకు పెంచలేదు.

బి.సి అడ్వకేట్లకు ఇచ్చే స్టై ఫండ్ నెలకు రూ.1000 నుంచి 10 వేలకు పెంచాలి. బి.సి కాలేజి హాస్టల్ విద్యార్థులకు పాకెట్ మని నెలకు 500 మంజూరు చేయాలి. పై డిమాండ్లు పరిష్కారనికి ప్రభుత్వానికి సిఫార్స్ చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీలం వెంకటేశ్, రాజ్ కుమార్, గుజ్జ కృష్ణ, రాజేందర్, పగిళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బెదిరింపు కాల్స్



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బెదిరింపు కాల్స్ వచ్చాయి. రామనవమి శోభాయాత్ర చేస్తే.. చంపేస్తామంటూ ఎమ్మెల్యేకు బెదిరింపులు వచ్చాయి. దీనిపై స్పందించిన రాజాసింగ్... ఫోన్‌లో కాదు దమ్ము ఉంటే నేరుగా రావాలని సవాళ్లు విసిరారు. 7199942827, 4223532270 నంబర్స్ నుంచి తనకు బెదిరింపు కాల్స్ వచ్చాయని తెలిపారు. గతంలో కూడా ఇదే తరహాలో రాజసింగ్‌కు బెదిరింపు కాల్స్ వచ్చాయి. అయ్యోధ్యలో రాముని ప్రాణ ప్రతిష్ట నేపథ్యంలో రాజసింగ్‌కు తాజాగా బెదిరింపులు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యే రాజా సింగ్ రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ (అప్పటి డీజీపీ)కు లేఖ రాశారు. తనను చంపుతామంటూ బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇప్పటి వరకు తనకు ఏ ఏ నెంబర్ల నుంచి కాల్స్ వచ్చాయో.. ఆ జాబితాను డీజీపీకి రాసిన లేఖలో వివరించారు. తనను చంపుతామంటూ పాకిస్థాన్ నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా కూడా చెప్పారు




**సంక్రాంతి పండుగ అంటే భోగి మంటలు.. కోడి పందేలు.. ఎడ్ల పందేలు.. పిండి వంటలు.. బోగి పళ్లు.. యువత కేరింతలు ఇవన్నీ మన తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తాయి. అయితే సంక్రాంతి అంటే మరిన్ని విశేషాలు, ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ పండుగను ఆయా రాష్ట్రాల్లో వేర్వేరు పేర్లతో.. భిన్నమైన సంప్రదాయాలతో జరుపుకుంటారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలను అంబరాన్నంటేలా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో చాలా మంది సంక్రాంతి పండుగ వేళ విధిగా గాలిపటాలను ఎగురవేస్తారు. మరికొన్ని ప్రాంతాల్లో నల్ల చెరకు కచ్చితంగా వాడాలని పెద్దలు చెబుతారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ వేళ గాలిపటాలను ఎందుకు ఎగరేస్తారు.. నల్ల చెరకు లేకుండా ఈ పండుగ ఎందుకని పూర్తవ్వదు అనే పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం...**

మకర సంక్రాంతికి పంటను సిద్ధం చేస్తున్న రైతుమకర సంక్రాంతిని పంట పండుగ అని కూడా అంటారు మకరం లేదా మకరం మకర రాశి. సంక్రాంతి అంటే ఉద్యమం లేదా బదిలీ. సూర్యుడు మకం రాశిలోకి మారిన రోజున ఈ పండుగ వస్తుంది. మకర సంక్రాంతి రోజు నుండి, వాతావరణం నెమ్మదిగా మెరుగుపడుతుంది మరియు శీతా కాలం నుండి వసంతకాలం వరకు పరివర్తనను సూచిస్తుంది. చెట్లు మరియు పొదలు వికసించడం ప్రారంభిస్తాయి మరియు రైతులు తమ ధనాన్ని పండించి, తదుపరి సీజన్లో పంటకు సిద్ధమవుతారు.స్పష్టమైన కారణాల వల్ల, మకర సంక్రాంతి పండుగను హార్వెస్ట్ ఫెస్టివల్ అని కూడా పిలుస్తారు. వ్యవసాయం ఇప్పటికీ ప్రధాన వృత్తిగా ఉన్న ప్రాంతాలు, పండుగ కోసం ఎదురుచూస్తూ, వైభవంగా జరుపుకుంటారు. వారు ప్రసాదాన్ని సిద్ధం చేస్తారు, వారి ఇంటిని అలంకరించుకుంటారు మరియు మిగిలిన సంవత్సరంలో మంచి పంటను పొందాలని సూర్య భగవానుని ప్రార్థిస్తారు.భారతదేశం గురించి చెప్పుకోదగ్గ విషయం ఏమిటంటే, దేశవ్యాప్తంగా సంస్కృతులు మరియు సంప్రదాయాలు ఎంత భిన్నంగా ఉన్నాయి. ఉదాహరణకు మకర సంక్రాంతిని తీసుకోండి. వసంత ఋతువు ప్రారం భం సందర్భంగా జరుపుకునే పండుగ ఇది. ఈ సమయంలో రైతులు సూర్య భగవానుడికి కృతజ్ఞతలు తెలుపుతూ తమ పంటను ప్రారంభి స్తారు. ఈ పండుగను దేశంలోని వివిధ ప్రాంతాలలో వేర్వేరుగా పిలుస్తారు మరియు అనేక రకాలుగా జరుపుకుంటారు. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలు మకర సంక్రాంతిని జరుపుకుంటా యి. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్, మలేషియా మరియు సింగపూర్ వంటి ఇతర దేశాల్లో కూడా దీనిని జరుపుకుంటారు.

### తెలుగు రాష్ట్రాల్లో..

మన తెలుగు రాష్ట్రాల్లో మొదటి రోజు భోగి పండుగను జరుపుకుంటారు. ఈ సందర్భంగా భోగి మంటల్లో గోవు పిడకల దండ వేయడంతో పండుగ ప్రారంభమవుతుంది. ఇదేరోజున చిన్నారులకు భోగి పళ్లు పోస్తారు. రెండో రోజు మకర సంక్రాంతి పండుగను జరుపుకుంటారు. ఈ రోజునే సూర్యుడు ధనస్సు నుంచి మకరంలోకి ప్రవేశిస్తాడు. సూర్యుడు దక్షిణయానం పూర్తి చేసుకుని ఉత్తరాయనం పుణ్యకాలం కూడా ఈరోజే ప్రారంభిస్తాడు. దీంతో మకర సంక్రాంతి ప్రారంభమవుతుంది. ఈరోజు పూర్వీకుల ఆత్మ శాంతి కోసం తమ సామర్థ్యం మేంకు దానధర్మాలు చేస్తారు. మూడో రోజున కనుమ పండుగ. ఈరోజున పశువులను అందంగా అలంకరించి పూజిస్తారు. ఇక చివరి రోజైన నాలుగో రోజు ముక్కనుమ పండుగను జరుపుకుంటారు. ఈరోజున కొత్తగా పెళ్లి చేసుకున్న అమ్మాయిలు తమ సౌభాగ్యం కోసం బొమ్మల నోము, సావిత్రి గౌరీ వ్రతం చేస్తారు.





### తమిళనాడులో పొంగల్..

తమిళనాడు రాష్ట్రంలో మకర సంక్రాంతిని పొంగల్ పండుగ పేరిట జరుపుకుంటారు. ఆ రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు ఈ పండుగ వేడుకలను నిర్వహిస్తారు. తొలిరోజు భోగి పొంగల్, రెండో రోజు సూర్య పొంగల్, మూడో మట్టు పొంగల్, నాలుగో రోజు కన్యా పొంగల్ పేరిట సంబరాలను జరుపుకుంటారు. అలాగే బియ్యంతో తయారు చేసిన వంటకాలను వండుతారు. సంక్రాంతి సందర్భంగా కొన్ని ప్రాంతాల్లో జల్లి కట్టు పందేలను నిర్వహిస్తారు.

> **శుభ ముహూర్తం**
>
> *జనవరి 15న మకర సంక్రాంతి వచ్చింది. ఈరోజున ఉదయం 6:15 గంటల నుంచి దానధర్మాలు చేస్తే మంచిది. మధ్యాహ్నం 12:30 వరకు పుణ్యకాలం వుంది.*

### పతంగుల పండుగ..

రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో మకర సంక్రాంతి పండుగను ఉత్తరాయణ (పతంగుల పండుగ) అంటారు. ఈ పండుగ సమయంలో ఈ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పతంగులను ఎగురవేస్తారు. ఈ గాలిపటాల పండుగను రెండు రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు.

### లోహ్రీ, మాఘి..

మకర సంక్రాంతి పండుగను పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో లోహ్రీ అని కూడా అంటారు. ఈ పండుగను మకర సంక్రాంతికి ఒకరోజు ముందు జరుపుకుంటారు. మకర సంక్రాంతిని మాఘి అని కూడా పిలుస్తారు.

### ఉత్తరపదేశ్‌లో..

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కొన్ని నగరాల్లో మకర సంక్రాంతిని ఖిచిడీ అని పిలుస్తారు. మకర సంక్రాంతి పండుగ సమయంలో ఉద్ది పప్పు, బియ్యంతో చేసిన ఖిచిడీని తయారు చేస్తారు. ఇలా చేయడం వల్ల శుభ ఫలితాలొస్తాయని నమ్ముతారు. సంక్రాంతి సందర్భంగా నువ్వుల లడ్డూలు, వేరుశనగలు, బెల్లంతో వంటకాలను తయారు చేస్తారు.

### నల్ల చెరకు ప్రత్యేకత..

మకర సంక్రాంతి వేళ మరో ప్రత్యేకత ఉంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో నల్ల చెరకు లేకుండా ఈ పండుగ అనేది అస్సలు పూర్తవ్వదు.

> **సూర్యదేవుని ఆశీస్సుల కోసం**
>
> సంక్రాతి నాడు సూర్యుడి కి పూజలు చెయ్యడం మంచిది. సూర్యుడి కి పూజలు చేయడం వలన ఎన్నో లాభాలని పొందవచ్చు. బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి పూజ కార్యకరాల్లో పాల్గొనడం మంచిది.ఓం గృణీం సూర్యః ఆదిత్యః ఓం హ్రీం హ్రీం సూర్యాయ సహస్రరాయ రాయ ఓం హ్రీం హ్రీం సూర్య ఓం అనే మంత్రాలను జపించండి. ఈ రోజు సూర్య భగవానుడికి బెల్లం, నువ్వులు సమర్పిస్తే కూడా ఎంతో మంచిది.



సంక్రాంతి పండుగ సందర్భంగా నల్ల చెరకును నువ్వుల బెల్లంతో కలిపి బంధువులకు ఇవ్వడం.. నల్ల చెరకును విధిగా తినడం అనే సంప్రదా యం ఎప్పటినుంచో ఉంది. వీటితో పాటు ఈ పండుగ పూట గుమ్మడి కాయతో చేసిన పులుసు, మినప గారెలు, నువ్వుల వంటలు, నల్ల చెరకు ముక్కలు కచ్చితంగా తినాలని శాస్త్రాలలో పేర్కొనబడింది. సంక్రాంతి సమయంలో చలి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఈ సమయంలో ఆరోగ్యంగా ఉండేందుకు ఎన్నో ఔషధ గుణాలున్న నల్ల చెరుకు, నువ్వుల, బెల్లంతో తయారు చేసిన పదార్థాలను కచ్చితంగా తినాలని పెద్దలు చెబుతారు. గుమ్మడికాయ పులుసు తినడం వల్ల మహిళలు, మగవారిలో వంధ్యత్వం రాకుండా, వీర్యానికి సంబంధించిన సమస్యలకు చెక్ చెప్పడంలో గొప్ప ఔషధంగా పని చేస్తుంది. సంతాన సమస్యలను సైతం గుమ్మడికాయ నివారిస్తుందని పెద్దలు చెబుతారు.

### పొరపాటున కూడా ఈ పనులు చేయకూడదు.

ఈ పండుగ పర్వదినాన ఉపవాసం, దానం, ప్రత్యేక పూజలు చేస్తారు. అంతేకాదు ఈరోజున నువ్వులకు కూడా చాలా ప్రాముఖ్యత ఉంది. ఈరోజున కొన్ని పనులు పొరపాటున కూడా చేయకూడదు.

**ఈ ఒక్కరోజు పాలు తాగొద్దు..** శాస్త్రాల ప్రకారం, మకర సంక్రాంతి రోజున ఆవు పాలు తాగకూడదు. మరీ ముఖ్యంగా గర్భవతిగా ఉండే ఆవుల పాలు తాగడం మాను కోవాలి. అలాగే గేదేతో పాటు ఇతర పశు వుల నుంచి పాలను పితకడం వంటివి చేయకూడదు. ఎందుకంటే కను మ రోజున పశువులను అందంగా అలంకరించి పూజిస్తాం. కాబట్టి ఈ రెండురోజులు పశువుల్ని పూజిస్తే శుభ ఫలితాలొస్తాయని పెద్దలు చెబుతున్నారు.

**ఎవరిని ఒట్టి చేతులతో పంపొద్దు..** మకర సంక్రాంతి రోజున దానధర్మాలకు చాలా ముఖ్యమైనది. సంప్రదాయం ప్రకారం ఇలా చేయ డం వల్ల శుభ ఫలితాలొస్తాయి. అయితే ఈరోజు మీ ఇంటికి ఎవరైనా వస్తే, వారిని తిరిగి ఒట్టి చేతులతో మాత్రం పంపకండి. వారికి మీ సామర్థ్యం మేరకు ఏదో ఒకటి ఇచ్చేయాలి.

**చెట్లను నరకొద్దు..** మకర సంక్రాంతి పండుగకు ప్రకృతికి అవినాభవ సంబంధం ఉంది. ఇదే రోజున రైతులు పండించిన పంటలన్నీ చేతి కొచ్చింటాయి. కాబట్టి ఈరోజున ఎలాంటి చెట్లను నరికేయకూడదు. అలా చేయడం వల్ల మీరు దుష్ఫలితాలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

**వీటిని అస్సలు ముట్టొద్దు..** మకర సంక్రాంతి రోజున మద్యం, మాంసాహారం వంటి వాటికి దూరంగా ఉండాలి. అలాగే పొగ తాగరాదు. అంతేకాదు వెల్లుల్లి, ఉల్లిపాయలను అస్సలు తినొద్దు. వీటిని తినడం వల్ల మీలో కోపం పెరిగి, చెడు మాటలను మాట్లాడే అవకాశం ఉంది. కాబట్టి ఈరోజు చెడు మాటలు మాట్లాకండి. ఈరోజు కేవలం సాత్విక ఆహారం మాత్రమే తీసుకోవాలి. మకర సంక్రాంతి రోజున ఇతర వ్యక్తులతో చెడుగా ప్రవర్తించకూడదు.

### సంక్రాంతి పండుగకు ఇతర పేర్లు



- ఆంధ్రప్రదేశ్– పెద్ద పండుగ
- తెలంగాణ – మకర సంక్రాంతి
- హిమాచల్ ప్రదేశ్ – మాఘీ సాజీ లేదా మఘ రా సాజా
- గుజరాత్– ఉత్తరాయణం
- హర్యానా– మాఘి
- తమిళనాడు – పొంగల్
- కర్ణాటక – సుగ్గి
- మహారాష్ట్ర – మకర సంక్రాంతి
- ఒడిశా – మకర సంక్రాంతి
- పంజాబ్ – మాఘి
- కేరళ – మకరవిళక్కు
- త్రిపుర – పౌష్ సంక్రాంతి
- ఉత్తర ప్రదేశ్ – కీచేరి
- పశ్చిమ బెంగాల్ – పౌష్ సంక్రాంతి
- బీహార్ – దహీ చురా లేదా టిల్ సక్రాత్

### గాలిపటాలతో ఆరోగ్య ప్రయోజనాలు..

మకర సంక్రాంతి రోజున గాలిపటాలను ఎగురవేయడం వెనుక కొన్ని శాస్త్రీయ కారణాలు కూడా ఉన్నాయి. ఈ పండుగ పూట చలి ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో ఉదయాన్నే గాలిపటాలను ఎగురవేయడం వల్ల సూర్య కిరణాలు మన శరీరాన్ని తాకుతాయి. వీటి వల్ల మనకు అనేక వ్యాధులు దరి చేరకుండా ఉంటాయి. ఎందుకంటే చలి కాలంలో జలుబు, దగ్గు వంటివి తరచుగా వ స్తుంటాయి. కాబట్టి మకర సంక్రాంతి వేళ సూర్యుడు ఉదయించే వేళ, అస్తమించే సమయంలో గాలిపటాలను ఎగురవేసేటప్పుడు సూర్య కిరణాలు మన శరీరానికి మంచి ఔషధంగా పని చేస్తాయి

**సత్యగోపాల్- హైదరాబాద్**



# క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన మార్ష్.. వరుస రిటైర్మెంట్లతో ఆస్ట్రేలియాకు షాక్!

ఆస్ట్రేలియా క్రికెట్లో స్టార్ ప్లేయర్లు వరుసగా రిటైర్మెంట్ ప్రకటిస్తున్నారు. ఓపె నర్ డేవిడ్ వార్నర్ ఇటీవల వన్డేలు, టెస్టులకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. సొంతమైదానంలో సిడ్నీ వేదికగా పాకిస్థాన్తో వార్నర్ చివరి టెస్టు మ్యాచ్ ఆడాడు. అయితే దిగ్గజ క్రికెటర్లు ఆరోన్ ఫించ్, షాన్ మార్ష్ రెండు రోజుల వ్యవధిలోనే వరుసగా క్రికెట్కు గుడ్బై పలికారు. బిగ్ బాష్ లీగ్లో ఫించ్, షాన్ మార్ష్ ఇద్దరూ మెల్బోర్న్ రెనెగేడ్స్ తరవున ప్రాతినిథ్యం వహిస్తున్నారు. రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించిన ఫించ్ తన ఆఖరి మ్యాచ్ను శనివారం ఆడేశాడు. అయితే మార్ష్ తన నిర్ణయాన్ని ఆదివారం వెల్లడించడం గమనార్హం. ప్రొఫెషనల్ క్రికెట్కు గుడ్ బై పలుకుతున్నట్లు మార్ష్ తెలిపాడు. బుధవారం సిడ్నీ థండర్తో జరిగే మ్యాచ్ తన కెరీర్లో ఆఖరిదిగా పేర్కొన్నాడు. ఈ సీజన్లో సిడ్నీ థండర్, మెల్బోర్న్ రెనెగేడ్స్ పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచాయి. 40 ఏళ్ల షాన్ మార్ష్ 2019 నుంచి ఆస్ట్రేలియా జట్టుకు దూరమయ్యాడు. వార్నర్, స్మిత్ నిషేధానికి గురవ్వడంతో జట్టులో మార్ష్ కీలకపాత్ర పోషించాడు. అయితే 2019 ప్రపంచకప్లో గాయపడ్డ మార్ష్ తిరిగి ఆసీస్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. కరోనాతో ఆటలకు అంతరాయం కలగడం అతడి కెరీర్పై తీవ్ర ప్రభావం చూపించింది. ఆ తర్వాత లీగ్ క్రికెట్ ఆడుతున్న మార్ష్ గతేడాది మార్చిలో ఫస్ట్ క్లాస్ క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించాడు.





## టీమిండియాలో అశ్విన్ అనర్హుడు

### కెప్టెన్సీలో వారిద్దరు హార్దిక్‌కు పోటీ - యువరాజ్

టీమిండియా మాజీ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. వన్డే, టీ20ల భారత జట్టులో సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్కు చోటు దక్కకూడదని, అతడు అనర్హుడని యువీ అన్నాడు. గత టీ20 ప్రపంచప్తో పాటు ఇటీవల జరిగిన వన్డే వరల్డ్ కప్లో అశ్విన్ టీమిండియాలో చోటు సంపాదించిన విషయం తెలిసిందే. టీ20 కప్లో పాకిస్థాన్తో జరిగిన పోరులో అశ్విన్ విన్నింగ్ షాట్ ఆడి జట్టును గెలిపించాడు. వన్డే వరల్డ్ కప్లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లో మాత్రమే తుదిజట్టులో అవకాశం దక్కించుకున్నాడు. అయితే అక్షర్ పటేల్కు గాయమవ్వడం అశ్విన్కు కలిసొచ్చింది. "అశ్విన్ గొప్ప బౌలర్. కానీ వన్డే, టీ20 ఫార్మాట్లో అతడు జట్టులో అనర్హుడిగా భావిస్తున్నా. బంతితో అతడు మెరుగ్గా రాణించగలడు. కానీ బ్యాటుతో, ఫీల్డర్గా ఎంతమేర ప్రభావం చూపగలడు? అయితే అతడు టెస్టు జట్టులో ఉండాలి" అని యువరాజ్ సింగ్ అన్నాడు. ఇంగ్లాండ్తో తొలి రెండు టెస్టులకు ప్రకటించిన భారత జట్టులో ప్రపంచ నంబర్ వన్ టెస్టు బౌలర్ అశ్విన్ కూడా ఎంపికైన విషయం తెలిసిందే. ముంబయి కెప్టెన్సీ బాధ్యతలను రోహిత్ బదులుగా హార్దిక్ అందుకున్న సంగతి తెలిసిందే. దీనిపై యువీ స్పందిస్తూ.. "ఫ్రాంచైజీ క్రికెట్లో వయసు పెరిగేకొద్దీ మీరు క్లిష్టపరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రతి ఫ్రాంచైజీ కూడా భారీగా ఖర్చు పెట్టిన యువ ప్లేయర్ గురించి ఆలోచిస్తారు. అదే న్యాయం కూడా. నేను కూడా ఇలాంటి పరిస్థితే ఎదుర్కొన్నాను. అయితే అనుభవాన్ని ఎవరూ భర్తీ చేయలేరు. రోహిత్కు ఎంతో అనుభవం ఉంది. గొప్పగా సత్తాచాటాడు. ఫ్రాంచైజీ ముందుచూపుతో ఆలోచించాలి" అని అన్నాడు. "హార్దిక్ పాండ్య విషయానికొస్తే.. భారత్కు అతడు కావాలి. గాయపడిన హార్దిక్ పూర్తిగా కోలుకునే వరకు సమయాన్ని ఇవ్వాలి. అతడు కుదురుకోవాలి. అప్పుడు అతడి నుంచి అత్యుత్తమ ప్రదర్శన ఆశించాలి. అయితే కెప్టెన్సీ విషయానికొస్తే మనకు మరిన్ని ఆప్షన్లు ఉండాలి. సూర్యకుమార్ యాదవ్, శుభ్మన్ గిల్ ఆప్షన్లుగా భావిస్తున్నా. టీ20ల్లో టీమిండియాకు సూర్య కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు.

## చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ..

# ఒకే ఒక్కడిగా..!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చర్త్రి సృష్టించాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్ చర్త్రిలోనే అత్యధిక మ్యాచ్లు ఆడిన ప్లేయర్గా గుర్తింపు పొందాడు. అఫ్గానిస్థాన్తో ఇండోర్ వేదికగా జరుగుతున్న రెండో టీ20తో హిట్మ్యాన్ ఈ ఫీట్ సాధించాడు. 2007లో భారత్ తరవున అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగ్రేం చేసిన హిట్ మ్యాన్ తాజా మ్యాచ్తో 150 టీ20 మ్యాచ్ల మైలు రాయిని అందుకున్నాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక మ్యాచ్లు ఆడిన ప్లేయర్లలో రోహిత్ శర్మ తర్వాత ఐర్లాండ్ ప్లేయర్ స్టిర్లింగ్ ఉన్నాడు. ఇప్పటి వరకు స్టిర్లింగ్ 134 మ్యాచ్లు ఆడాడు. మరో ఐర్లాండ్ ప్లేయర్ డాకర్లెల్ (128), పాకిస్థాన్ బ్యాటర్ షోయబ్ మాలిక్ (124), న్యూజిలాండ్ బ్యాటర్ మార్టిన్ గప్టిల్ (122) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. 2010లోనే అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగ్రేం చేసిన విరాట్ కోహ్లి ఇప్పటివరకు 116 మ్యాచ్లు మాత్రమే ఆడాడు. ఈ మ్యాచ్లో రోహిత్ శర్మ 44 పరుగులు చేస్తే టీ20ల్లో అత్యధిక పరుగులు సాధించిన టీమిండియా కెప్టెన్గా రికార్డు సాధిస్తాడు. మరో 147 పరుగులు చేస్తే టీ20ల్లో నాలుగు వేల పరుగుల మార్కును అందుకున్న రెండో భారత ప్లేయర్గా నిలుస్తాడు.

భారత్ తరవున విరాట్ కోహ్లి మాత్రమే ఈ ఘనతను అందుకున్నాడు. అఫ్గానిస్థాన్తో జరుగుతున్న ఈ మూడు మ్యాచ్ల సిరీస్ను భారత్ క్లీన్స్వీప్ చేస్తే టీ20ల్లో విజయవంతమైన కెప్టెన్గా రోహిత్ చర్త్రికెక్కుతాడు. ఇప్పటివరకు 53 మ్యాచ్లకు టీమిండియా సారథిగా కొనసాగిన రోహిత్ శర్మ 40 మ్యాచ్లో జట్టును గెలిపించాడు. తాజా మ్యాచ్తో పాటు చివరి మ్యాచ్ గెలిస్తే.. 54 మ్యాచ్లో 42 విజయాలు నమోదు చేస్తాడు. అప్పుడు ధోనీ పేరిట ఉన్న రికార్డును సమం చేస్తాడు. మహేంద్ర సింగ్ ధోనీ 42 మ్యాచ్లో విజయాన్ని అందించాడు. అతనితో పాటు అస్గర్ (అఫ్గానిస్థాన్), బాబర్ అజామ్ (పాకిస్థాన్), ఇయాన్ మోర్గాన్ (ఇంగ్లాండ్), బ్రెయిన్ మసబా (ఉగాండ) ఈ రికార్డును కలిగి ఉన్నారు.



## గెలిచే మ్యాచ్‌లో ఓడిన సాత్విక్-చిరాగ్



మలేషియా ఓపెన్ 2024 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్ రాంకీ రెడ్డి-చిరాగ్ శెట్టిల పోరాటం ఫైనల్లో ముగిసింది. అనవసర తప్పిదాలతో ఫైనల్ మ్యాచ్లో ఓడిన భారత ద్వయం తటిలో టైటిల్ చేజార్చుకొని రన్నరప్తో సరిపెట్టుకుంది. ఆదివారం జరిగిన ఈ ఫైనల్లో భారత ద్వయం 21-9, 18-21, 17-21 తేడాతో చైనా జోడీ లియాంగ్ వు కెంగ్- వాంగ్ చాంగ్ చేతిలో ఓటమి పాలైంది. రాహోరీగా సాగిన ఈ మ్యాచ్లో తొలి సెట్ గెలిచి జోరు కనబర్చిన భారత ద్వయం అనూహ్యంగా చివరి రెండు సెట్లలో ఓటమిపాలైంది. తొలి సెట్లోనే భారత ద్వయం ఆధిపత్యం చెలాయించింది. సూపర్ గేమ్ ప్లాన్తో వచ్చిన సాత్విక్-చిరాగ్.. చైనా జోడీ బలహీనతలపై దెబ్బ కొడుతూ పాయింట్లు సాధించారు. పదే పదే ప్రత్యర్థి శరీరాలపై దాడి చేసిన భారత జోడీ.. వారు అనవసర తప్పిదాలు చేసేలా ఒత్తిడి తెచ్చింది. దాంతో భారత్ ద్వయం 21-9 భారీ తేడాతో తొలి సెట్ను కైవసం చేసుకుంది. రెండో సెట్లో చైనా జోడీ నేలకు కొట్టిన బంతిలా పుంజుకుంది. భారత ఆటగాళ్ల బలహీనతలను టార్గెట్ చేస్తూ పాయింట్లు సాధించింది. కాస్త తడబాటుకు గురైన భారత్ ద్వయం అనవసర తప్పిదాలు చేసింది. దాంతో సెకండ్ల సెట్ ఫస్టాఫ్ ముగిసే సరికి చైనా జోడీ 11-6తో భారీ ఆధిక్యం సాధించింది. ఈ క్రమంలో వరుస పాయింట్స్ సాధించిన భారత్ ద్వయం ఆధిక్యాన్ని 14-12కు తగ్గించింది. ఇక్కడి నుంచి మ్యాచ్ హోరాహోరీగా సాగింది. ఇరు దేశాల ఆటగాళ్లు నువ్వా నేనా అన్నట్లు పోటీ పడ్డారు. దాంతో ఒక్కో పాయింట్తో మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. దాంతో చైనా ఆధిక్యం 19-18కు ఒక్క పాయింట్గా మారింది. ఈ పరిస్థితుల్లో పట్టుదలతో ఆడిన చైనా ద్వయం వరుసగా రెండు పాయింట్లు సాధించి 21-18తో రెండో సెట్ను కైవసం చేసుకొంది.

దాంతో డిసైడర్ సెట్ ఆడాల్సి వచ్చింది. చివరి సెట్లోనూ ఇరు దేశాల ఆటగాళ్లు హోరాహోరీగా తలపడ్డారు. నెక్-టు నెక్గా సాగిన ఈ పోరులో కీలక సమయంలో భారత ద్వయం చేసిన తప్పిదాలు చైనా జోడీకి కలిసొచ్చింది. దాంతో చెలరేగిన చైనా ద్వయం 21-17తో మూడో సెట్ గెలవడంతో పాటు మ్యాచ్ను గెలిచి టైటిల్ సొంతం చేసుకుంది.

## 'ఎవడ్రా నీకు చిచ్చా.. నోర్ముయ్'

### అభిమానిపై మండిపడ్డ పాక్ ప్లేయర్



న్యూజిలాండ్ వర్సెస్ పాకిస్థాన్ మధ్య జరిగిన రెండో టీ20లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. తనను 'చాచు'అని పిలిచిన ఓ అభిమానిపై పాకిస్థాన్ సీనియర్ ప్లేయర్ ఇఫ్తికర్ అహ్మద్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 'ఎవడ్రా నీకు చాచు.. నోర్ముయ్'అని మండిపడ్డాడు. సదరు వ్యక్తి 'నీకు వీరాభిమానిని'అని చెప్పినా వినిపించుకోలేదు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది. న్యూజిలాండ్ ఇన్నింగ్స్ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది. బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న ఇఫ్తికర్ అహ్మద్ను ఓ అభిమాని.. చాచు(మామ) అని సంభోదించగా అతను పట్టరాని కోపంతో ఊగిపోయాడు. సదరు అభిమానిపై నోరు పారేసుకున్నాడు. ఈ వీడియోపై నెటిజన్లు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. 'ఉన్నదంటే చిచ్చాకు కోపం వస్తుంది'అని ఒకరంటే.. 'చిచ్చాను చిచ్చా అనకపోతే ఏం అనాలి?'అని మరొకరు కామెంట్ చేస్తున్నారు. దొంగ సర్టిఫికేట్స్తో వయసును తక్కువగా చూపించి పీసీబీని నమ్మిస్తే.. తెలిసిపోదా? అనిఇంకొకరు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పాకిస్థాన్ జట్టులో ఎక్కువ వయసు కలిగిన ఆటగాడు ఇఫ్తికర్ అహ్మదేనని కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుత రికార్డ్స్ ప్రకారం అతని వయసు 33 ఏళ్లు. కానీ అతని వయసుపై అనేక సందేహాలు ఉన్నాయి. ఏజ్ టాంపరింగ్కు ఇఫ్తికర్ అహ్మద్ పాల్పడ్డాడనే ఆరోపణలు చాలా రోజులుగా వినిపిస్తున్నాయి. కామెంటేటర్లు సైతం అనేక సార్లు ఈ విషయాన్ని చర్చించారు. అతను 38-40 మధ్య ఉంటాడని పాకిస్థాన్ మీడియానే పేర్కొంది. నెటిజన్లు సైతం ఇఫ్తికర్ అహ్మద్ వాస్తవ వయసు కోసం గూగుల్లో తెగ సెర్చ్ చేసారు.

ఈ మ్యాచ్లో ఇఫ్తికర్ అహ్మద్ దారుణంగా విఫలమయ్యాడు. ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ చేయని అతను బ్యాటింగ్లో 4 పరుగులే చేసి దారుణంగా విఫల మయ్యాడు. ఈ మ్యాచ్లో పాకిస్థాన్ 21 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 194 పరుగులు చేసింది. ఫిన్ అలెన్(67 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్సతో 74) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. కేన్ విలియమ్సన్(26), మిచెల్ సాంట్నర్(25) మెరువులు మెరిపించారు. పాకిస్థాన్ బౌలర్లలో హ్యారీస్ రౌఫ్(3/38) మూడు వికెట్లు తీయగా.. అబ్బాస్ అఫ్రిది(2/43) రెండు వికెట్లు పడగొట్టాడు. ఆమెర్ జమాల్(1/42), ఉసమా మీర్(1/39)తలో వికెట్ తీసారు. అనంతరం భారీ లక్ష్యచేధనకు దిగిన పాకిస్థాన్ 19.3 ఓవర్లలో 173 పరుగులకే కుప్పకూలింది. బాబర్ ఆజామ్(43 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సతో 66), ఫకార్ జమాన్(25 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సతో 50) హాఫ్ సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది.

## అందుకే శుబ్‌మన్ గిల్, తిలక్ వర్మ ఆడటం లేదు



మూడు టీ20ల సిరీస్లో భాగంగా అఫ్గానిస్థాన్తో జరుగుతున్న రెండో మ్యాచ్లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఇక ఈ నిర్ణయం వెనుక ఎలాంటి కారణం లేదని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. తుది జట్టులో రెండు మార్పులు చేశామని చెప్పిన రోహిత్.. విరాట్ కోహ్లి, యశస్వీ జైస్వాల్ తుది జట్టులోకి వచ్చారని చెప్పాడు. దాంతో శుభ్మన్ గిల్, తిలక్ వర్మ ఉద్వాసనకు గురయ్యారని తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. ఈ నిర్ణయం వెనుక ప్రత్యేకమైన కారణం ఏం లేదు. చిన్న బౌండరీలు కలిగిన ఈ మైదానం సహజంగానే చేజింగ్కు అనుకూలంగా ఉంటుంది. టీమ్ మీటింగ్లో ఈ మ్యాచ్ ప్రణాళికలతో పాటు గత మ్యాచ్ తప్పిదాలను చర్చించాం. తొలి మ్యాచ్లో మా ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేశాం. కుర్రాళ్లకు స్పెషల్ రోల్స్ ఇచ్చాం. అందుకు తగ్గట్లే వారు రాణించారు. వారికి అండగా ఉంటూ స్వేచ్ఛగా ఆడేలా చేస్తున్నాం. టీ20 ప్రపంచకప్ను దష్టిలో పెట్టుకునే వ్యూహాలు రచిస్తున్నాం. అలాగే ఫలితం సాధించడంపై కూడా ఫోకస్ పెట్టాం. విరాట్ కోహ్లి, జైస్వాల్ తుది జట్టులోకి రాగా.. శుభ్మన్ గిల్, తిలక్ వర్మ ఉద్వాసనకు గురయ్యారు.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. గజ్జలో గాయంతో యశస్వీ జైస్వాల్ తొలి టీ20కి దూరమవ్వగా.. కూతురు వామికా బర్త్ డే నేపథ్యంలో విరాట్ కోహ్లి ఆడలేదు. ఇక తాము టాస్ గెలిస్తే ముందుగా బౌలింగ్ చేసేవాళ్లమని అఫ్గాన్ కెప్టెన్ ఇబ్రహీమ్ జద్రాన్ అన్నాడు. 'ఈ రోజు అద్భుతంగా బ్యాటింగ్ చేసి భారీ లక్ష్యాన్ని నమోదు చేసే ప్రయత్నం చేస్తాం. మళ్లీ టాస్ ఓడిపోయాం. టాస్ గెలిస్తే ముందుగా బౌలింగ్ చేసేవాళ్లం. తొలి మ్యాచ్ అనంతరం టీమ్ తప్పిదాలపై చర్చించాం. ప్రాక్టీస్ సెషన్లో ఆ సమస్యలను అధిగమించే ప్రయత్నం చేశాం. గత మ్యాచ్లో మేం బ్యాటింగ్లో సరైన ఆరంభం అందుకోలేదు.

## బాబర్, ఫకార్ చెలరేగినా.. పాకిస్థాన్‌కు తప్పని పరాజయం!

న్యూజిలాండ్ పర్యటనలో పాకిస్థాన్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. ఆతిథ్య న్యూజిలాండ్తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్లో పాకిస్థాన్ వరుసగా రెండో మ్యాచ్లోనూ ఓటమి పాలైంది. హామిల్టన్ వేదికగా ఆదివారం జరిగిన ఈ మ్యాచ్లో సమష్టిగా రాణించిన న్యూజిలాండ్ 21 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్ల సిరీస్లో 2-0తో ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 194 పరుగులు చేసింది. ఫిన్ అలెన్(67 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్సతో 74) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. కేన్ విలియమ్సన్(26), మిచెల్ సాంట్నర్(25) మెరువులు మెరిపించారు. పాకిస్థాన్ బౌలర్లలో హ్యారీస్ రౌఫ్(3/38) మూడు వికెట్లు తీయగా.. అబ్బాస్ అఫ్రిది(2/43) రెండు వికెట్లు పడగొట్టాడు. ఆమెర్ జమాల్(1/42), ఉసమా మీర్(1/39)తలో వికెట్ తీసారు. అనంతరం భారీ లక్ష్యచేధనకు దిగిన పాకిస్థాన్ 19.3 ఓవర్లలో 173 పరుగులకే కుప్పకూలింది. బాబర్ ఆజామ్(43 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సతో 66), ఫకార్ జమాన్(25 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సతో 50) హాఫ్ సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది. ఆడమ్ మిల్నే(4/33) నాలుగు వికెట్లు తీయగా.. టీమ్ సౌథీ(2/31), బెన్ సీర్స్(2/28), ఇష్ సోధీ(2/33) రెండేసి వికెట్లు తీసారు. భారీ లక్ష్యచేధనకు దిగిన పాకిస్థాన్కు సరైన శుభారంభం దక్కలేదు. ఓపెనర్లు సైమ్ ఆయుబ్(1), మహమ్మద్ రిజ్వాన్ (7) దారుణంగా విఫలమ య్యారు.



ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన బాబర్ ఆజామ్, ఫకార్ జమాన్ జట్టును ఆదుకున్నారు. వికెట్లు పడినా ఈ జోడి ధాటిగా ఆడటంతో పవర్ ప్లేలో పాకిస్థాన్ 2 వికెట్లకు 61 పరుగులు చేసింది. పవర్ ప్లే అనంతరం అదే జోరు కనబర్చిన ఈ జోడీ వేగంగా పరుగులు చేసింది. ముఖ్యంగా ఫకార్ జమాన్ భారీ సిక్సర్లతో కివీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 27 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న అతను మిల్నే బౌలింగ్లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో మూడో వికెట్కు నమోదైన 87 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి ఇఫ్తికర్ అహ్మద్ రాగా.. బాబర్ ఆజామ్ 36 బంతుల్లో అర్ధ శతకం సాధించాడు. కానీ అతనికి మరో ఎండ్లో సహకారం లభించలేదు. ఇఫ్తికర్ అహ్మద్(4), ఆజామ్ ఖాన్, ఆమీర్ జమాల్(9) వరుస ఓవర్లలో పెవిలియన్ చేరారు. కెప్టెన్ షాహిన్ షా అఫ్రిది(22)తో కలిసి బాబర్ ఆజామ్ ఇన్నింగ్స్ను ముందుకు నడిపించే ప్రయత్నం చేశాడు. కానీ బెన్ సీయర్స్ అతన్ని క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చి మ్యాచ్ను మలుపు తిప్పాడు.

# శ్రీశ్రీశ్రీ రాజా వారు

## భారీ రిలీజ్ కు సన్నాహాలు చేస్తున్నాం

### -నిర్మాత చింతపల్లి రామారావు



గుర్తుందా శీతాకాలం, రంగ మార్తాండ చిత్రాల నిర్మాతగా చిత్ర పరిశ్రమలో అందరికీ సుపరిచితమైన పేరు చింతపల్లి రామారావు. వరుస సినిమాలు నిర్మిస్తూ తెలుగు సినీపరిశ్రమ లో దూసుకెళ్తున్నారు రామారావు. సంక్రాతి నేపథ్యంలో అశేష ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలువుతూ ఆయన మీడియా తో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వేదాక్షర మూవీస్ పతాకంపై ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ సోలో హీరోగా దర్శకుడు వేగేశ్న సతీష్ కాంబినేషన్లో శ్రీశ్రీశ్రీ రాజావారునిర్మిస్తున్నాను. అదిరి పోయే మంచి కమర్షియల్ సినిమా మా'శ్రీశ్రీశ్రీ రాజ వారు '. ఈ నెలలో తొలి కాపీ సిద్ధం కాబోతుంది. అలాగే ఈ ఇయర్ లో కన్నడ లో ఓ ప్రముఖ స్టార్ తో భారీ సినిమా చేస్తున్నాం . అలాగే మరాఠీ లో మరో సినిమా నిర్మించబోతున్నాను. అలాగే తెలుగులో ఓ స్టార్ హీరో తో ఈ ఇయర్ ఎండింగ్ లో ఓ భారీ సినిమా నిర్మించబోతున్నాను. నేను ఎంత భారీ సినిమాలు చేసిన , మంచి కమర్షియల్ వాల్యూస్ తో పాటు, సమాజానికి మేలు చేసే అంశాలు వుండేలా సినిమాలు నిర్మిస్తాను. ఈ క్రమంలో ఏడాదికి మూడు సినిమాలు నిర్మించేలా ప్లాన్ చేస్తున్నాం అని అన్నారు.

# గుంటూరు కారం విజయం ఘాటు

## గిట్టనివాళ్లు చేసే కువిమర్శలివి!!



సూపర్ స్టార్ కృష్ణ నటించిన చివరి చిత్రం కృష్ణ విజయం. అంబుజా మూవీస్ పతాకంపై మధుసూదన్ హవల్దార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ప్రస్తుతం సెన్సార్ పనులు జరుపుకుంటోంది. నాగబాబు, సుహాసిని, యశ్వంత్, అలీ, సూర్య, గీతాసింగ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. త్వరలో విడుదల కానున్న ఈ చిత్రం ప్రి రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లోని, ప్రసాద్ ల్యాబ్ లో ఘనంగా నిర్వహించారు. చిత్ర యూనిట్ తో పాటు కృష్ణప్రముఖ దర్శకులు ముప్పలనేని శివ, సంజీవ్ కుమార్ మేగోటి, ప్రముఖ దర్శకనిర్మాత లయన్ సాయి వెంకట్, ప్రముఖ నిర్మాతలు ఎస్.వి.శోభారాణి, జె.వి.మోహన్ గౌడ్, గిడుగు క్రాంతి కృష్ణ, బిజినెస్ కో ఆర్డినేటర్ నారాయణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ తదితరులు పాల్గొన్న ఈ వేడుకలో ఆలిండియా కృష్ణ -మహేష్ సేన అధ్యక్షులు ఖాదర్ ఘోరి, పద్మాలయ శర్మ, ధనలక్ష్మి పాల్గొన్నారు!!

ఈ సందర్భంగా గుంటూరు కారం సాధిస్తున్న సంచలన విజయాన్ని పురస్కరించుకుని సక్సెస్ కేక్ కట్ చేశారు. గుంటూరు కారం సాధిస్తున్న రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ చూసి ఓర్వలేక కొందరు కావాలని కువిమర్శలు చేస్తున్నారని, వాటిని తాము తీవ్రంగా ఖండిజతున్నామని ఆలిండియా కృష్ణ -మహేష్ సేన అధ్యక్షులు ఖాదర్ ఘోరి అన్నారు. సినిమా బాగా లేకపోతే ఆ విషయాన్ని తమ హీరో కృష్ణగారే ముందుగా చెప్పేసేవారని, ఆ లక్షణం మహేష్ బాబులోనూ ఉందని, కానీ... ఫ్యాన్స్ తోపాటు అందరూ ఆస్వాదిస్తున్న గుంటూరు కారం గురించి ఘోరంగా మాట్లాడడం సరి కాదని వారు హితవు పలికారు. కృష్ణ విజయం ప్రి రిలీజ్ వేడుకలో గుంటూరు కారం సక్సెస్ సెలబ్రేషన్స్ జరగడం సూపర్ స్టార్ కృష్ణ గారికి మనమిచ్చే గొప్ప నివాళిగా భావిస్తున్నానని పేర్కొన్న కృష్ణ విజయం దర్శకులు మధుసూదన్ హవల్దార్... కృష్ణ ఫ్యాన్స్ అభిప్రాయంతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని అన్నారు!!

# మీనాక్షికి మీమ్స్ ఎప్పుడు ఆగుతాయి



ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది హీరోయిన్ మీనాక్షి చౌదరి. ఆ తర్వాత టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ సరసన ఖిలాడీలో నటించినా.. హిట్ సాధించలేకపోయింది. యంగ్ హీరో అడవి శేష్ హిట్-2 మూవీతో లైమ్ లైట్ లోకి వచ్చింది. కానీ అనుకున్నంత అవకాశాలు దక్కించుకోలేకపోయంది. సోషల్ మీడియాలో మాత్రం తన ఫ్యాన్స్ తో మాత్రం డైలీ టచ్ లో ఉంటుంది. మహేశ్ బాబు సరసన గుంటూరు కారం మూవీలో నటించే ఛాన్స్ కొట్టేసింది. దీంతో ఒక్కసారిగా అందరి దృష్టి తన వైపు తిప్పుకుంది. కానీ ఆమె ఫస్ట్ లుక్ లేట్ గా విడుదల చేయడంతో అసలు ఆమె సినిమాలో ఉందో లేదోనని అంతా అనుమానం వ్యక్తం చేశారు. కానీ సినిమా రిలీజ్ కు కొన్ని రోజుల ముందు మేకర్స్ ఆమె లుక్ ను విడుదల చేశారు. లంగా వోణీ వేసుకుని.. మహేశ్ పై చేతులు వేసి ఉన్న పిక్ ను షేర్ చేశారు. ఆ పోస్టర్ లో మీనాక్షి మసాజ్ చేస్తున్నట్లు ఉండడంతో.. ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్ పై ఫుల్ ట్రోల్స్ వచ్చాయి. అయితే మూవీలో మహేశ్ మరదలుగా నటించిన మీనాక్షి పాత్రను సినిమాలో చూసి ఫ్యాన్స్ ఒక్కసారిగా షాక్ అయ్యారు. సినిమా మొత్తం ఆమె టీ, కాఫీతోపాటు ఆమ్లెట్లు అందించిందని.. మీనాక్షిది పనిమనిషి పాత్రలా ఉందని ఫ్యాన్స్ త్రివిక్రమ్ పై మండిపడుతున్నారు.

# సంక్రాంతి సినీ సందళ్లు



ఎప్పుడూ లేని విధంగా 2024 సంక్రాంతికి తీవ్రమైన పోటీ తెలుగు బాక్సాఫీస్ వద్ద నెలకొంది. తెలుగు రాష్ట్రాల్లో బంధువులంతా ఒక చోట కలిసి సంక్రాంతి పండగను ఎంతో ఆనందంగా జరువుకుంటారు. ఇక ఈ ఆనందాన్ని మరింత డబుల్ చేసుకోవడానికి కొత్త సినిమాలు చూడడానికి ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. ఈ పండుగ సమయంలో సినిమా హిట్ ఫ్లాప్ టాక్తో సంబంధం ఉండదు. కుటుంబమంతా కలిసి సినిమా చూసి ఎంజాయ్ చేశామా లేదా అనేది ముఖ్యం. ఈ సంక్రాంతికి మొత్తం అయిదు సినిమాలు సంక్రాంతికి రావాలని భావించాయి. అయితే అందులో రవితేజ నటించిన ఈగల్ సినిమా విడుదల వాయిదా వేసుకోవడంతో కాస్త బాక్సాఫీస్ వద్ద ఒత్తిడి కాస్త తగ్గినట్లు అయింది. సంక్రాంతి పండగ ఈ సారి ఎంత సందడిగా ఉండబోతోందో అని ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టు మూవీ లవర్స్ ని ఆకర్షించేలా ఒకటికి నాలుగు సినిమాలు మన వైపు నుంచి బరిలోకి దిగాయి ఎవరికి వారే నువ్వా నేనా అంటూ ప్రమోషన్లను షురూ చేయటంతో . రిజల్ట్ ఎలా ఉన్నా, ప్రీ రిలీజ్ సందడి మాత్రం భలేగా ఉందంటూ ఆస్వాదిస్తున్నారు ఫ్యాన్స్. ప్రస్తుతం విడుదలైన నాలుగు సినిమాలతో బాక్సాఫీస్ వద్ద భారీ రద్దీ కనిపిస్తోంది. థియేటర్ల బయట హౌజ్ ఫుల్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో ఈ సంక్రాంతికి టాలీవుడ్ లో భారీ పోటీ కనిపిస్తోంది. గుంటూరుకారం, హనుమాన్ సినిమాలతో సంక్రాంతి బాక్సాఫీస్ పోటీ మొదలైంది. ఈ రెండు సినిమాలు భారీ ఎత్తున థియేటర్లలోకి వచ్చాయి. గుంటూరుకారం సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ తోనే 10 కోట్లు ఆర్జించింది. ఈ సినిమాకు ప్రారంభ టాక్ కూడా బాగుంది. మహేష్ హీరోగా నటించిన ఈ సినిమా, సంక్రాంతి బరిలో అతిపెద్ద సినిమాగా నిలిచింది. సంక్రాంతి బరిలో భారీ రిలీజ్ ఈ మూవీకే దక్కింది. హైదరాబాద్ లో రికార్డ్ స్థాయిలో ఈ సినిమా రిలీజైంది. అటు ఓవర్సీస్ లో కూడా ఇది దుమ్ముదులువుతోంది. ఇక గుంటూరుకారంతో పాటు వచ్చిన హనుమాన్ కు థియేటర్లు తక్కువగా దొరికినప్పటికీ, ప్రీమియర్ షోలతో అదరగొట్టింది. ప్రీమియర్స్ తో ఈ సినిమాకు హిట్ టాక్ వచ్చింది. అటు బాలీవుడ్ నుంచి హనుమాన్ కు మంచి పాజిటివ్ టాక్ వచ్చింది. ఒక రోజు గ్యాప్ లో వెంకీ సైంధవ్ కూడా థియేటర్లలోకి వచ్చింది. ఈ సినిమాను కూడా కొంతమంది ఇండస్ట్రీ జనాలు చూశారు. సినిమాలో యాక్షన్ ఎంత ఉందో, ఎమోషన్ కూడా అంతే ఉందని, ఏమాత్రం క్లిక్ అయినా సైంధవ్ ను ఆపడం ఎవ్వరితరం కాదనేది ఇన్ సైడ్ టాక్. ఇక సంక్రాంతి బరిలో చివరిగా వచ్చిన సినిమా నా సామిరంగ. నాగ్ హీరోగా నటించిన ఈ సినిమాను ఏమాత్రం తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ఏరికోరి మరీ నాగార్జున సంక్రాంతికి వస్తున్నాడంటే, ఈ సినిమాపై అతడికున్న నమ్మకం అర్థం చేసుకోవచ్చు. ఒక విధంగా చెప్పాలంటే, కంటెంట్ పరంగా సిసలైన సంక్రాంతి మూవీ ఇదే. ముగ్గురూ టాలీవుడ్ లో తిరుగులేని హీరోల సినిమాలు కావటం. ఈ స్థాయి సినిమాలు పోటీపడటం ఈ మధ్య కాలంలో ఇదే మొదటిసారి అని చెప్పాలేమో. ఈ మూడు సినిమాల కంటెంట్ విభిన్నంగా ఉన్నప్పటికీ .. యాక్షన్ అనే అంశం ప్రధానంగా కనిపిస్తోంది. హిట్ సినిమాలో జోడీ రిపీట్ అయితే ఓ విధమైన క్రేజ్ ఉంటుంది. ఒకవేళ కొత్త హీరో హీరోయిన్లు నటిస్తే... వాళ్ళ జోడీ స్క్రీన్ మీద ఎలా ఉంటుంది? సన్నివేశాలు ఎలా ఉంటాయి? డ్యాన్సులు ఎలా చేస్తారు? అని క్రేజ్ నెలకొంటుంది. కొత్త కాంబినేషన్ కుదిరినప్పుడు సన్నివేశాల్లో కూడా కొత్తదనం కనబడుతుంది.



ఒక వైవు తెలుగు సినిమాల నిర్మాతలు, హీరోలు థియేటర్ల కోసం కొట్టుకుంటూ ఉంటే.. మరో వైవు తమిళ హీరోలు మాకు కొన్ని థియేటర్లు కావాలి అంటూ డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉంది. ఈ సమయంలో తమిళ హీరోల డబ్బింగ్ సినిమాలకు థియేటర్లు సాధ్యం కాదని బయ్యర్లు తేల్చేస్తున్నారు.

ఇక అదే సమయంలో పొంగల్ సందర్భంగా తమిళ బాక్సాఫీస్ వద్దకు ధనుష్ నటించిన కెప్టెన్ మిల్లర్ సినిమా రాబోతుంది. అంతే కాకుండా శివ కార్తికేయన్ నటించిన అయలన్ సినిమా కూడా విడుదల కానుంది. ఆ నాలుగు, అయిదు రోజులు తమ సినిమాలకే థియేటర్లు కష్టం అనుకుంటూ ఉంటే, మీ సినిమాలకు ఎలా థియేటర్లు ఇవ్వగలం అంటూ ఆ తమిళ సినిమాల నిర్మాతలకు బయ్యర్లు మొండి చేయి చూపిస్తున్నారు. మల్టీ ప్లెక్స్ ల్లో అయినా ఖాళీ ఉంటుందా అంటూ ఆయా తమిళ తంబీలు సందెట్లో సడేమియా అన్నట్లుగా చర్చలు జరువుతున్నారట. మరి వారికి ఛాన్స్ దక్కేనా.. లేదంటే వారం ఆగాల్సిందేనా అనేది చూడాలి



### గత ఏడాది

. 2023 సంక్రాంతి సీజన్ లోనూ రొటీన్ స్టఫ్ తోనే సినిమాలొచ్చాయి. టాలీవుడ్ అండ్ కోలీవుడ్ స్టార్ హీరోలు ఫార్ములా బేస్ట్, హీరో బేస్డ్ స్టోరీస్ తోనే ఫ్యాన్స్ ను ఎంటర్టైన్ చేశారు. ఈ సంక్రాంతికి ముఖ్యంగా చిరంజీవి వాల్తేరు వీరయ్య, బాలకృష్ణ వీరసింహారెడ్డి, అజిత్ తునివు, విజయ్ వారసుడు సినిమాలతో వచ్చారు. సంక్రాంతికి వచ్చిన మెగాస్టార్ వాల్తేరు వీరయ్య లో చిరు వింటేజ్ లుక్, మేనరిజమ్స్, కామెడీ వర్కవుట్ అయ్యాయి. సెకండాఫ్ లో రవితేజ సినిమాను నిలబెట్టాడు. దీంతో హీరోల మీద కథ, మాస్ ఎలివేషన్స్ తో సినిమాని నిలబెట్టి మాములు రొటీన్ కమర్షియల్ ఎంటర్టైన్మెంట్ సినిమాతోనే వచ్చారు. కానీ ఈ రొటీన్ కమర్షియల్ ఎంటర్టైన్మెంట్ సినిమాని కూడా అభిమానులు, ప్రేక్షకులు హిట్ చేసి కోట్లు కలెక్షన్స్ గుమ్మరించి మరోసారి స్టార్ హీరోలకి కమర్షియల్ సక్సెస్ లు వస్తాయని నిరూపించారు. రొటీన్ కథ -కథనంతో వచ్చినా వింటేజ్ చిరుని చూపించి, ఎలివేషన్స్ తో భారీ కలెక్షన్స్ రాబడుతున్నారు. ఇప్పటికే వాల్తేరు వీరయ్య సినిమా 150 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ ని కలెక్ట్ చేసింది. బాలకృష్ణ వీర సింహా రెడ్డి కూడా రొటీన్ ఫార్ములాతో అల్లిన కథే. ఫస్ట్ హాఫ్ అంతా సింహా, లెజెండ్ లా సాగి రెండో భాగంలో చెన్నకేశవ రెడ్డి, సమర సింహారెడ్డి సినిమాలను గుర్తుచేసింది. క్రాక్ లో అంతో ఇంతో కొత్తదనం చూపించి మాస్ ఆడియన్స్ ను బాగా ఎంటర్టైన్ చేసిన గోపిచంద్ మలినేని తన అభిమాన హీరో బాలయ్యను డైరెక్ట్ చేసే అవకాశం రావడంతో బాలయ్యకి అచ్చొచ్చిన ఓల్డ్ స్కూల్ ఫార్ములాతో ఈ సినిమా తీశాడు. ఫ్యాన్స్ ని దృష్టిలో పెట్టుకొని తీసినా, కథ పాతదే అయినా, ఎలివేషన్స్, చిన్న చిన్న ట్విస్టులు, సెంటిమెంట్ తో గట్టిగా ట్రై చేసి హిట్ కొట్టేశారు. బాలయ్య పవర్ ఫుల్ క్యారెక్టర్, యాక్షన్ ఎపిసోడ్స్ బాగా పనిచేయడంతో సంక్రాంతి బరిలో ఈ సినిమా కూడా హిట్ అయి వసూళ్ళు బాగా రాబడుతోంది. ఇప్పటికే ఈ సినిమా 120 కోట్ల వరకు గ్రాస్ కలెక్షన్స్ చేసింది.

ఇక విజయ్ వారసుడు సినిమా అయితే పూర్తిగా రొటీన్ స్టఫ్ తోనే తెరకెక్కింది. ట్రైలర్ చూసే ఇది పరమ రొటీన్ సినిమా అని ఫిక్స్ అయిపోయిన ప్రేక్షకులకు చాలా సినిమాలు గుర్తుచేశాడు డైరెక్టర్ వంశీ పైడిపల్లి. తమిళ్ ప్రేక్షకులకు కొత్తగా ఉంటుంది అనుకున్నాడో ఏమో కానీ వారసుడు తో తెలుగు ప్రేక్షకులను మాత్రం బోర్ కొట్టించాడు. ఇలాంటి సినిమాలు టాలీవుడ్ లో గతంలో చాలా వచ్చాయని మర్చిపోయాడు. కానీ విజయ్ మొదటి సారి పూర్తి ఫ్యామిలీ సినిమా చేయడంతో తమిళ్ లో వర్కౌట్ అయి కలెక్షన్స్ బాగానే వస్తూ హిట్ కొట్టింది ఈ సినిమా. అలాగే అజిత్ తెగింవు సినిమా కూడా రొటీన్ ఫార్ములాతో తీసిన సినిమానే. బ్యాంక్ రాబరీ బ్యాక్ డ్రాప్ లో, ఓ మెసేజ్ తో అల్లుకొన్న ఈ సినిమా స్టోరీ టాలీవుడ్ లో మాత్రం థ్రిల్ చేయలేకపోయింది. కానీ తమిళ్ లో మాత్రం స్టార్ హీరో కావడంతో, సంక్రాంతి సీజన్ కావడంతో అభిమానులు ఈ సినిమాని కూడా హిట్ చేసి భారీ కలెక్షన్స్ ఇచ్చారు. మొత్తానికి సంక్రాంతికి వచ్చిన స్టార్ హీరోలు రొటీన్ కథలతో వచ్చినా ప్రేక్షకులని ఎంటర్టైన్ చేసి కోట్లు కొల్లగొడుతున్నారు.

# మాట నిలబెట్టుకున్న హనుమాన్



టాకీస్: హనుమాన్ టీమ్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. చెప్పినట్టుగానే హనుమాన్ మూవీ కలెక్షన్లలో కొంత మొత్తాన్ని అయోధ్య రామ మందిరానికి విరాళంగా ఇచ్చింది. ఇప్పటివరకు ప్రీమియర్ షోల ద్వారా వచ్చిన ఆదాయంలో రూ. 14.25 లక్షలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్కు విరాళంగా అందించారు. జనవరి 12న విడుదలైన హనుమాన్ సినిమా బ్లాక్ బస్టర్ టాక్తో దూసుకెళుతోంది. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్గా తెరకెక్కిన ఈ మూవీలో అమృతా అయ్యర్ హీరోయిన్గా నటించింది. వరలక్ష్మి శరత్ కుమార్ కీలక పాత్ర పోషించింది. వినయ్ రాయ్ స్టైలిష్ విలన్గా మెప్పించాడు. రాజ్ దీపక్ శెట్టి, వెన్నెల కిశోర్, సముద్ర ఖని, గెటప్ శీను, సత్య, రోహిణీ తదితరులు వివిధ పాత్రల్లో మెరిశారు. సినిమాపై భారీ అంచనాలు ఉండడంతో రిలీజ్కు ఒక్క రోజు ముందే అంటే జనవరి 11న తేదీన ప్రీమియర్ షోలు వేశారు. సుమారు 300 థియేటర్లలో హనుమాన్ సినిమాను ప్రదర్శించారు. హనుమాన్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ సమయంలో చిత్ర బృందం కీలక నిర్ణయం తీసుకుంది. తమ సినిమాకు అమ్ముడుపోయే ప్రతి టికెట్లో 5 రూపాయలను అయోధ్య రామ మందిరానికి విరాళంగా అందిస్తామని ప్రకటించింది. ఈవెంట్కు ముఖ్య అతిథిగా హాజరైన మెగాస్టార్ చిరంజీవి ఈ విషయాన్ని ప్రకటించారు. అలా ఇచ్చిన మాట ప్రకారమే ప్రీమియర్ షోల ద్వారా వచ్చిన ఆదాయంలో రూ. 14.25 లక్షలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్కు విరాళంగా పంపించారు. సినిమా ప్రదర్శితమైనన్ని రోజులు కూడా అమ్ముడుపోయే ప్రతీ టికెట్పై రూ. 5 అయోధ్య రామ మందిరానికి విరాళంగా వెళ్లనుంది.

# భలే ఉన్నాడే! ఫస్ట్ లుక్ విడుదల



దర్శకుడిగా, నిర్మాతగా ఎన్నో బ్లాక్బస్టర్ చిత్రాలను అందించిన డైరెక్టర్ మారుతి యూనిక్ కాన్సెప్ట్తో విలక్షణమైన సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం రెబల్ స్టార్ ప్రభాస్తో పాన్ ఇండియా చిత్రాన్ని రూపొందిస్తున్న ఆయన తన కొత్త ప్రొడక్షన్ వెంచర్ను అనౌన్స్ చేశారు. మారుతీ టీమ్ ప్రొడక్ట్ సమర్పణలో రవికిరణ్ ఆర్ట్స్ ప్రొడక్షన్ నంబర్ 1గా ఎన్వీ కిరణ్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించను న్నారు. విభిన్నమైన సబ్జెక్ట్తో ఆకట్టుకుంటున్న యంగ్ హీరో రాజ్ తరుణ్ ఈ హోల్సమ్ ఎంటర్టైనర్లో కథానాయకుడిగా నటిస్తున్నారు. గీతా సుబ్రమణ్యం, పెళ్లి గోల 2, హలో వరల్డ్ లాంటి విజయవంతమైన వెబ్ సిరీస్లను అందించిన జె శివసాయి వర్ధన్ ఈ చిత్రానికి దర్శక త్వం వహించనున్నారు. అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్ను విడుదల చేశారు.

ఈ సినిమాకు 'భలే ఉన్నాడే' అనే చక్కని టైటిల్ పెట్టారు. ఫస్ట్ లుక్ పోస్టర్లో రాజ్ తరుణ్ని రాధగా ప్రజెంట్ చేశారు. ఫస్ట్ లుక్ చాలా ఆసక్తికరంగా వుంది. రాజ్ తరుణ్ అందమైన చిరునవ్వుతో నడుస్తున్నప్పుడు బ్యాక్గ్రౌండ్లో వువ్వులు, అతని డ్రేపింగ్ యాక్సెసరీలు, మేకప్ వస్తువులు కనిపించం క్యురియాసిటీని పెంచింది. ఫస్ట్ లుక్ పోస్టర్ పాజిటివ్ వైబ్లను క్రియేట్ చేస్తుంది. కృష్ణ పాత్రలో మనీషా కంద్కూర్ కథానాయికగా పరిచ యం అవుతుండగా, లెజెండరీ ఫిల్మ్ మేకర్ సింగీతం శ్రీని వాస్ కీలక పాత్రలో కనిపించ నున్నారు. అభిరామి (చెప్పవే చిరుగాలి, పోతు రాజు ఫేమ్), అమ్ము అభిరామి (నారప్ప ఫేమ్), లీలా శాంసన్ ఇతర ప్రముఖ తారాగణం. నగేష్ బానెల్లా డీవోపీగా పని చేస్తు న్న ఈ చిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు. బిజి గోవింద రాజు, ముక్కర మురళీధర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. లైన్ ప్రొడ్యూసర్ దాసరి వెంకట సతీష్, ప్రొడక్షన్ కంట్రోలర్ బి రామకృష్ణ రాజు. శ్రీకాంత్ పట్నాయక్ ఆర్ ఎడిటర్ కాగ, బేబీ ఫేం సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్, శివ కుమార్ మచ్చ ప్రొడక్షన్ డిజైనర్. దేవ్ సహ రచయిత.

# గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌కు 'నేను' కాపీ అందజేసిన పద్మశ్రీ బ్రహ్మానందం!

గ్లోబల్ స్టార్ రామ్చరణ్ని పద్మశ్రీ బ్రహ్మానందం మర్యాదపూర్వకంగా కలిశారు. బ్రహ్మానందం జీవితంలోని అత్యంత ఆసక్తికరమైన అంశాలతో, అనుభవాలతో ప్రచురితమైంది 'నేను'. బ్రహ్మానందం ఆటోబయోగ్రఫీగా విడుదలైన నేను పుస్తకానికి బ్రహ్మానందం అభిమానుల్లోనూ, సినిమా ఇండస్ట్రీలోనే కాకుండా, పుస్తక ప్రియుల్లోనూ మంచి ఆదరణ లభిస్తోంది. నేను ఆటోబయోగ్రఫీ గురించి ఇటీవల మెగాస్టార్ చిరంజీవి కూడా మనసారా అభినందించారు. బ్రహ్మానందం కృషిని ప్రశంసించారు.

తాజాగా గ్లోబల్ స్టార్ రామ్చరణ్కి తన ఆటోబయోగ్రఫీ 'నేను' ను బహూకరించారు పద్మశ్రీ బ్రహ్మానందం.



నేను పుస్తకాన్ని అందుకున్న రామ్చరణ్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. 'బ్రహ్మానందంగారు తమ జీవితంలోని అనుభవాలతో 'నేను' రాశారు. అత్యద్భుతమైన ఆయన జీవిత ప్రయాణాన్ని ఇందులో సంక్షిప్తం చేశారు. అక్కడక్కడా చమత్కారంతో, మనసులోని ఎన్నెన్నో విషయాలను ఇందులో రాసుకున్నారు. ఓ వైవు జీవిత పాఠాలను నేర్పుతూ, అనుభవాలను పంచుకుంటూ, అక్కడక్కడా నవ్విస్తూ, ఎన్నో సినిమాల సంగతులను గుర్తుచేస్తూ, ఆద్యంతం అద్భుతంగా సాగింది ఈ పుస్తకం. బ్రహ్మానందంగారు రాసిన ఆటోబయోగ్రఫీ 'నేను' అందరికీ అందుబాటులో ఉంది. ప్రతి ఒక్కరూ చదవదగ్గ పుస్తకం ఇది" అని ట్వీట్ చేశారు గ్లోబల్ స్టార్ రామ్చరణ్.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.